## విలేకరులు కావలెను

TV6 NATINAL NEWS CHANNEL

కదిలించే వార్త తెలుగు దినపత్రికకు

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:

99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 220 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 31 - జనవరి - 2026

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రభుత్వానికి సిట్ లేఖ



లేఖలో జరిగిన పరిణామాలు, దర్యాప్తులో తేలిన అంశాలు ప్రస్తావన

లడ్డూల్లో కల్తీ జరిగినట్లు నిర్ధారించడం సహా దిద్దుబాటు చర్యలు సూచించిన సిట్

తిరుపతి : తిరుమల కల్తీ లడ్డు వ్యవహారంపై ప్రభుత్వానికి సిట్ లేఖ రాసినట్లు తెలుస్తోంది. లడ్డూ కల్తీ జరిగిన పరిణామాలు, దర్యాప్తులో తేలిన అంశాలు లేఖలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. 2019-24 మధ్య లడ్డూ ప్రసాదంలో అనేక తప్పిదాలను సిట్ లేఖలో ప్రస్తావించింది. లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారించటంతో పాటు భవిష్యత్తు దిద్దుబాటు చర్యలను సూచించినట్లు సమాచారం. సిట్ లేఖను పూర్తిగా అధ్యయనం చేశాక స్పందించాలని ప్రభుత్వ భావిస్తోంది. సిట్ క్లీన్ చిట్ అంటూ ప్రజల్ని వైఎస్సార్సీపీ తప్పుదోవ పట్టించే యత్నాలపై ప్రభుత్వం సీరియస్ గా ఉంది. తప్పుడు ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. భక్తుల విశ్వాసం, టీటీడీ ప్రయోజనాలు కాపాడే విషయంలో మిగతా..2లో

## మేడారం జనసంద్రం.. పోటెత్తిన భక్తజనం



గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ

వనదేవతల దర్శనానికి పోటెత్తిన భక్తజనం

నేడు మేడారం వెళ్లనున్న తెలంగాణ గవర్నర్

కరెంట్ కోతలతో ఉద్రిక్తత.. మంత్రి కారు ధ్వంసం

వీఐపీలకే ప్రాధాన్యమంటూ పోలీసులపై విమర్శలు

హైదరాబాద్ : మేడారం మహా జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. వన దేవతలు సమ్మక్క, సారలమ్మ గద్దెలపై కొలువుదీరడంతో శుక్రవారం భక్తులు పోటెత్తారు. దీంతో మేడారం పరిసరాలు జనసంద్రంగా మారాయి. మిగతా..2లో

## పక్కపక్కనే వందేభారత్ రైళ్లు



- విజయవాడ రైల్వేస్టేషన్ లో ప్రయాణికుడి తిప్పలు
- 6వ నంబరు ప్లాట్‌ఫాంలో ఉన్న రైలుకు బదులు 7వ నంబరు ప్లాట్‌ఫాంపై ఉన్న రైలు ఎక్కి, ప్రమాదకరంగా దిగిన ప్రయాణికుడు

ఢిల్లీ : ఎంత తొందరగా వెళ్లాల్సి వచ్చినా మనం ఎక్కాల్సిన రైలు గానీ, బస్సు గానీ, మరేదైనా వాహనమో ఎక్కితేనే గమ్యానికి చేరుకుంటాం. అలా కాకుండా ఏదో ఒక దాంట్లో, వచ్చిన దాంట్లో వెళ్దామంటే గమ్యం అగమ్యగోచరమవ్వడం ఖాయం. కొన్ని సార్లు ఇటువంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి. రైల్వే స్టేషన్లో అయితే ప్లాట్ ఫాం నెంబర్లతో గందరగోళంలో పడేవాళ్లు ఎందరో ఉన్నారు.

### చదువు అనేది గేమ్‌ఛేంజర్ విదేశాల్లోని వైద్య నిపుణులు

# అమరావతికి తిరిగి రావాలి

- గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ప్రభుత్వ ఆస్పత్రిలో రూ.100 కోట్లతో మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు



మిగతాది 2లో

అమరావతి : : రాష్ట్రంలో ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకుని ప్రజారోగ్యానికి పెద్ద పీట వేసేలా సంజీవని కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గుంటూరు జీజీహెచ్ లో పూర్వ విద్యార్థులు 100 కోట్ల రూపాయలతో నిర్మించిన ఎంసీహెచ్ బ్లాక్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు, బిల్ గేట్స్ ఫౌండేషన్ సాయంతో సంజీవని కార్యక్రమం ప్రయోగాత్మకంగా అమలు చేశామని అన్నారు. ఫలితాలు బాగుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేలా కార్యక్రమం రూపొందించామని తెలిపారు. పూర్వ విద్యార్థులు ముందుకు రావాలి మిగతా..2లో

### కాకినాడ జేఎన్టీయూలో విద్యార్థులతో లోకేశ్

## ముఖాముఖి కార్యక్రమం

- ★అన్ని రంగాల్లో ఏపీని నెంబర్ వన్ గా నిలపడమే లక్ష్యమని స్పష్టీకరణ
- ★పాదయాత్ర అనుభవాలు ప్రభుత్వంలో అమలు చేస్తున్నామన్న యువనేత
- ★నైతిక విలువల కోసం చాగంటిని సలహాదారుగా నియమించామని వెల్లడి



అమరావతి : "ప్రభుత్వంలోకి రావడంతోనే మా పని పూర్తికాలేదు, అసలు పని ఇప్పుడే మొదలైంది" అంటూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి, ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. శుక్రవారం కాకినాడ జేఎన్టీయూలో 'హలో లోకేశ్' పేరిట నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ ఈసీఈ మూడో సంవత్సరం విద్యార్థిని ప్రాప్తి యాంకర్ గా వ్యవహరించారు. జీవితంలో తీసుకునే కొన్ని నిర్ణయాలే భవిష్యత్తును నిర్దేశిస్తాయని, తన జీవితంలో పాదయాత్ర అలాంటి కీలక నిర్ణయమని లోకేశ్ అన్నారు. పాదయాత్ర ద్వారా కోట్లాది మంది ప్రజలు, యువత ఆశలు, ఆకాంక్షలు, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించిందని తెలిపారు. మిగతా..2లో

## భారతదేశ బడ్జెట్ చరిత్ర..



- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సరికొత్త రికార్డును సృష్టించేందుకు సిద్ధమయ్యారు.
- ఫిబ్రవరి 1 బడ్జెట్‌తో వరుసగా 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా గుర్తింపు సొంతం చేసుకోనున్నారు.

ఢిల్లీ : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1న ఆమె పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. పార్లమెంటులో 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ మంత్రి పి.చిదంబరం సొంతం. మిగతా..2లో

### విద్యాసంస్థల్లో బాలికలకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్‌ను

## అందుబాటులో ఉంచాలి'

- అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు
- రుతుక్రమ ఆరోగ్య హక్కు అనేది రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులోని భాగమని వ్యాఖ్య



ఢిల్లీ : విద్యాసంస్థల్లో చదువుతున్న బాలికల రుతుక్రమ ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే బాలికలకు ఉచితంగా బయోడిగ్రేడబుల్ శానిటరీ ప్యాడ్స్ అందుబాటులో ఉంచాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బాలికల ఆరోగ్యం, గౌరవం, విద్యా హక్కుల పరిరక్షణకు ఇది తప్పనిసరి చర్య అని కోర్టు పేర్కొంది.

**బాలికలకు సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల!**

జస్టిస్ జేబీ. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చింది. "రుతుక్రమ ఆరోగ్య హక్కు అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద వచ్చే జీవన హక్కులో భాగం" అని బెంచ్ వ్యాఖ్యానించింది. బాలికలకు సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల వారి చదువు, ఆరోగ్యం, గౌరవం దెబ్బతింటాయని, ఇది సమానత్వ హక్కుకు కూడా విరుద్ధమని న్యాయస్థానం అభిప్రాయపడింది.

పరిశుభ్రత, భద్రత, గోప్యతకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా!

### రాష్ట్రపతి ఇచ్చిన కండువాను రాహుల్

## ధరించకపోవడం అగౌరపరచడమే

- ❖అసోం రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పట్టించుకోవడంలేదు
- ❖రాష్ట్రపతి బహుకరించిన కండువాను ధరించడానికి నిరాకరించారు- అమిత్ షా



ఢిల్లీ: అసోం రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పట్టించుకోలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిర్వహించిన 'ఎట్ హోమ్' కార్యక్రమంలో ఆమె బహూకరించిన 'గమోసా' (కండువా)ను ధరించడానికి ఆయన నిరాకరించారని విమర్శించారు. అది ఈశాన్య ప్రాంతాన్ని అగౌరవపరచడమేనని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తనకు నచ్చినట్లు ఉండవచ్చు కానీ, బీజేపీ అధికారంలో ఉన్నంత కాలం అసోం సంస్కృతి సంప్రదాయాలను అగౌరపరిస్తే సహించేదిలేదని ఆయన తేల్చి చెప్పారు.

**తుపాకులు, తూటాలు తప్ప ప్రజలకు ఏమిచ్చారు!**

## రేవంత్ ను తెలంగాణ సమాజం క్షమించదు



- తెలంగాణ జలాలను ఏపీకి దోచిపెడుతున్నారని హరీశ్ మండిపాటు
- కత్తి చంద్రబాబుది, పొడిచేది రేవంత్ రెడ్డి అని విమర్శ
- చంద్రబాబుకి గురుదక్షిణ చెల్లిస్తున్నాడని మండిపాటు

### ప్రపంచ దేశాలతో

# తెలంగాణ రాష్ట్రం పోటీ పడాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ప్రపంచ దేశాలతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పోటీ పడే విధంగా ఎదగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.



హైదరాబాద్: ప్రపంచ దేశాలతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పోటీ పడే విధంగా ఎదగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రంగారెడ్డి జిల్లా మొగలిగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 150 సంవత్సరాల ఉత్సవాలకు శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖంగా ఎదగాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి పై ప్రత్యేక దృష్టిని పెట్టిందని తెలిపారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అత్యాధునిక సౌకర్యాలతో రూ. 22 వేల 500 కోట్ల రూపాయలతో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు.

**ప్రజలను అవసరాలను తీర్చే నాయకుని ఎన్నుకోవాలి: ఎంపీ ఈటెల రాజేందర్**

ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కొక్క పాఠశాలను 25 ఎకరాల ప్రాంగణంలో రూ.200 కోట్ల రూపాయలతో అత్యాధునిక సౌకర్యాలతో రూపకల్పన చేసి నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమల యజమాన్యాలకు అవసరమైన విధంగా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని, దేవుడు సహకరిస్తే ఆర్థిక పరిస్థితి బాగుపడితే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉదయం అల్పాహారాన్ని అందిస్తామని అన్నారు. ఇప్పటికే కొన్ని పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టామని

### ఫాంహౌస్ లో కేసీఆర్ తో

## సమావేశమైన కేటీఆర్

- ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కొనసాగుతున్న భేటీ
- మున్సిపల్ ఎన్నికలు, సిట్ నోటీసులపై కొనసాగుతున్న చర్చ
- నిన్న కేసీఆర్ తో భేటీ అయిన హరీశ్ రావు



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. ఎర్రవెల్లి ఫాంహౌస్ లో వీరి భేటీ కొనసాగుతోంది. మున్సిపల్ ఎన్నికలు, ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు తదితర అంశాలపై వీరు చర్చిస్తున్నట్టు సమాచారం. కేసీఆర్ తో నిన్న హరీశ్ రావు భేటీ అయిన సంగతి తెలిసిందే. సిట్ అడిగే ప్రశ్నలు, సమాధాలు ఇచ్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వీరు చర్చించినట్టు తెలుస్తోంది. కేసీఆర్ కు అందిన నోటీసులను ఎలా ఎదుర్కోవాలి, ఈ విషయాన్ని పార్టీకి నష్టం కలగకుండా ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే అంశంపై మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

# కాకినాడ జేఎన్టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి కార్యక్రమం

ఆ యాత్రలో తాను ఎంతో నేర్చుకున్నానని, నాటి అనుభవాలనే ఇప్పుడు ప్రభుత్వంలో అమలు చేస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు 4 లక్షల ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. అభివృద్ధి వికేంద్రీకరణ, క్లస్టర్ ఆధారిత అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థుల నుంచి సూచనలు స్వీకరించేందుకు, వారి మనోగతాన్ని తెలుసుకునేందుకు ఇకపై ప్రతినెలా విద్యార్థులతో సమావేశం కావాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఇచ్చే ఫీడ్‌బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకుని, పాఠ్యప్రణాళిక మెరుగుదలకు ఉపయోగిస్తామని హామీ ఇచ్చారు. సీఎస్ఆర్ తరహాలో పరిశ్రమలు కూడా పరిశోధనలకు నిధులు కేటాయించాలని ఆయన సూచించారు. మనం ఏ స్థాయిలో ఉన్నా నైతిక విలువలను మరవద్దని విద్యార్థులకు హితవు పలికారు. పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో నైతిక విలువలు నేర్పించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారుగా నియమించామని తెలిపారు. ఆయనకు కేబినెట్ ర్యాంకు ఇచ్చినా, ప్రభుత్వం నుంచి ఎలాంటి సదుపాయాలు తీసుకోవడం లేదని గుర్తుచేశారు. 'అమ్మకు చెప్పలేని పని మనం చేయకూడదు' అనే చాగంటి మాట ఎంతో శక్తిమంతమైనదని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టాలన్న లక్ష్యంలో విద్యార్థులంతా భాగస్వాములు కావాలని, వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని లోకేశ్ భరోసా ఇచ్చారు.

# పక్కపక్కనే వందేభారత్ రైళ్లు

దీనికి తోడు రైళ్ల సమయ పాలనకో తరచూ తేడాలు ఉండటం ప్రయాణికులకు మరింత ఇబ్బందికరంగా మారుతున్నాయి. కొన్ని సార్లు మనం ఎంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ అనివార్య కారణాలతో ఏదో ఒక పొరపాటు జరుగుతూనే ఉంటుంది. ఇలాంటి ఘటనే తాజాగా విజయవాడ రైల్వే స్టేషన్ లో జరిగింది. 6వ ప్లాట్ ఫాంకు బదులు 7: ప్రతీ రోజు విశాఖ నుంచి సికింద్రాబాద్, సికింద్రాబాద్ నుంచి విశాఖ వెళ్లే వందేభారత్ రైళ్లు ఐదు నిముషాల తేడాతో విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఆగుతాయి. దీంతో ప్రయాణికులు తికమక పడి ఒక రైలుకు బదులు మరో రైలు ఎక్కి ఇబ్బంది పడుతున్న సంఘటనలు తలెత్తుతున్నాయి. అయితే తాజాగా ఒక ప్రయాణికుడు సికింద్రాబాద్‌కు వెళ్లడానికి వందేభారత్ లో టికెట్ బుక్ చేసుకున్నాడు. ఆ క్రమంలోనే విజయవాడ రైల్వే స్టేషన్ కు వెళ్లాడు. అప్పటికే ప్లాట్ ఫాం మీద రైలు కదలడానికి సిద్ధంగా ఉండటాన్ని గమనించాడు. దీంతో తాను ఎక్కాల్సిన రైలు వెళ్లిపోతుందని భావించి, కంగారులో 6వ నంబరు ప్లాట్‌ఫాంలో ఉన్న రైలుకు బదులు 7వ నంబరు ప్లాట్‌ఫాంపై ఉన్న రైలు ఎక్కడానికి వచ్చారు.

# ప్రపంచ దేశాలతో తెలంగాణ రాష్ట్రం పోటీ పడాలి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 40% డైట్ చార్జీలను, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచామని తెలిపారు.

### సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రముఖులు

బూర్గుల తీసుకువచ్చిన చట్టాలను ఇక్కడ ప్రదర్శన చేస్తే నేటి సమాజానికి తెలియజేసిన వారమవుతామని అన్నారు. అలాగే పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి నిధులను మంజూరి చేయిస్తానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. అంతకుముందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రధాన మంత్రులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన పంచవర్ష ప్రణాళికలతో నేడు దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. చరిత్ర ఎప్పుడు ప్రస్తుతానికి కులమానమని, భవిష్యత్తుకు మార్గదర్శకమని మొగిలిగిద్ద పాఠశాల 150వ వార్షికోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. విద్యతోనే వ్యక్తికి, కుటుంబానికి సమాజంలో పేరు వస్తుందని, నేడు తల్లిదండ్రులు తమ పిల్లలకు స్థిర చరాస్తుల కంటే విద్యను అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

### కస్తూరిబా పాఠశాలను పరిశీలించిన మంత్రులు..

మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150 వసంతాల కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం అకస్మాత్తుగా మొగలిగిద్ద కస్తూరిబా గాంధీ బాలికల వసతిగృహాన్ని సందర్శించారు. పాఠశాలలో, వసతి గృహంలో సౌకర్యాలను విద్యార్థినీలను అడిగి మంత్రులు తెలుసుకున్నారు. విద్యార్థినీలతో కలిసి మంత్రులు వసతి గృహంలోనే మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యార్థినీలతో మాట్లాడుతూ పాఠశాల ఎలా ఉంది, భోజన వసతులు ఎలా ఉంది అంటూ విద్యార్థులకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు.

# మేడారం జనసంద్రం.. పోటెత్తిన భక్తజనం

భారీగా తరలివచ్చిన భక్తులను నియంత్రించడం అధికారులకు సవాలుగా మారింది. మరోవైపు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నేడు మేడారం సందర్శించి, వన దేవతలకు మొక్కులు చెల్లించుకోనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ఆయన పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం సారలమ్మ, గురువారం సమ్మక్క గద్దెలపైకి చేరడంతో గురువారం అర్ధరాత్రి నుంచే భక్తులు తమ మొక్కులు చెల్లించుకోవడం ప్రారంభించారు. అయితే, గురువారం రాత్రి జాతర ప్రాంగణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆగ్రహానికి గురైన కొందరు భక్తులు, అక్కడే ఉన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కారు అద్దాలను, సమీపంలోని దుకాణాలను ధ్వంసం చేశారు. ఈ నెల 28న ప్రారంభమైన ఈ జాతర 31న ముగియనుంది. జాతరకు వీఐపీలు, వీవీఐపీలు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఐజీ చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో 25 మంది ఐపీఎస్ అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అయితే, పోలీసులు వీవీఐపీలు, వారి కుటుంబాల సేవకే పరిమితమై సామాన్య భక్తుల రద్దీని నియంత్రించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువెల్ ఓరమ్ వన దేవతలను దర్శించుకున్నారు.

# ఫాంహౌస్ లో కేసీఆర్ తో సమావేశమైన కేటీఆర్

నిన్న హరీశ్ తో, కేటీఆర్ తో చర్చిస్తున్నట్టు సమాచారం. రాబోయే రోజుల్లో రాజకీయ పరంగా ఎలాంటి అడుగులు వేయాలి, ఎలాంటి ప్రజా ఉద్యమాలను నిర్మించాలి, మీడియా ముందుకు ఎలాంటి అంశాలను తీసుకెళ్లాలనే అంశాలపై చర్చ జరుగుతోంది. మున్సిపల్ ఎన్నికలను బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ దూకుడు తగ్గించాలనే పట్టుదలతో ఉంది.

# రేవంత్ ను తెలంగాణ సమాజం క్షమించదు

హైదరాబాద్ : తెలంగాణ జలాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రకు దోచిపెడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఈ ప్రాంతంవాడే తెలంగాణకు ద్రోహం చేస్తున్నాడని కాళోజీ ముందే చెప్పినట్టే... సీఎం హోదాలో రేవంత్ రెడ్డి తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెడుతున్నారని అన్నారు. పక్కా పథకం ప్రకారం పోలవరం-నల్లమలసాగర్ కు ఏపీ ప్రభుత్వానికి రేవంత్ సర్కార్ సహకరిస్తోందని ఆరోపించారు. ఇందులో భాగంగానే సుప్రీంకోర్టులో చెల్లని రిట్ పిటిషన్ వేసి, వాపస్ తెచ్చుకున్నారని విమర్శించారు. తొలి నుంచి కూడా గోదావరి నదీ జలాల అక్రమ తరలింపుపై బీఆర్ఎస్ అప్రమత్తం చేస్తూనే ఉందని... అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని హరీశ్ అన్నారు. ముల్లు కర్రతో పొడుస్తూ మొద్దు నిద్ర లేపుతున్నా... కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తప్పులు చేస్తూనే ఉందని దుయ్యబట్టారు. జలద్రోహం విషయంలో కత్తి చంద్రబాబుదని, పొడిచేది రేవంత్ రెడ్డి అని అన్నారు. చంద్రబాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నాడని విమర్శించారు. చంద్రబాబు కోసం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న రేవంత్ ను తెలంగాణ సమాజం క్షమించదని హరీశ్ అన్నారు. రేవంత్ దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని, రాష్ట్ర నీటి హక్కుల కోసం మరో పోరాటం చేస్తామని ప్రకటించారు. తెలంగాణకు జరుగుతున్న దోపిడీపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇప్పటికైనా నోరు విప్పాలని డిమాండ్ చేశారు.

# విద్యాసంస్థల్లో బాలికలకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్‌ను అందుబాటులో ఉంచాలి'

పాఠశాలల్లో కేవలం శానిటరీ ప్యాడ్స్ అందించడం మాత్రమే కాకుండా, మౌలిక వసతుల విషయంలో కూడా కోర్టు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ప్రతి పాఠశాలలో బాలికలు, బాలురకు విడివిడిగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని తెలిపింది. అదేవిధంగా దివ్యాంగులకు అనుకూలంగా ప్రత్యేక టాయిలెట్లు తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. పరిశుభ్రత, భద్రత, గోప్యతకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రాలకు సూచించింది.

### ఆదేశాలను పాటించకపోతే గుర్తింపును రద్దు చేసే చర్యలు

ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు కూడా ఈ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ప్రైవేటు విద్యాసంస్థలు ఈ ఆదేశాలను పాటించకపోతే వాటి గుర్తింపును రద్దు చేసే చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. బాలికలకు కనీస సదుపాయాలు కల్పించకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా పరిగణించబడుతుందని తెలిపింది.

### రాష్ట్రాలు విఫలమైతే వాటిని జవాబుదారులుగా నిలబెడతామంటూ!

ఇక ప్రభుత్వాల బాధ్యతలపై కూడా సుప్రీంకోర్టు గట్టిగా స్పందించింది. టాయిలెట్లు, ఉచిత శానిటరీ ప్యాడ్స్ అందించడంలో రాష్ట్రాలు విఫలమైతే వాటిని జవాబుదారులుగా నిలబెడతామని స్పష్టం చేసింది. అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేసి, పాఠశాల స్థాయిలో పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించింది.

# చదువు అనేది గేమ్‌ఛేంజర్ - విదేశాల్లోని వైద్య నిపుణులు అమరావతికి తిరిగి రావాలి

మొదటి పేజి తరువాయి

ప్రపంచంలో ఉండే వైద్య సాంకేతికత మొత్తాన్ని, అత్యవసర వైద్యం అందించేందుకు వీలుగా ఎయిర్ అంబులెన్స్ లు, డ్రోన్లు అందుబాటులోకి తెస్తామన్నారు. విదేశాల్లో ఉన్న వైద్య నిపుణులు అమరావతికి తిరిగి రావాలని విజ్ఞప్తి చేశారు. జింకానా తరపున ఎంసీహెచ్ బ్లాక్ ఏర్పాటు చేసినట్లే రాష్ట్రంలోని మిగతా కళాశాలల్లో పూర్వ విద్యార్థులు ముందుకు రావాలన్నారు. సంపాదన వల్ల మనిషికి తృప్తి రాదని, ఆ డబ్బును సమాజానికి తిరిగి ఇవ్వడంలోనే నిజమైన సంతోషం దాగి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున చేపట్టిన పీ-4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పీపీపీ విధానం వల్లే దేశంలోని జాతీయ రహదారులు అద్భుతంగా తయారయ్యాయని అందుకే వైద్య రంగంలో మౌలిక వసతుల కల్పన ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

### చదువు అనేది గేమ్‌ఛేంజర్ - విదేశాల్లో ఉన్న వైద్య నిపుణులు అమరావతికి తిరిగి రావాలి : సీఎం చంద్రబాబు

సంపాదనలో కొంతభాగం సమాజానికి : "ఆర్థిక అసమానతలు తగ్గాలి పేదరికం లేని సమాజం చూడాలి. ఆర్థిక అసమానతలు తగ్గించే వ్యవస్థకు శ్రీకారం చుట్టాలి. పీ4 కార్యక్రమానికి ముందుకు రావాలని అందరినీ కోరుతున్నా. సంపాదనలో కొంతభాగం సమాజానికి



వెచ్చించాలి. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుంది. 2038 నాటికి రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే ప్రథమస్థానంలో భారత్ ఉండాలనేది మనందరి ఆకాంక్ష. స్వర్ణాంధ్ర విజన్ 2047 తయారుచేశాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. "మనం మాత్రమే కాదు, సమాజం కూడా బాగుండాలనేది మన సంస్కృతి. అనేక సేవా కార్యక్రమాలకు ముందుకొచ్చి భారీగా విరాళాలు ఇస్తున్నారు. పిల్లలు ఎంత పెద్దవాళ్లయినా జీవితాంతం ఏ సహాయం కావాలన్నా అందించే సంస్కృతి మనది. రూ.100 కోట్లు ఖర్చు పెట్టి మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. చైతన్యం పెరిగింది సేవా కార్యక్రమాలకు చాలామంది ముందుకొస్తున్నారు. జన్మభూమి కార్యక్రమానికి పిలుపు ఇవ్వగానే అభివృద్ధికి దోహదం చేశారు. ఆర్థిక అసమానతలు తగ్గితేనే సమాజం బాగుంటుంది. చదువు అనేది గేమ్‌ఛేంజర్ సరైన సమయంలో నిర్ణయాలు ఉండాలి. భారతరత్నకు మారుపేరుగా కలాం నిలిచారు. సాధారణ కుటుంబంలో పుట్టినా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే ఉన్నత స్థితికి చేరుకుంటారు." - సీఎం చంద్రబాబు ఆరోగ్య రంగాన్ని మెరుగుపర్చేందుకే పీపీపీ : రాష్ట్రంలో వైద్య విద్యను, ఆరోగ్య రంగాన్ని మెరుగుపర్చేందుకే పీపీపీ విధానాన్ని తీసుకువస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గుంటూరు జీజీహెచ్ లో మాతా శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభోత్సవంలో సీఎంతో పాటు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సత్య కుమార్, జగన్ కేవలం పది శాతం నిధులు ఖర్చు చేసిన మెడికల్ కలేజీలు పూర్తి చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రక్షణ రంగంలో కూడా పీపీపీ అమలు చేస్తుంటే వైద్య రంగంలో పీపీపీ తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారం పైన వైఎస్సార్సీపీ వితండవాదం చేస్తోందని మండిపడ్డారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, చంద్రబాబు గతంలో హైదరాబాద్ లో జీనో వ్యాలీ, విశాఖలో మెడిటెక్ జోన్ ఏర్పాటు చేయడం వల్లే వైద్య రంగం పురోగతి చెందిందని అన్నారు. గుంటూరు జీజీహెచ్ లో అదనపు బ్లాకుల నిర్మాణానికి తులసి రామ చంద్ర ప్రభు రూ.10 కోట్లు ఇచ్చారని మరి కొందరు దాతలు కూడా అభివృద్ధి కోసం ముందుకు వచ్చారని తెలిపారు. గతంలో టీడీపీ అధికారంలో ఉండగా శిలాఫలకాలు వేసిన ప్రాజెక్టులను వైఎస్సార్సీపీ నిలిపివేసిందని కూటమి వచ్చాక వాటన్నింటిని పూర్తి చేస్తున్నట్లు వివరించారు.

# రాష్ట్రపతి ఇచ్చిన కండువాను రాహుల్ ధరించకపోవడం అగౌరపరచడమే

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా డిబ్రూఘర్ లోని ఖనికర్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడారు. విదేశాల నుంచి వచ్చిన వారితో సహా ప్రముఖులందరూ గౌరవ సూచకంగా కండువాను ధరించారని, కానీ రాహుల్ గాంధీ మాత్రమే అలా చేయడానికి నిరాకరించిన ఏకైక వ్యక్తి అని షా పేర్కొన్నారు. కాంగ్రెస్ ను ఉద్దేశించి షా కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాట్లను ఆయుధంగా ఉపయోగించుకుందని ఆరోపించారు. కానీ, బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అసోంలో ఎలాంటి చొరబాట్లు జరగలేదని తెలిపారు. అక్రమంగా భారత్ లోకి ప్రవేశించిన వారిని గుర్తించి వెనక్కి పంపిస్తామని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా, తుపాకులు, తూటాలు, ఘర్షణలు, మరణాలు తప్ప కాంగ్రెస్ అసోంకు ఏమి ఇచ్చిందని రాహుల్ గాంధీని ప్రశ్నించారు.

### వాగ్దానాలను ఆచరణలోకి తెచ్చి చూపించాం!

ఇదిలా ఉండగా, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను అభినందిస్తూ అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం, గత కాంగ్రెస్ ప్రభుత్వాల మాదిరిగా హామీలను కాగితాలకే పరిమితం చేయలేదని, తాము ఇచ్చిన వాగ్దానాలను సమర్థవంతంగా ఆచరణలోకి తీసుకొచ్చిందని షా పేర్కొన్నారు. అసోంను మరింత సమగ్రంగా తీర్చిదిద్దుతామని ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. డిబ్రూఘడ్ లో 250 ఎకరాల్లో విస్తరించి ఉన్న అసోం రెండో శాసనసభ సముదాయానికి పునాది రాయి పడిందన్నారు. అది ఆ ప్రాంతానికి ఒక చారిత్రాత్మక అడుగు అని షా అభివర్ణించారు. అసోం అభివృద్ధికి కాంగ్రెస్ ఏమీ చేయలేదని, కానీ బీజేపీ మాత్రం రాష్ట్ర ప్రగతికి కట్టుబడి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. మహాత్మా గాంధీ వర్ధంతి, ఈ సందర్భంగా ఆయనకు నివాళులర్పించాం. ఈ రోజు ఇక్కడ సుమారు రూ. 825 కోట్ల విలువైన 5 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం జరిగింది. నేను అసోం ముఖ్యమంత్రికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, 2025 నాటికి అసోంను సమ్మిళిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ఆయన గతంలో ప్రకటించారు. అలాగే, డిబ్రూఘడ్ ను అసోం రెండో రాజధానిగా చేస్తామని కూడా ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అనేక ప్రకటనలు కేవలం ప్రకటనలుగానే మిగిలిపోవడాన్ని మనమంతా చూశాం. కానీ హిమంత బిశ్వ శర్మ చేసిన వాగ్దానాలను ఆచరించి చూపించారు. ఈ రోజు 250 ఎకరాల విస్తీర్ణంలో అసోం రెండో శాసనసభ సముదాయానికి శంకుస్థాపన జరిగింది. ఈ రోజు నుంచి భారత్ అంతటా ఉన్న డిబ్రూఘడ్ నివాసులందరూ అసోం రాజధాని నివాసులుగా పరిగణలోకి రానున్నారు. డిబ్రూఘడ్ గడ్డ, అసోం



తేయాకును ప్రపంచమంతటా విస్తరించేలా చేసింది. ప్రపంచ వేదికపై భారత్ కు ఓ ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది" అని అమిత్ షా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, అసోం నూతన అసెంబ్లీ భవనానికి శంకుస్థాపన చేయడానికి ముందు, ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో అమిత్ షాను సత్కరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల వ్యూహాలను చర్చించడానికి బీజేపీ నాయకులతో షా సమావేశం కానున్నారు.

# తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రభుత్వానికి సిట్ లేఖ

మొదటి పేజి తరువాయి

రాజీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డూ తయారీలో ప్రాణాలు తీసే రసాయనాలు వాడారని, కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. నెయ్యిలో నూటికి నూరు శాతం కల్తీ జరిగిందన్నారు. నివేదికలో జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదని చెప్పారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కమీషన్ల కోసం కక్కుర్తిపడి భోలే బాబా డెయిరీకి టెండర్లు ఇచ్చారని, గత టీటీడీ ఛైర్మన్, ముఠా మేస్త్రి సహకారం లేకుండా ఇవన్నీ చేయగలరా? అని ప్రశ్నించారు. "సుబ్బారెడ్డి పీఏ చిన్నప్ప ఖాతాలోకి రూ.కోట్లు వచ్చాయి. ఆ ఖాతా నుంచి ఎక్కడికి వెళ్లాయో సీబీఐ వెల్లడించాలి. ఈ అక్రమాల వెనుక ఉన్నవారి పేర్లు బయటపెట్టాలని సీబీఐని కోరుతున్నాం. కూటమి ప్రభుత్వం రాకుంటే ఆ కల్తీ నెయ్యి ఇంకా కొనసాగేది. దుర్మార్గుల నుంచి టీటీడీని మనమంతా కాపాడుకోవాలి" అని బీఆర్ నాయుడు అన్నారు. "పాలు, వెన్న లేకుండా 60 లక్షల కిలోల నెయ్యి ఎలా వచ్చింది? ప్రమాదకరమైన రసాయనాలు వాడారని సిట్ నివేదిక ఇచ్చింది. వాసన వచ్చేందుకు వేశారా మరేదైనా కారణమా తెలియదు. హిందువుల ప్రాణాలు తీసేందుకే వారు రసాయనాలు వాడారు. కల్తీ నెయ్యి కలిపిన లడ్డూలను కోట్లమందికి పంచారు. కల్తీ నెయ్యి



వినియోగం వాళ్లు చేసిన మహా పాపం. ఆ కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారు. అనేక అక్రమాలు చేసి రూ.వేల కోట్లు సంపాదించారు." - బీఆర్ నాయుడు, టీటీడీ ఛైర్మన్ ఆధారాలతో సహా అభియోగపత్రం : వైఎస్సార్సీపీ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని, సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ నిగ్గు తేల్చింది. దీన్నే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించారని నిర్ధరించింది. తద్వారా కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని పేర్కొంది. 2019 కంటే ముందున్న కఠిన నిబంధనల్ని వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక సడలించడం, అదే అదునుగా కల్తీ నెయ్యి సరఫరా సంస్థలు చొరబడిన తీరును ఆధారాలతో సహా అభియోగపత్రంలో ప్రస్తావించింది. 2019-24 మధ్య టీటీడీకి సరఫరా అయిన నెయ్యి నమూనాల్లో నెయ్యి పరిమాణం చాలా తక్కువగా ఉన్నట్లు గుజరాత్‌లోని ఎన్ డీడీబీ-కాఫ్ ప్రయోగశాల విశ్లేషణలో తేలిందని సిట్ వెల్లడించింది. 'భగవాన్‌పూర్‌లోని భోలేబాబా ఓరోగానిక్ డెయిరీ మిల్క్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 2019 నుంచి 2024 వరకూ రూ.68 లక్షల 17 వేల కిలోల కల్తీ నెయ్యి తయారు చేశారని సిట్ తెలిపింది. అందులో రూ.59 లక్షల 71 కిలోలను అగ్‌మార్క్ స్పెషల్ గ్రేడ్ ఆవు నెయ్యి ముసుగులో టీటీడీకి సరఫరా చేశారని పేర్కొంది. తద్వారా రూ.234 కోట్ల 51 లక్షల రూపాయల నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని స్పష్టం చేసింది. నెయ్యి వాసనలు వచ్చేందుకు ఈ రసాయనాలు: భోలేబాబా డెయిరీ ప్రతినిధులు, నిందితులైన పొమిల్ జైన్, విపిన్ జైన్‌లు కల్తీ నెయ్యి తయారీ కోసం తమ అనుబంధ సంస్థలైన హర్షా ట్రేడింగ్ కంపెనీ, హర్షా ఫ్రెష్ డెయిరీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా కల్తీ నెయ్యి తయారీ కోసం కోల్‌కతాలోని బుడ్జే బుడ్జే రిఫైనరీస్ లిమిటెడ్, ఇతర సంస్థల నుంచి పామ్ కెర్నెల్ ఆయిల్, రిఫైన్డ్ పామాయిల్, రిఫైన్డ్ పామోలిన్ ఆయిల్ కొన్నారు. అరిస్టో కెమికల్స్ నుంచి లాక్టిక్ యాసిడ్, సుగంధ్ ఆయిల్స్ అండ్ కెమికల్స్, శివాన్షి ట్రేడింగ్ కంపెనీ, జీఆర్ ఇంపెక్స్ నుంచి ఎసిటిక్ యాసిడ్ ఎస్టర్, మోనోగ్లిసరైడ్స్ వంటి రసాయనాలు సేకరించారు. పొమిల్ జైన్, విపిన్ జైన్ వారి ఉద్యోగులైన మోహన్ రాణా, సంజయ్ చౌహాన్ , ఆశిష్ రోహిలాలతో కలిసి కల్తీ నెయ్యి తయారు చేశారు. పాలు, వెన్న వంటివి సేకరించకుండా పామాయిల్, పామ్ కెర్నెల్ ఆయిల్, పామోలిన్ ఆయిల్ అతి తక్కువ పరిమాణంలో నెయ్యితో కలిపి రసాయనాలు జోడించి ఈ కల్తీ నెయ్యి తయారు చేశారు. ల్యాబ్ పరీక్ష విలువ సర్దుబాటు, నెయ్యి వాసనలు వచ్చేందుకు ఈ రసాయనాలు కలిపారు.

# భారతదేశ బడ్జెట్ చరిత్ర..

మొదటి పేజి తరువాయి

1996లో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవగౌడ సారథ్యంలో మంత్రి చిదంబరం తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1997లో రెండోసారి, 2004-08 మధ్య కాలంలో వరుసగా ఐదు సార్లు, 2013, 2014ల్లో మరో రెండు సార్లు ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక లోక్‌సభలో అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు

### బడ్జెట్ చరిత్ర.. ఆసక్తికర విషయాలు

భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860లో అప్పటి ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టారు. భారత మండలి సభ్యుడిగా ఆయన ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. 1857 సిపాయి తిరుగుబాటు అనంతరం, భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల పేరిట వలసపాలకులు ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక స్వాతంత్ర్యానంతరం, 1947 నవంబర్ 26న భారత దేశ ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రికార్డును మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ సొంతం చేసుకున్నారు. మొత్తం 10 బడ్జెట్‌లను ఆయన పార్లమెంటు ముందుకు తెచ్చారు. 1959-64 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా ఆరు సార్లు, ఆ



తరువాత 1967-1969 మధ్య మరో నాలుగు సార్లు ప్రవేశపెట్టారు. ఇక ప్రణబ్ ముఖర్జీ కూడా వివిధ సందర్భాల్లో మొత్తం 8 బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. 1982-84 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు, ఆ తరువాత 2009-12 మధ్య వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను (మధ్యంతర బడ్జెట్ సహా..) తీసుకొచ్చారు. ఇక మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వరుసగా ఐదు సార్లు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన వ్యక్తిగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డును సొంతం చేసుకున్నారు. 2020 ఫిబ్రవరి 1న బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఏకంగా 2 గంటల 40 నిమిషాల పాటు ఆమె ప్రసంగించారు. చివరకు ఇంకా రెండు పేజీల వివరాలు మిగిలుండగానే నాడు ఆమె తన ప్రసంగాన్ని ముగించారు. భారత దేశ చరిత్రలో అతి తక్కువ సమయంలో బడ్జెట్ ప్రసంగాన్ని ముగించిన మంత్రిగా హీరూభాయ్ పటేల్ అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. 1977లో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆయన తన ప్రసంగాన్ని 800 పదాలతోనే ముగించారు. 1999 వరకూ భారత బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటల సమయంలో ఆర్థిక మంత్రులు ప్రవేశపెట్టేవారు. బ్రిటిష్ కాలమానానికి అనుగుణంగా ఇలా చేసేవారు. అయితే, ఈ ఆనవాయితీకి స్వస్తి చెప్పిన అప్పటి ఆర్థికమంత్రి యశ్వంత్ సిన్హా బడ్జెట్ ప్రవేశపెట్టే సమయాన్ని ఉదయం 11.00 గంటలకు మార్చారు. ఇక 2017లో ప్రభుత్వం బడ్జెట్ తేదీని ఫిబ్రవరి నెల చివరి నుంచి ఒకటవ తారీఖుకు మార్చింది. మార్చ్ నెలాఖరు నాటికి పార్లమెంటు ఆమోదం పొందేందుకు వీలుగా ఈ మార్పు చేసింది.

# ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.. వ్యూహాత్మక ముందడుగు

భారత్, యూరోపియన్ యూనియన్ నడుమ కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అన్ని విధాలా ఘనం.. ఉభయ తారకం. మన ప్రధాని వర్ణించినట్టు ఇది అన్ని ఒప్పందాలకు తల్లి లాంటిదే.. అంతకు మించి ఇరువురికి అత్యవసరమైనది. రెండు దశా బ్దాలుగా పడి ఉన్న ప్రతిపాదన నేడు కార్యరూపం దాల్చడంలో ఇరు వైపులా జరిగిన కృషి అభినందనీయం..

### ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.. వ్యూహాత్మక ముందడుగు

భారత్, యూరోపియన్ యూనియన్ నడుమ కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అన్ని విధాలా ఘనం.. ఉభయ తారకం. మన ప్రధాని వర్ణించినట్టు ఇది అన్ని ఒప్పందాలకు తల్లి లాంటిదే.. అంతకు మించి ఇరువురికి అత్యవసరమైనది. రెండు దశా బ్దాలుగా పడి ఉన్న ప్రతిపాదన నేడు కార్యరూపం దాల్చడంలో ఇరు వైపులా జరిగిన కృషి అభినందనీయం.. అమెరికా మిత్ర, శత్రు బేధం చూపించకుండా అందరినీ తన సుంకాల పెంపు తర్జన చూపించిన నేపథ్యంలో ప్రపంచ వాణిజ్యం కుదుపుకి లోనైంది. అందుకు భారత్ గానీ యూరోప్ గానీ మినహాయింపు కాదు.. ఈ స్థితిలో మూలపడి ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాలకు బూజు దులిపి క్రియాశీలకం చెయ్యడం అవసరంగా మారింది. నేడు తుది రూపుతో ఖరారైంది. 27 దేశాల యూరోప్ సమాఖ్య భారత్ ఎగుమతులకు మంచి మార్కెట్‌ని చూపెడుతోంది. అలాగే మన దేశానికి అవసరమైన వస్తు సేవల్ని చవకగా అందిస్తుంది. ప్రపంచ జీడీపీలో 25 శాతం కలిగిన ఈ రెండు భాగస్వాములూ తమ తమ సుంకాల్ని దశలవారీగా దాదాపు ఎత్తివేయడం వల్ల లాభం పొందుతాయి.. ఎక్కువ పరిమాణంలో వాణిజ్యం జరిగి ఇతర దేశాలతో స్వేచ్ఛగా, ధైర్యంగా ఒప్పందాలు చేసుకోగల వీలు చిక్కుతుంది. ముఖ్యంగా అమెరికా ఆకస్మిక నిర్ణయాలకు, బెదిరింపులకు లొంగే అవసరం రాదు. తమ దేశీయ ఉత్పత్తిదారులు నష్టపోకుండా జాగ్రత్తలు గైకొని కుదుర్చుకున్న ఈ ఒప్పందం శీఘ్రంగా కార్యరూపం దాల్చాలి. ప్రస్తుతానికి యూరోప్ సమాఖ్య పార్లమెంట్‌లో ఇది ఆమోదం పొందాల్సి ఉంటుంది. అలాగే మన పార్లమెంట్‌లో కూడా



ఆమోదించవలసి ఉంది. ఈ ఏడాది చివరికల్లా ఆమోదాలు పూర్తయ్యి రెండు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం పూర్తి కార్యరూపం దాల్చి, అందివ స్తుందని ఆశిద్దాం.

# సంపాదకీయం

## మహాత్ముడివి మూడు బాధలు!

సత్యమే దేవుడని నమ్మిన మహామనిషి మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ. మన దేశపు భిన్నత్వంలోని ఏకత్వాన్ని మనసా వాచా కర్మణా నమ్మి ప్రజల మధ్య వైషమ్యాలు లేని సమైక్య భారతావనిని కలగన్న దార్శనికుడు. ఆయన సంప్రదాయవాది కాదు, అదే సమయంలో అభ్యుదయవాదీ కాదు. కేవలం ఇంగిత జ్ఞానంతో పనిచేసిన ఒక ఆదర్శవాది. గాంధీని జీవితాంతం బాధించిన విషయాలు ప్రధానంగా మూడు ఉన్నాయి. ఒకటి, హిందూ ముస్లిం ఐక్యత లేకపోవడం. రెండు, దళితులు అభ్యున్నతి పొందకపోవడం. మూడవది, దరిద్ర నారాయణుల్ని పేదరికం నుంచి బయట పడవేయలేకపోవడం. గాంధీ రచనలన్నిటా ఈ విషయాలే కీలకంగా ఉంటాయి. "నేను నమ్మే సిద్ధాంతాలు, ఆదర్శాలు వ్యాప్తిలో ఉన్నంత కాలం, మరణానంతరం సైతం జీవించే వుంటాను" అని చెప్పారాయన. 20వ శతాబ్ది రాజకీయ నాయకుల్లో అత్యధికంగా మానవాళిని ప్రభావితం చేసిన నాయకుడు గాంధీ. సత్యం, అహింస, సత్యాగ్రహం అనే విలువలతో ప్రపంచవ్యాప్తంగా నైతిక రాజకీయానికి మార్గదర్శిగా నిలిచాడాయన. దేశ స్వాతంత్ర్యం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు గడిచాక నేడు, గాంధీని హత్య చేసిన గాడ్సేను కీర్తిస్తూ కొందరు చేస్తున్న వ్యాఖ్యలు భారతజాతి నైతికత మీద దాడి చేయడమే. అన్ని జాతులు, మతాలు కలగలిసి సమైక్యంగా జీవించాలనే ఆకాంక్ష కోసం ఆయన చెల్లించిన మూల్యం ప్రాణం. ప్రజాస్వామ్యంలో హింసను, హత్య చేసిన వారిని కీర్తించడం అంటే ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయడమే. దేశానికి గాంధీ లేకున్నా స్వాతంత్ర్యం వచ్చేదేమో కానీ, గాంధీ ఐడియాలజీ లేకుండా దేశం ఇంతటి ప్రశాంతతను పొందేది కాదు. మార్టిన్ లూథర్‌కింగ్ అమెరికాలో నల్ల జాతీయులకు హక్కులు సాధించినా, నెల్సన్ మండేలా దక్షిణాఫ్రికాకు స్వాతంత్ర్యం తెచ్చినా... మహాత్ముడి అహింసా మార్గమే వారికి ఆదర్శం. గాంధీ సత్యాగ్రహం అంటే తనను తాను ఆత్మపరిశీలన, ఆత్మ పరివర్తన చేసుకోవడం. మనిషిలో హింస, కోపం, అహంకారం, ద్వేషం ఉన్నప్పుడు ఇతరులకు మార్గదర్శిగా నిలవడం నైతికంగా సరైంది కాదని ఆయన నమ్మారు. ఇదే గాంధీ సత్యాగ్రహానికి పునాది. తనతో తాను నిజాయితీగా ఉండకపోతే, సత్యం కోసం సమాజంతో పోరాడే నైతిక హక్కు ఉండదని నమ్మారు. చౌరీచౌరా సంఘటనలో హింస జరిగిందని, తాను నైతికంగా సమాజాన్ని అహింస వైపు నడిపించడంలో విఫలమయ్యానని భావించి ఉద్యమాన్ని ఆపేశారు. ఇది గాంధీలోని ఆత్మపరిశీలనకు ఒక గొప్ప తార్కాణం. అలాగే గాంధీ దృష్టిలో ధర్మం అంటే సత్యం, అహింస, నైతికతపై ఆధారపడిన జీవన విధానం. ధర్మం వ్యక్తిగత, సామాజిక రాజకీయ రంగాలన్నిటిలోనూ నైతిక బాధ్యతను సూచిస్తుంది. వ్యక్తికీ వ్యక్తికీ, వ్యక్తికీ సమాజానికీ, సమూహానికీ సమూహానికీ మధ్య సంబంధాలను నిర్వచించే విలువగా ధర్మాన్ని ప్రస్తావించారు. గాంధీ దృష్టిలో సన్యాసి అంటే అంతర్ముఖ నైతికత, సామాజిక బాధ్యత, బాహ్యజీవన రీతిగా ఆచరించేవారు; ముఖ్యంగా బలహీనుల పక్షాన నిలబడే ఆధునిక వేదాంతి; సమాజం నుంచి పారిపోయేవారు కాదు, ఒక నైతిక పోరాట యోధుడు. స్వదేశీ గురించి విస్తృతంగా ప్రచారం చేసిన గాంధీ... కేవలం దేశీయ వస్తువుల వాడకం, విదేశీ వస్తువుల బహిష్కరణ మాత్రమే కాదు. దానిని ఒక సామాజిక, ఆర్థిక కార్యక్రమంగా ముందుకు నడిపారు. ఖద్దరు ఉత్పత్తి, సత్యాగ్రహం, రైతు ఉద్యమాలు, దేవాలయ ప్రవేశాలు ఇవన్నీ కూడా ప్రజలను కుల, మత రహితంగా ఐక్యం చేయడానికి ఉద్దేశించిన కార్యాచరణలు. తోటి మానవుల పట్ల ప్రేమ, దయ, గుణాలతో వ్యవహరించడం, మానవసేవే మాధవ సేవగా ఆచరించడం... గాంధీ దృష్టిలో సనాతనం. గాంధీ సనాతనవాదం ఏ విషయాలపైనా మొండిగా వ్యవహరించదు. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఆధ్యాత్మిక మార్గాన్ని చూపుతుంది. "నా హిందూయిజం ఎవరినీ వెలివేయదు. అన్ని తరగతులను కలుపుకుపోయే సమగ్రతా సిద్ధాంతం" అంటారు గాంధీ. అస్పృశ్యతకు వ్యతిరేకంగా గాంధీ పెద్ద యుద్ధం చేశారు. హిందూ శాస్త్రాల భావం సమానత్వాన్ని ప్రసాదించేదే తప్ప అస్పృశ్యతను ప్రోది చేసేది కాదని పలు సందర్భాల్లో అన్నారు. 'హరిజన' పేరుతో ఒక పత్రికను స్థాపించి, అహింసా సిద్ధాంతానికి అస్పృశ్యత విరుద్ధమని చాటారు. సాటి మనిషిని తక్కువగా, అవమానకరంగా చూడడం భగవద్గీత సందేశానికి కూడా వ్యతిరేకమని హిందూ సమాజాన్ని హెచ్చరించారు. హిందూ మతంలో అంతర్గత సంస్కరణల కోసం పోరాటం చేసిన చిట్టచివరి నాయకుడు మహాత్మాగాంధీ. సత్యమే దేవుడని నమ్మిన ఆయన దైవాన్వేషణలో ఎవ్వరూ మతం మారాల్సిన అవసరం లేదని చెప్పారు. గాంధీ లేకుండా స్వాతంత్ర్యోద్యమాన్ని, అంబేడ్కర్ లేకుండా భారత రాజ్యాంగాన్ని, నెహ్రూ లేకుండా ఆధునిక భారతాన్ని ఊహించలేం. వీరి ఆలోచనలు, ఆచరణ భారతీయ మూలాల నుంచి ఉద్భవించాయి. ఇటీవల మహాత్ముడిని తక్కువ చేస్తూ వస్తున్న పెడధోరణులు గాంధీ వ్యక్తిత్వ హననానికి చేస్తున్న ప్రయత్నాలు. పౌర సమాజం ఈ పోకడలను గుర్తించి, ప్రజలను వాస్తవికత వైపు నడిపించాల్సిన ఆవశ్యకత ఉంది.

## జల వివాదాలు కొలిక్కి వస్తాయా



తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి కేంద్రం నియమించిన కమిటీ శుక్రవారం దిల్లీలో సమావేశం కానుంది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీలో రెండు రాష్ట్రాల నీటిపారుదలశాఖ అధికారులు సభ్యులుగా ఉన్నారు. ట్రైబ్యునల్, కృష్ణా, గోదావరి బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ తేల్చాల్సిన అంశాలను ఈ కమిటీ పరిష్కరించగలదా అన్నది ప్రశ్న. అయితే జల వివాదాల పరిష్కారంలో ఇదొక ముందడుగుగానే చెప్పాలి. కీలక అంశాలను కమిటీ ఓ కొలిక్కి తేగలిగితే- కేంద్ర జల్‌శక్తి మంత్రి ఛైర్మన్‌గా, ఇద్దరు సీఎంలు సభ్యులుగా గల అపెక్స్ కౌన్సిల్ తుది నిర్ణయాలు తీసుకోగలదు. కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాల వాటాను తేల్చే అంశంపై బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ఎదుట వాదనలు జరుగుతున్నాయి. బచావత్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీలు కేటాయించింది. ఇందులో తెలంగాణ, ఏపీలకు ఎవరి వాటా ఎంతన్నది మొదట తేల్చాలి. పునర్విభజన తరవాత ఏపీ 512 టీఎంసీలు, తెలంగాణ 299 టీఎంసీలు వాడుకునేలా 2015లో తాత్కాలిక అవగాహన కుదిరింది. అదిప్పటికీ కొనసాగుతోంది. 512 టీఎంసీలు తమకు నిర్ధారించాలని ఏపీ కోరుతోంది. తెలంగాణ మాత్రం కృష్ణాబేసిన్‌లోని ప్రాజెక్టులకు ప్రాధాన్యమిచ్చి 555 టీఎంసీలు కావాలని కోరింది. ఈ విషయంలో రెండు రాష్ట్రాల మధ్య చర్చల ద్వారా అవగాహనకు వచ్చే అవకాశాలు దాదాపు లేవనే చెప్పాలి. కృష్ణా డెల్టాకు బచావత్ చేసిన కేటాయింపుల మేరకు నీటి విడుదల అవసరం లేదని, శ్రీశైలం నుంచి పెన్నా బేసిన్‌కు నీటిని మళ్లించకుండా కృష్ణా బేసిన్‌లోని అవసరాలకే కేటాయించాలని తెలంగాణ వాదించింది. ఆ వాదనకు ట్రైబ్యునల్ అంగీకరిస్తే ఏపీ ప్రస్తుతం వాడుకుంటున్న 512 టీఎంసీలలో కొంత తగ్గించి తెలంగాణకు కేటాయించవచ్చు. లేదా ఇంకోరకమైన తీర్పు చెప్పొచ్చు. ఇది ట్రైబ్యునల్ దగ్గర తేలాలి తప్ప కేంద్ర జల్‌శక్తి కమిటీ దగ్గర కాదు. 811 టీఎంసీలలో ఎవరివాటా ఎంతన్నది తేల్చాల్సింది ట్రైబ్యునలే. ప్రస్తుత కమిటీ ఆ అంశం జోలికి వెళ్లే అవకాశం కూడా లేదు.

### ఇచ్చిపుచ్చుకునే వాతావరణం ఉంటే...

పోలవరం నిర్మాణం ద్వారా గోదావరి నుంచి కృష్ణాబేసిన్‌లోకి మళ్లించే నీటిలో వాటా రెండో అంశం. పోలవరంతో 80 టీఎంసీల నీటిని కృష్ణా బేసిన్‌లోకి మళ్లిస్తే, ఆ మేరకు నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదలను నియంత్రించి కర్ణాటక, మహారాష్ట్ర కలిపి 35 టీఎంసీలు, నాగార్జునసాగర్ ఎగువన ప్రాజెక్టులకు 45 టీఎంసీలు ఏపీ వాడుకునేలా గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ అవార్డు పేర్కొంది. ముఖ్యమంత్రుల మధ్య జరిగిన ఒప్పందమే అవార్డులో భాగమైంది. పునర్విభజన తరవాత 45 టీఎంసీలు తమకే చెందుతాయని తెలంగాణ పేర్కొంది. నాగార్జునసాగర్ ఎగువన వాడుకోవాలని గోదావరి అవార్డు పేర్కొందని, కృష్ణాబేసిన్‌లో సాగర్ ఎగువన ఉన్నది తెలంగాణ ప్రాజెక్టులే కాబట్టి తమకే చెందుతాయని వాదిస్తోంది. ఈ వాదనతో ఏపీ అంగీకరించలేదు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డులో, కేంద్ర జల్‌శక్తి దగ్గర పలు దఫాలు చర్చలు జరిగినా ఫలితం లేకపోయింది. సీడబ్ల్యూసీ మాజీ ఛైర్మన్ బజాజ్ నేతృత్వంలో ఈ అంశాన్ని తేల్చేందుకు కేంద్రం కమిటీని ఏర్పాటు చేసింది. అయితే, నీటి కేటాయింపులు, పంపిణీని తేల్చాల్సింది ట్రైబ్యునలేనని ఏపీ గట్టిగా వాదించడంతో బజాజ్ కమిటీ ఎలాంటి సిఫార్సు చేయలేదు. తరవాత ఈ అంశాన్ని కేంద్రం బ్రిజేష్ ట్రైబ్యునల్‌కే అప్పగించింది. ఈ 45 టీఎంసీలను పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు కేటాయిస్తూ 2022లో తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది. కానీ దీనికి సీడబ్ల్యూసీ ఆమోదం, ఏపీ అంగీకారం లేకపోగా, ట్రైబ్యునల్ తేల్చాల్సి ఉంది. ఈ విషయంలో ప్రస్తుతం ఏర్పాటు చేసిన కమిటీలో కొంత చర్చ జరిగి సానుకూలత ఏర్పడిన తరవాత ఇద్దరు సీఎంల మధ్య ఓ అంగీకారానికి అవకాశం ఉంది. 1982లోనే శ్రీశైలం ఎడమగట్టు కాలువకు ఇందులో 30 టీఎంసీలను ప్రతిపాదించారు. పోలవరానికి ఇంకా అనుమతి రాలేదు కాబట్టి వచ్చిన తరవాత ఈ ప్రతిపాదన చేయాలని సీడబ్ల్యూసీ అప్పట్లో వెనక్కి పంపింది. మొదటి నుంచి తెలంగాణలోని ప్రాజెక్టులకే ఈ నీటిని కేటాయించాలనే ప్రతిపాదన ఉంది కాబట్టి పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలకు వాడుకోవడానికి ఏపీ అంగీకరిస్తే రెండు రాష్ట్రాల మధ్య జలాల వినియోగానికి సానుకూలత ఏర్పడుతుంది. ట్రైబ్యునల్ కేటాయిస్తే ఒక రాష్ట్రానికి కొంత ఎక్కువ, ఇంకొకరికి తక్కువ రావొచ్చు, సమానంగానైనా రావచ్చు. కానీ సీఎంలే ఓ అంగీకారానికి రాగలిగితే ప్రాజెక్టును పూర్తి చేసే అవకాశం ఏర్పడుతుంది. తెలుగు రాష్ట్రాల నడుమ ఇచ్చిపుచ్చుకునే వాతావరణానికి వీలు ఉంటుంది. బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ 2013లో ఇచ్చిన తీర్పులోని కేటాయింపులు మూడో అంశం. బచావత్ ట్రైబ్యునల్ 75 శాతం నీటి లభ్యత ఆధారంగా ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలు కేటాయిస్తే, 2013లో బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ఇచ్చిన మరో 194 టీఎంసీలు కలిపితే 1005 టీఎంసీలైంది. తెలుగు రాష్ట్రాలకు ఇది సానుకూల తీర్పుకాదు. అందుకే ఉమ్మడి ఏపీ సుప్రీంకోర్టులో స్టే తెచ్చింది. దీనిపై ఏదో ఒకరోజు నిర్ణయం వచ్చే అవకాశం ఉంది. ఉమ్మడి ఏపీకి 194 టీఎంసీలు అదనంగా ఇచ్చిన బ్రిజేష్ ట్రైబ్యునల్, ఎగువన ఉన్న మహారాష్ట్ర, కర్ణాటకలకు కలిపి 2 4 టీఎంసీలు ఎక్కువగా కేటాయించింది. ఆలమట్టి ఎత్తు పెంచుకోవడానికీ అవకాశం ఇచ్చింది. అదనపు నీటి మాటేమోగానీ, కొన్నేళ్లలో బచావత్ కేటాయింపులు పొందడం కూడా సాధ్యం కాదు. దిగువన ఏపీకి 75 శాతం నీటి లభ్యతలో సమస్య రాకుండా చూసేందుకు 2130 టీఎంసీలకు మించి వచ్చినప్పుడు క్యారీ ఓవర్ స్టోరేజీ కింద శ్రీశైలం, సాగర్‌లలో నిల్వ చేసుకుని వాడుకోవడానికి అవకాశం ఇస్తే, బ్రిజేష్ ట్రైబ్యునల్ తీర్పు వల్ల 2400 టీఎంసీలకు మించి వస్తేతప్ప నిల్వ చేసుకోవడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. ఇందులో కూడా బ్రిజేష్ ట్రైబ్యునల్ అన్యాయం చేసింది. అయితే దీంతో సంబంధం లేకుండా అదనంగా ఇచ్చిన నీటి వినియోగం తెలుగు రాష్ట్రాల మధ్య ఎలాగన్నదే ప్రశ్న. ఇందులో తెలుగుగంగకు 25 టీఎంసీలు, కర్నూలు జిల్లాలోని ఆర్డీఎస్ కుడికాలువకు నాలుగు టీఎంసీలు, జూరాలకు 9 టీఎంసీలు కేటాయించారు. ప్రస్తుతం రెండు రాష్ట్రాల మధ్య వాదనలు వింటున్న బ్రిజేష్ ట్రైబ్యునలే గతంలో ఈ తీర్పు ఇచ్చినందువల్ల తెలుగుగంగ, ఆర్డీఎస్ కుడికాలువ, జూరాలకు చేసిన కేటాయింపుల్లో మార్పులు చేసే అవకాశాలు తక్కువే. క్యారీ ఓవర్‌కు ఉన్న కేటాయింపుల్లో ఎవరెంత వాడుకోవాలన్నది తేల్చాలి. దీనిపై కూడా ప్రస్తుతం ఏర్పాటు చేసిన కమిటీ అధ్యయనం చేసి సంప్రదింపులతో ఒక అవగాహనకు వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ అంగీకారానికి వచ్చి అపెక్స్ కౌన్సిల్ ఆమోదం పొందితే తెలుగు రాష్ట్రాలకు ఉపయుక్తం. బ్రిజేష్ ట్రైబ్యునల్ తీర్పు అమలులో లేదనుకున్నా బచావత్‌లోనూ క్యారీ ఓవర్ ఉండటంతో తెలుగు రాష్ట్రాలు చర్చలతో అంగీకారానికి రావడానికి ఇబ్బందేమీ లేదు.

### అంగీకారానికి వస్తే మేలు

గోదావరిలో ఉమ్మడి ఏపీకి 1,430 టీఎంసీల లభ్యత ఉంది. పునర్విభజనకు ముందు అప్పటి ప్రభుత్వం గోదావరిలో 958 టీఎంసీలు తెలంగాణకు, మిగిలినవి ఏపీకి వాటా ఉన్నట్లు శాసనసభలో పేర్కొంది. పునర్విభజన తరవాత ఏపీ దీనికి అంగీకరించలేదు. తెలంగాణకు 700 టీఎంసీలలోపే ఉన్నట్లు పేర్కొంది. కొత్త ట్రైబ్యునల్ ఏర్పాటుకు మొగ్గు చూపింది. కృష్ణా జలాలపై బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ఏర్పాటై రెండు దశాబ్దాలు దాటినా తీర్పు అమల్లోకి రాలేదు. పునర్విభజన తరవాత కాళేశ్వరం, కంతనపల్లి, సీతారామ ఎత్తిపోతల, సీతమ్మసాగర్‌లకు కేంద్రం అనుమతులిచ్చింది. ఇందులో కాళేశ్వరం మినహా మిగిలిన ప్రాజెక్టులు ఉమ్మడి ఏపీలో చేపట్టినవే. వీటన్నిటి కేటాయింపులను పరిగణనలోకి తీసుకుని గోదావరిలో తుది వాటాపై రెండు రాష్ట్రాలు ఓ అంగీకారానికి రావాల్సి ఉంది. అపెక్స్ కౌన్సిల్‌కు కేంద్రం కొత్తగా ఏర్పాటు చేసిన కమిటీ పునాదిని సిద్ధం చేయాలి. దీంతోపాటు మిగులు జలాలు ఎంత ఉన్నాయి, ఏయే నెలల్లో ఉన్నాయి, ఏ సబ్ బేసిన్ నుంచి ఉన్నాయన్న వివరాలతో ఓ అవగాహనకు వచ్చి వాడుకోవడానికి రెండు రాష్ట్రాలూ కార్యాచరణకు సిద్ధం కావాలి. ముందుగా నికర జలాలపై ఓ అంగీకారానికి వస్తే, మిగులు జలాలపై అవగాహన తేలికవుతుంది. ఈ దిశగా చర్చలు సాగితేనే ఫలితం ఉంటుంది.

## కేసీఆర్‌పై కుట్ర.. ప్రజాస్వామ్యంపై దాడి

తెలంగాణ రాష్ట్ర సాధన అనేది ఒక ఆవేశపూరిత, ఉద్వేగపూరిత రాజకీయ సంఘటన కాదు. అది ఒక దీర్ఘకాలిక నైతిక ప్రజా ఉద్యమ ఫలితం. ఆ ఉద్యమానికి ప్రాణం పోసి, ప్రజల ఆకాంక్షలను తన భుజస్కంధాలపై మోసి, అనేక త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన తొలి ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌ను తమ మొదటి ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. అది కేవలం ఒక అసాధారణ వ్యక్తికి కృతజ్ఞతాపూర్వకంగా, విశ్వాసంతో అప్పగించిన బాధ్యత. ఒక ఉద్యమానికి, ఒక ఆశయానికి తెలంగాణ ప్రజలు ఇచ్చిన గౌరవం. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం వ్యవసాయం, సాగునీరు, విద్యుత్తు, పరిశ్రమలు, సంక్షేమం, మౌలిక వసతులు వంటి రంగాల్లో దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా కోట్ల ఎకరాలకు సాగునీరు అందించడం, రైతుబంధు ద్వారా రైతును గౌరవించడం, 24 గంటల ఉచిత విద్యుత్తు ద్వారా వ్యవసాయాన్ని బలోపేతం చేయడం, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించడం దేశవ్యాప్తంగా చర్చకు వచ్చిన వాస్తవాలు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో తెలంగాణ అభివృద్ధిని చూసి అనేక రాష్ట్రాలు నివ్వెరపోయిన పరిస్థితి. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని అధిగమించలేక, ఓర్వలేక కొన్ని జాతీయ పార్టీలు కక్షగట్టి చీకటి ఒప్పందాలతో ఒక్కటయ్యాయి. ప్రగతిని పరుగెట్టించి చరిత్రను సృష్టించిన కేసీఆర్ స్థానంలో, అబద్ధాల పునాదులపై, హామీల మోసాలపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కక్షపూరిత రాజకీయాలకు పరాకాష్టగా మారింది. పాలనలో వైఫల్యాలు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అసమర్థత, ప్రజాసమస్యలపై దృష్టిలేమి ఇవన్నీ ప్రజల ముందు బయటపడుతున్నాయి. దీంతో ప్రజల దృష్టి మళ్లించేందుకు బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని నీతిమాలిన భాషతో బూతులు మాట్లాడటం రేవంత్‌రెడ్డికి అలవాటుగా మారింది. కమిటీలు, కమిషన్ల పేరుతో రాజకీయ వేధింపులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే కేసీఆర్ మంత్రి వర్గంలో కీలకంగా పనిచేసిన కేటీఆర్, హరీశ్‌రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్‌కు సిట్ నోటీసులు జారీ చేసి విచారించింది. ఇప్పుడు కేసీఆర్‌కు కూడా నోటీసులు జారీ చేయడం రాజకీయ ప్రతీకారానికి నిదర్శనం కాక మరేమిటి? ప్రజల దృష్టి మళ్లించేందుకే సిట్ రాజకీయాలు ఈ చర్యలన్నింటి వెనుక ఒకే లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. తమ ప్రభుత్వ వైఫల్యాలపై, అవినీతి ఆరోపణలపై, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల దృష్టి నిలవకుండా చేయడం. ప్రజల పక్షాన గట్టిగా ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను బలహీనపర్చడం. కేసీఆర్ ఇమేజ్‌ను దెబ్బతీయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని భావించడం. ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎన్నికలకు ముందు స్వయంగా తన కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేశారని, తన వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించారని రేవంత్‌రెడ్డి పదేపదే ఆరోపించారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 'నిజంగా ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటే నన్ను సిట్ విచారణకు పిలిచేవారు కదా; నన్ను పిలవలేదు అంటే ట్యాపింగ్ జరగలేదని అర్థం' అని స్వయంగా వ్యాఖ్యానించడం ఆయన రాజకీయ ద్వంద్వ వైఖరిని బట్టబయలు చేస్తున్నది. అభివృద్ధిని ప్రశ్నించలేక, వ్యక్తిత్వ హననం: కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి ప్రజల కండ్ల ముందు స్పష్టంగా కనిపిస్తున్నది. దానిని తార్కికంగా



ప్రశ్నించలేని పరిస్థితిలో, వ్యక్తిగతంగా ద్వేషాన్ని పెంచుకుని, తప్పుడు ప్రచారాలు, దూషణలు, అనవసర ఆరోపణలు చేయడం నేటి పాలకుల ఆయుధంగా మారింది. కేసీఆర్ చేసిన అభివృద్ధిని తమ పాలనలో పునరావృతం చేయలేని నాయకులకు, పార్టీలకు కేసీఆర్ ఒక కంటగింపుగా మారారు. ఈ దుష్ప్రచారాల వెనుక కొంతమంది ఆంధ్రప్రదేశ్ రాజకీయ శక్తుల హస్తం ఉందనే అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉంది. తెలంగాణ అస్తిత్వాన్ని, స్వతంత్రతను జీర్ణించుకోలేని శక్తులు, ఇక్కడి రాజకీయాలను ప్రభావితం చేయాలని ప్రయత్నిస్తున్నాయనే అనుమానం నిరాధారమైనది కాదు. దేశ రాజకీయాల్లో తెలంగాణ స్థానం పడిపోయిందా?: రెండేండ్లుగా తెలంగాణ పాలన ఏ విధంగా అథోగతి పాలవుతున్నదో ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. ఒకప్పుడు దేశ రాజధానిలో తెలంగాణ మాడల్‌పై చర్చ జరిగితే, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి గురించి మాత్రమే చర్చ జరుగుతున్నది తప్ప అభివృద్ధి గురించి ఎలాంటి చర్చ లేకపోవడం కాంగ్రెస్ పాలన ఎంత వేగంగా దిగజారిందో తెలియజేస్తున్నది. ఇది సీఎంగా రేవంత్‌రెడ్డి వ్యక్తిగత వైఫల్యం మాత్రమే కాదు రాష్ట్రానికి జరిగిన, జరుగుతున్న తీరని నష్టం. కేసీఆర్‌పై జరుగుతున్న ఈ రాజకీయ వేధింపులు కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు. అది తెలంగాణ ప్రజాస్వామ్యంపై, ప్రజల తీర్పుపై, రాష్ట్ర అస్తిత్వంపై జరుగుతున్న దాడి. అభివృద్ధిని అడ్డుకోలేక, ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, రాజకీయ కక్షతో విచారణలు, నోటీసులు జారీ చేయడం చరిత్రలో ఎప్పుడూ నిలబడదు. తెలంగాణ ప్రజలు ఉద్యమ చైతన్యంతో ఉన్నారు. వారు నిజాన్ని, అబద్ధాన్ని వేరుచేసే శక్తి కలిగినవారు. కాలమే ఈ కక్షపూరిత రాజకీయాలకు సరైన సమాధానం ఇస్తుంది. కేసీఆర్‌కు జారీ చేసిన సిట్ నోటీసులు, వాటికి గల చట్టబద్ధత, బాధ్యతా సూత్రాల ఉల్లంఘన, రాజకీయ దుర్వినియోగాన్ని బట్టబయలు చేస్తుంది. కేసీఆర్‌కు సిట్ ద్వారా జారీ చేసిన నోటీసులు, భారత క్రిమినల్ న్యాయ వ్యవస్థలోని మౌలిక సూత్రాలపై, ముఖ్యంగా క్రిమినల్ బాధ్యత, కార్యనిర్వాహక అధికార పరిధి, రాజకీయ బాధ్యత వ్యక్తిగత బాధ్యతల మధ్య తేడాలపై కీలకమైన చర్చను ప్రారంభించాయి. ఈ నోటీసులు కేవలం ఒక వ్యక్తిని విచారణకు పిలిచిన ప్రక్రియగా మాత్రమే చూడాలా, లేక రాజకీయ ప్రతీకారానికి చట్టాన్ని ఉపయోగించడానికి ఉదాహరణగా అర్థం చేసుకోవాలా అన్నది చట్టపరంగా విశ్లేషించాల్సిన అంశం. సిట్ నోటీసుల చట్టపరమైన స్వభావం: కేసీఆర్‌కు జారీ చేసిన నోటీసులు సెక్షన్ 160 సీఆర్‌పీసీ (ప్రస్తుతం భారతీయ న్యాయ సురక్ష సంహిత 2023 సెక్షన్ 179) కింద జారీ అయినవిగా తెలుస్తున్నది. సెక్షన్ 160 సీఆర్‌పీసీ/సెక్షన్ 179 బీఎన్ఎస్ఎస్ ఉద్దేశం.. నేరానికి సంబంధించిన సమాచారం తెలిసిన వ్యక్తిని విచారణకు పిలవడం. ఇది నిందితుడిగా గుర్తించడం కాదు. ఇది అరెస్ట్ నోటీసు కాదు. ఇది కేవలం సమాచార సేకరణ కోసం మాత్రమే. అందువల్ల, చట్టపరంగా కేసీఆర్‌ను నిందితుడిగా పేర్కొన్నట్టు ఈ నోటీసులు సూచించవు. అయినప్పటికీ, పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో, ప్రజావేదికలపై దీనిని నేరారోపణగా చిత్రీకరించడం ప్రక్రియాత్మక న్యాయానికి విరుద్ధమైన ప్రచారంగా పరిగణించాలి. ముఖ్యమంత్రి హోదా అధికారుల చర్యలకు బాధ్యత వహించాలా? ఈ వ్యవహారంలో అత్యంత కీలకమైన న్యాయ ప్రశ్న ఇది. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న సమయంలో, అధికారులు తమ అధికారిక విధుల నిర్వహణలో భాగంగా చేసిన చర్యలకు, ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా క్రిమినల్ బాధ్యత వహించాలని ఏ చట్టమూ చెప్పట్లేదు. రాజకీయ బాధ్యత వర్సెస్ క్రిమినల్ బాధ్యత: భారత రాజ్యాంగం ప్రకారం మంత్రివర్గం శాసనసభకు సామూహిక రాజకీయ బాధ్యత వహిస్తుంది. ఇది పాలసీ నిర్ణయాల పరంగా మాత్రమే. ఇది క్రిమినల్ బాధ్యతగా మారదు. రాజకీయ బాధ్యత అంటే.. విధానాలపై విమర్శలు, ఎన్నికల ద్వారా తీర్పు. క్రిమినల్ బాధ్యత అంటే.. వ్యక్తిగత పాత్ర, నేర ఉద్దేశం, ప్రత్యక్ష చర్య. ఈ రెండింటిని కలపడం రాజ్యాంగ ఆత్మకు విరుద్ధం. అధికారుల స్వతంత్ర హోదా, చట్టపరమైన స్థితి: ఐఏఎస్, ఐపీఎస్ తదితర అధికారులు ఆల్ ఇండియా స్వసెస్ రూల్స్ కింద పనిచేస్తారు. వారు తీసుకునే నిర్ణయాలు చట్టాల ప్రకారం, నిబంధనల ప్రకారం, ఫైల్ నోటింగ్స్, ప్రొసీజర్ల ఆధారంగా ఉండాలి. ఒక అధికారి చట్టవిరుద్ధంగా వ్యవహరించినట్టయితే సదరు అధికారిపై శాఖాపరమైన చర్య లేదా క్రిమినల్ చర్య తీసుకోవచ్చు. కానీ అధికారి పనిచేశాడు కాబట్టి, ముఖ్యమంత్రి బాధ్యుడు అనే సిద్ధాంతం క్రిమినల్ జ్యూరిస్ప్రుడెన్స్‌లో లేదు. పరోక్ష బాధ్యత క్రిమినల్ చట్టంలో వర్తిస్తుందా? భారత న్యాయస్థానాలు స్థిరంగా చెప్పిన సూత్రం.. సాధారణంగా క్రిమినల్ న్యాయంలో ఒకరు చేసిన నేరానికి మరొకరు బాధ్యత వహించాల్సిన అవసరం లేదు. కానీ చట్టం ప్రత్యేకంగా అలా చెప్పినప్పుడు మాత్రమే పరోక్ష బాధ్యత వర్తిస్తుంది. అంటే స్పష్టమైన చట్ట ప్రావధానం లేకుండా ఇతరుల చర్యలకు వ్యక్తిని నేరస్థుడిగా చేయలేం. ముఖ్యమంత్రిపై బాధ్యత విధించాలంటే

## భారత్‌కు తప్పని కర్బన పన్ను

భారత్-ఐరోపా సమాఖ్య(ఈయూ) మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) వల్ల ఇరువైపులా సుంకాలు భారీగా తగ్గనున్నాయి. అయితే, ఈయూ కర్బన పన్ను(సీబీఏఎం) మాత్రం భారత్‌కు పంటి కింద రాయిలా మారవచ్చు. సీబీఏఎం విషయంలో ఇండియాకు ప్రత్యేక మినహాయింపు ఇచ్చే ఉద్దేశం లేదని ఈయూ ముఖ్య ప్రతినిధి పౌలా పీన్యో తాజాగా వ్యాఖ్యానించారు. రెండు రోజుల కిందట కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలో భాగంగా ఇకపై ఈయూకు భారత్ ఎగుమతి చేసే 99.5శాతం వస్తువులపై సుంకం ఉండదు. కార్మికులను ఎక్కువగా ఉపయోగించి వస్తువులను తయారుచేసే పరిశ్రమలకు దీనివల్ల లబ్ధి కలుగుతుంది. ఉదాహరణకు ఈయూ దేశాలకు ఎగుమతి అయ్యే భారతీయ దుస్తులు, పాదరక్షలు, సముద్ర ఉత్పత్తులు, వజ్రాలు, ఆభరణాలు, హస్తకళా ఉత్పత్తులు, రసాయనాలు, యంత్రాలపై సుంకాలు భారీగా తగ్గుతాయి. దాదాపు 97శాతం ఈయూ ఎగుమతులపై తాను విధిస్తున్న సుంకాలను భారత్ వచ్చే 7-10 ఏళ్లలో దశల వారీగా తగ్గిస్తుంది. ప్రస్తుతం వైన్లపై విధిస్తున్న 150శాతం సుంకాలను 20-30శాతానికి, విస్కీ, వోడ్కా, బ్రాందీ వంటి మద్యాలపై సుంకాలను నలభై శాతానికి, బీర్లపై సుంకాలను 110 నుంచి యాభై శాతానికి తగ్గిస్తుంది. ఈయూ దేశాల నుంచి దిగుమతి అయ్యే కార్లపై ప్రస్తుతం విధిస్తున్న 100-125శాతం సుంకాలను పది శాతానికి కుదిస్తుంది. ఇది ఏడాదికి 2.50 లక్షల కార్ల దిగుమతిపై మాత్రమే వర్తిస్తుంది. గొర్రె మాంసం, పండ్ల రసాలు, బేకరీ వస్తువులు, పాస్తా, చాక్లెట్లు వంటి వాటిపై సుంకాలను తొలగిస్తుంది. ఈయూ నుంచి దిగుమతయ్యే శుద్ధి చేసిన ఆహారం, రసాయనాలు, యంత్రాలు, ఎలక్ట్రానిక్స్, విమానాలపై సుంకాలను క్రమంగా ఎత్తివేస్తుంది.

అపరిష్కృతంగా మిగిలిన సీబీఏఎం

సుంకాల సంగతి అటుంచితే ప్రభుత్వపరంగా వస్తుసేకరణ, మేధా హక్కులు, కార్మిక, పర్యావరణ, సుస్థిరాభివృద్ధికి సంబంధించిన అంశాలపై భారత్, ఈయూలు భిన్న వైఖరులను అవలంబించాయి. దీని ప్రభావం ఎలా ఉంటుందో నిలకడ మీద తెలుస్తుంది. అన్నింటికన్నా ముఖ్యంగా ఈయూ కర్బన సరిహద్దు సర్దుబాటు విధానం (సీబీఏఎం) గురించి పరిశీలించాలి. ఒక వస్తువు తయారీలో బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలను వాడితే కర్బన ఉద్గారాలు పెరుగుతాయి. అలాంటి వస్తువుల దిగుమతిపై ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి ఈయూ అధిక సుంకాలు విధిస్తోంది. భారత్-ఈయూ ఒప్పందంలో సీబీఏఎం గురించి ప్రస్తావించలేదు. ప్రస్తుతానికి ఉక్కు, అల్యూమినియం వంటి ఆరు భారతీయ ఉత్పత్తులపై ఈయూ అధిక సుంకాలు విధిస్తోంది. క్రమంగా ఇతర పారిశ్రామిక ఉత్పత్తులపై కూడా సీబీఏఎం కింద అధిక సుంకాలు మోపవచ్చు. ఫలితంగా ఈయూతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కింద ఈ వస్తువులపై

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
శనివారం- 31 - జనవరి - 2026

# కమల్ అమృత్ వాణి-31



సంయమో జీవితస్యార్థో స్వేచ్ఛా భ్రాంతిప్రదాయినీ
యస్యేంద్రియజయో నిత్యం స ధన్యో లోకసమ్మతః వ
తాత్పర్యం.
సంయమమే జీవనానికి అసలైన అర్థం.
అది మనసుకూ మార్గనిర్దేశం చేస్తుంది.
అనియంత్రిత స్వేచ్ఛ భ్రమను పెంచుతుంది.
భ్రమలో పడిన మనిషి దారి తప్పుతాడు.
ఇంద్రియాలపై అధికారం ఉన్నవాడే
తనను తాను జయించినవాడు.
ఆత్మనియంత్రణ మనిషిని స్థిరంగా నిలబెడుతుంది.
సమాజంలో గౌరవాన్ని అందిస్తుంది.
సంయమంతో నడిచే జీవితం
శాంతికి, విజయానికి పునాది అవుతుంది.
కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్ '

# హాస్టళ్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి .

## జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి సవిత



అనంతపురం, గుత్తి, **కదిలించే వార్త జనవరి 30 :** అనంతపురం జిల్లా గుత్తి పట్టణ కేంద్రంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీమతి కుష్బూ కొఠారితో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీమతి సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, జిల్లాలోని బీసీ హాస్టళ్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన ఫుడ్ మెనూ ప్రకారం నాణ్యమైన, శుభ్రమైన భోజనం తప్పనిసరిగా అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు, వార్డెన్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వసతి ఏర్పాట్లు, భోజన నాణ్యతపై తరచూ తనిఖీలు నిర్వహించి, ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

### బీసీ కార్పొరేషన్ ఈడీతో అభివృద్ధి పనులపై చర్చ



జిల్లాలో దోబీ ఘాట్ నిర్మాణం, బీసీ భవన్ ,కాపు భవనాల అభివృద్ధి అంశాలపై బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీ రామ సుబ్బారెడ్డి తో మంత్రి సవిత చర్చించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రారంభమైన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### పామిడి టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై సమీక్ష

అలాగే పామిడి పట్టణంలోని టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి అంశంపై హ్యాండ్‌లూమ్ ఏడీతో మంత్రి సవిత చర్చించి, చేనేత రంగ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి రూరల్ మండలం శ్రీనివాసపురం పంచాయతీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని



తిరుపతి రూరల్ **కదిలించే వార్త జనవరి 30 :** తిరుపతి రూరల్ లో తిరుచానూరు రోడ్ లో తనపల్లి జంక్షన్ నుండి మామిడికాయల మండీ వరకు ప్రారంభంకానున్న డబుల్ రోడ్డు పనులు జిల్లా,మండల స్థాయి, పంచాయతీ అధికారులతో, కూటమి ప్రభుత్వం నాయకులతో కలసి రోడ్డునును పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని అత్యంత రద్దీ ప్రాంతంగా ఉండడంతో ప్రజలకు ,వాహనదారులకు సమస్యలు రాకూడదన్న దూరదృష్టి తో డబుల్ రోడ్ వెండింగ్ పనులకు మరో ముందగు వేసిన ఎమ్మెల్యే ముక్యంగా వర్షాకాలంలో తనపల్లి కూడలి వద్ద నీరు నిలవకుండా ప్రణాళిక బద్దగా కాలవలను ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తిరుపతి జిల్లా పోలీస్ శాఖ.



తిరుమల **కదిలించే వార్త జనవరి 30 :** తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు, తిరుమలలో భక్తుల రద్దీని ఆసరాగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను తిరుమల టూ టౌన్ పోలీస్ వారు అరెస్టు చేసి, వారి వద్ద నుండి దొంగిలించిన నగదు మరియు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, తేది 30-01-2026 న తిరుమలలోని =దీ+౧ కార్ పార్కింగ్ వద్ద ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా, వారు భక్తుల రద్దీని ఆసరాగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించారు. విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితులు అమాయక భక్తులను లక్ష్యంగా చేసుకొని ముందుగా వారితో పరిచయం పెంచుకొని, వారి వెంట వెళ్లి, భక్తులు స్నానానికి వెళ్లిన సమయంలో వారి లగేజ్ బ్యాగులను దొంగిలించి, అందులోని నగదు మరియు విలువైన వస్తువులను అపహరించేవారని నేరం ఒప్పుకున్నారు.

### అరెస్టు చేయబడిన ముద్దాయిలు :

కొండ బాలకృష్ణ ఏ రమేష్ (35 సం.), జనగామ జిల్లా, తెలంగాణ రాష్ట్రం మండ నవీన్ (32 సం.), హనుమకొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం ఈ ఇద్దరు ముద్దాయిలు కలిసి, కర్ణాటక రాష్ట్రానికి చెందిన శివకుమార్ అనే భక్తుని వద్ద నుండి 28-01-2026 న, తెలంగాణ రాష్ట్రానికి చెందిన మరో భక్తుని వద్ద నుండి 29-01-2026 న, తిరుమలలోని ౯ాజ-5 మరియు కళ్యాణకట్ట షెడ్ల పరిసర ప్రాంతాల్లో పరిచయం పెంచుకొని, మాయమాటలతో వారి లగేజ్ బ్యాగులను స్వాధీనం చేసుకొని దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.

### ముద్దాయిల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు :

1915 సెల్‌ఫోన్ (సిగ్రీన్ రంగు) రూ. 45,000/- నగదు ఇవన్నీ దొంగతనానికి సంబంధించిన సొత్తుగా స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరు గతంలో తెలంగాణ రాష్ట్రంలో పలు దొంగతన కేసుల్లో అరెస్టయి జైలు శిక్ష అనుభవించి విడుదలైనట్లు విచారణలో వెల్లడైంది. ఈ ఇద్దరు ముద్దాయిలను చట్టప్రకారం అరెస్టు చేసి, తదుపరి న్యాయ చర్యల నిమిత్తం రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల టూ టౌన్ పోలీస్ వారు భక్తులు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులను నమ్మి తమ లగేజ్ లేదా విలువైన వస్తువులు అప్పగించవద్దని సూచించారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం ప్రారంభించిన.

## డాక్టర్ జయలక్ష్మి ఇంచార్జ్ డిఎం అండ్ హెచ్ ఓ, (డిఎల్‌ఏ టి ఓ.)



అనంతపురం, వైద్యం, **కదిలించే వార్త జనవరి 30 :** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధి పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించడం కోసం జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు అందులో భాగంగా ఈరోజు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు కుష్టు వార్డు విభాగంలో మహాత్మాగాంధీ వర్ధంతిని కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కుష్టు మరియు ఎయిడ్స్ టీ బి నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి ప్రారంభించారు. అనంతరం వార్డు నందు చికిత్స పొందుతున్న వ్యాధిగ్రస్తులకు పళ్లు, బ్రెడ్ తో పాటు మైక్రో సెల్యులర్ రబ్బర్ చెప్పులను వారికి అందజేశారు అనంతరం ఆదిమూర్తి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ఏర్పాటు చేసినటువంటి కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం లో పాల్గొని కుష్టి వ్యాధి ఒక సాధారణమైన వ్యాధి అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా చికిత్సలు అందించడం జరుగుతుందని ప్రాథమిక దశలోనే శరీరంపై మచ్చలు ఉన్నప్పుడు చికిత్సలు పొందినట్లయితే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. 30 తేదీ నుండి 15 ఫిబ్రవరి తేదీ వరకు జరుగు అవగాహన కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కుష్టి వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలని అంతిమంగా కుష్టు వ్యాధిని నిర్మూలించాలని కోరారు. కార్యక్రమం చివరిలో కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాధర్ రెడ్డి డాక్టర్ శివారెడ్డి, పీఎంఓ నాగన్న, ఫిజియోథెరపిస్ట్ రాముడు, డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి ఉన్నట్లు సిట్ ఛార్జ్‌షీట్‌లో స్పష్టం

నెయ్యి టెండర్లలో నిబంధనల ఉల్లంఘనలు
60 లక్షల కిలోల కల్తీ నెయ్యి కొనుగోలు
కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలను తయారు చేసి అపచారం
హిందూ సమాజానికి వారు క్షమాపణ చెప్పాలి
టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు



తిరుపతి**కదిలించే వార్త జనవరి 30 :** తిరుపతిలో పద్మావతి విశ్రాంతిభవంలో చైర్మన్ సమావేశం శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిపై క్లీన్ చిట్ అంటూ భక్తులను మోసం చేస్తున్నారని టిటిడి పవిత్రతను భ్రష్టు పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు చెప్పారు తిరుపతి శ్రీ పద్మావతి విశ్రాంతి భవనంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, నెయ్యి కల్తీ జరగలేదని చెప్పడం వాస్తవం కాదని, సిట్ ఛార్జ్‌షీట్‌లోనే కల్తీ స్పష్టంగా నమోదు అయిందని ఆయన పేర్కొన్నారు. నెయ్యి కొనుగోలు టెండర్ల ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘన జరిగాయని, కొందరికి లాభం చేకూర్చే విధంగా నిబంధనలను మార్చారని తెలిపారు సరైన సామర్థ్యం లేని సంస్థలకు నెయ్యి టెండర్లు అప్పగించారని తెలిపారు సుమారు రూ. 250 కోట్ల రూపాయలతో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యి కొనుగోలు జరిగిందన్నారు. ఈ నెయ్యిని పరీక్షించిన చీణదీ జంతు కొవ్వు ఉందని నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. ఒక్క ఆవు కూడా లేకుండా, చుక్క నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యి తయారు చేశామని చెప్పడం అబద్ధమని, నెయ్యి తయారీలో వాడిన కొన్ని రసాయనాలు అత్యంత ప్రమాదకరమైనవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఈ కల్తీ నెయ్యితో సుమారు 20 కోట్ల లడ్డూలు తయారు చేయడం ద్వారా తిరుమల క్షేత్ర పవిత్రతకు తీవ్రమైన భంగం కలిగించారని పేర్కొన్నారు. కమిషన్ల కోసమే కొన్ని డైరీలను ఎంపిక చేశారని అన్నారు హైందవ సమాజాన్ని నాశనం చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. గత 5 సంవత్సరాలలో హిందూ దేవుళ్ళను హిందూ సమాజాన్ని హేళన చేశారని, వారంతా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని అన్నారు క్లీన్ చిట్ వచ్చిందని ప్రచారం చేయడం వాస్తవాలకు విరుద్ధమని ఆయన తెలిపారు నెయ్యి నాణ్యతపై తుది నిజాలు వెలుగులోకి రావాలంటే మైక్రో డీఎన్ఏ టెస్ట్ తప్పనిసరిగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కొంతమంది ఖాతాల్లోకి వెళ్లిన కోట్ల రూపాయల లావాదేవీలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని సిట్‌ను కోరారు బ్యాంక్ ఖాతాలలో కోట్ల రూపాయలు జమ కావడం వాస్తవమా కాదా బినామీల వెనుక అసలు పెద్దలు ఎవరో నిగ్గుతేల్చాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని, టిటిడి పవిత్రతను కాపాడేందుకు ఎలాంటి రాజీ ఉండదని టిటిడి చైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు ఈ సమావేశంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి, శ్రీమతి పనబాక లక్ష్మీ, శ్రీ నరేష్‌కుమార్, శ్రీ డాలర్ దివాకర్ రెడ్డి, శ్రీ దర్శన్ పాల్గొన్నారు

# ప్రజలను మోసం చేసినట్లు...శ్రీవారిని మోసం చేయడం మహాపాపం జగన్ రెడ్డి....

నీకు క్లీన్ చిట్ ఏ నివేదిక ఇచ్చింది జగన్?
నీ జీవితంలో ఒక్కసారి అయినా నిజం చెప్పవా జగన్ రెడ్డి?
నేషనల్ మీడియా, హిందూ సంఘాలు, నివేదికలు
మహాపాపం జరిగిందని చెబుతున్నాయి..
జగన్, వైసీపీ నేతలు, సాక్షి మీడియా అబద్దాలతో ప్రజల కళ్లు
కప్పాలని చూడడం దారుణం.
జగన్, వైసీపీ, సాక్షి దుష్ప్రచారాలపై
మరోసారి మండిపడ్డ ఎం.ఎస్.రాజు



అనంతపురం, **కదిలించే వార్త జనవరి 30 :** రాష్ట్ర ప్రజలను అబద్దాలతో మోసం చేసినట్లు...తిరుమల వెంకటేశ్వరస్వామివారిని కూడా మోసం చేయాలని జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు భూమన కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, జోగి రమేష్, పేర్ని నాని, రోజా ప్రయత్నాలు చేస్తున్నారని...ఇది మహాపాపం అని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు అన్నారు. శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంపై జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు, సాక్షి మీడియా కట్టు కథలతో, అబద్దాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తోందని.....ప్రజలు ఎవరూ వీళ్లను నమ్మే పరిస్థితుల్లో లేరని పేర్కొన్నారు. అనంతపురంలోని తమ నివాసంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ......

### శ్రీవారి లడ్డూల్లో హానికర రసాయనాలతో కల్తీకి పాల్పడ్డారు :

సీబీఐ సిట్ నివేదికలో శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని...ఆ నెయ్యిలో ఎక్కడా పాలు, వెన్నతో చేసిన నెయ్యి కనబడలేదని....ప్రమాదకరమైన రసాయనాలు, పామాయిల్ తో నెయ్యిలాంటి పదార్థాన్ని వాడారనే విస్తుపోయే వాస్తవాలను బయటపెట్టింది. కల్తీ నెయ్యితో 20కోట్ల లడ్డూలు చేశారని నివేదికలు స్పష్టంగా చెబుతున్నాయి. కానీ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు భూమన కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి అబద్దాలు, అసత్య ఆరోపణలు, ఎదురుదాడితో ప్రజల కళ్లు కప్పాలని ప్రయత్నాలు చేస్తున్నారు...ఇది చాలా దుర్మార్గం. తప్పు చేసిన వారే తప్పు చేయలేదని నిస్సిగ్గుగా చెబుతున్నారు. భూమన కరుణాకర్ రెడ్డి ఏకంగా మృత్యుంజయ హోమంతో తమ నాటకాలను రక్తికట్టించే ప్రయత్నాలు చేస్తున్నాడు. వీళ్లు ఎన్ని డ్రామాలు రక్తి కట్టించినా నివేదికల్లోని ప్రతి పేజీ...జగన్ రెడ్డి, సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, గత వైసీపీ ప్రభుత్వం వైపే వేళ్లు చూపిస్తున్నాయి.

### హిందువుల ఓట్ల కోసం జగన్ రెడ్డి నీచ రాజకీయాలు :

శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంతో హిందువుల మనోభావాలు, ఆచారాలు, టీటీడీ పవిత్రత, ప్రతిష్టలపై దుర్మార్గమైన దాడి చేసిన జగన్మోహన్ రెడ్డి....తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసం తాపత్రయపడుతున్నాడు. హిందువుల ఓట్లు కాపాడుకునేందుకు నోటికి ఎన్ని అబద్దాలు వస్తే అన్ని అబద్దాలు చెబుతున్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలను అబద్దాలతో నమ్మించినట్లుగా....ఇప్పుడు కూడా అదే విధంగా అబద్దాలనే ఆయుధంగా చేసుకుని జగన్మోహన్ రెడ్డి వాస్తవాలపై దాడికి దిగాడు. వివేకా హత్య, కోడికత్తి లాంటి డ్రామాలను అబద్దాలతో రక్తికట్టించి, ప్రజలను నమ్మించి, ప్రజలను వాస్తవాల నుండి పూర్తిగా ప్రక్కదారి పట్టించిన జగన్....నేడు అదేవిధంగా శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంలోనూ వ్యవహరిస్తున్నాడు. వైసీపీ 5ఏళ్ల పాలనలో కల్తీ మద్యంతో వ్యాపారం చేసి 30వేల మంది మహిళల తాళిబొట్లు తెంచి, లక్షలాదిమంది అమాయకుల ఆరోగ్యాలకు తూట్లు పెట్టి....అంతకుమించి అనే విధంగా శ్రీవారి లడ్డూలో వాడే నెయ్యిలోనూ కల్తీకి ఒడిగట్టి...శ్రీవారిని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులను, హిందువుల మనోభావాలను దెబ్బతీశాడు.

### జగన్ రెడ్డికి హిందూ మతంపై గౌరవం, అభిమానం లేవు :

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి హిందూమతంపై ఎలాంటి గౌరవం, అభిమానం, భక్తిభావం లేవు. వైసీపీ ఐదేళ్ల పాలనలో హిందూ దేవాలయాలపై దాడులు, రాములవారి విగ్రహాలపై దాడులు, అంతర్వేది రథం తగులబెట్టిన ఘటన, అమ్మవారి ఆలయంలో వెండి సింహాల దొంగతనం వంటి కీలకమైన అంశాల్లో ఒక్క విషయంపై కూడా జగన్ నోరెత్తలేదు..ప్రజలకు వాస్తవాలు చెప్పలేదు. వెంకటేశ్వరస్వామివారికి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒక్కసారి కూడా సాంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు సమర్పించలేదు. ఆంధ్రప్రదేశ్ లో శ్రీవారి పట్టువస్త్రాలు సమర్పించని ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ఒక్కరే నీచ చరిత్రను మూటకట్టుకున్నాడు. శ్రీవారిపై గౌరవం ఉంటే ఈ విధంగా లడ్డూలో కల్తీకి పాల్పడి, వందలకోట్లు దండుకునేవాడు కాదు. 2019కి ముందు ఉన్న నిబంధనలను జగన్ ఎందుకు సడలించాడు? 1లీటరు కూడా ఉత్పత్తి కెపాసిటీ లేని కంపెనీలకు నెయ్యి సరఫరా టెండర్లు ఎలా ఇచ్చారు? 2020 ఫిబ్రవరిలో జరిగిన బోర్డు సమావేశంలో తీర్మానం నంబర్ 351ని ఆధారంగా చేసుకుని నిబంధనలు సడలించి ఈ మహాపాపానికి జగన్ రెడ్డి ఒడికట్టినట్లు నివేదికలు చెబుతుంటే....నేడు ఏమీ తెలియని అమాయకుడిలా జగన్ మాట్లాడడం అత్యంత దుర్మార్గం.

### హిందువులకు, శ్రీవారికి జగన్, తన బ్యాచ్ క్షమాపణలు చెప్పాల్సిందే....:

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీవారి దేవాలయంలో మహాపాపాలు చేసిన జగన్మోహన్ రెడ్డి తక్షణమే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి. వైసీపీ పాలనలో పనిచేసిన టీటీడీ చైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, నేడు శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడుతున్న జోగి రమేష్, పేర్ని నాని, రోజా లాంటి వారు కూడా రాష్ట్ర ప్రజలకు, హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. వైసీపీ 5ఏళ్ల పాలనలో జగన్ మరియు వైసీపీ నేతలు టీటీడీని ఒక ఆదాయ వనరుగా చేసుకుని అపచారాలు చేశారు. రోజుకు వందల సంఖ్యలో దర్శనాలు చేయించి రోజా, ఇతర వైసీపీ నేతలు తమ జేబులు నింపుకున్నారు. వీళ్లను ఆ భగవంతుడు క్షమించడు. ఇప్పటికైనా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.

# ప్రతి మున్సిపాలిటీలో ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించాలి

- : పన్నుల వసూలు సక్రమంగా చేపట్టాలి
- : కమిషనర్లు పనితీరు మెరుగు పరుచుకోవాలి
- : మున్సిపాలిటీలలో అభివృద్ధిపై మేధోమధనం జరగాలి
- : అనంతపురంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రాంతీయ సమీక్షా సమావేశం





- : వర్చువల్ విధానంలో పాల్గొన్న రాష్ట్ర మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్..

: సమావేశంలో పాల్గొన్న కమిషనర్ & డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సి&డిఎంఏ) సంపత్ కుమార్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ (ఈ.ఎన్.సి) ప్రభాకర్ రావు, తదితరులు..

అనంతపురం, నగర పాలక సంస్థ, **కదిలించే వార్త జనవరి 30 :** అనంతపురం నగరంలోని జెఎన్టీయు రోడ్డులో ఉన్న ఆర్యభట్ట ఆడిటోరియం (డా.ఏపిజె.అబ్దుల్ కలాం న్యూ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్)లో శుక్రవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్ హాజరుకాగా, సమావేశంలో కమిషనర్ & డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సి&డిఎంఏ) సంపత్ కుమార్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ (ఈ.ఎన్.సి) ప్రభాకర్ రావు, ఎంఎస్పిటిబి జెడి అనురాధ, ఆర్డీఎంఏ రవీంద్రబాబు, అన్నాక్యాంటీన్ సిఈఓ వంశీధర్, ఏపి టిడ్కో ఎండి సునీల్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ప్రతి మున్సిపాలిటీలలో ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించాలన్నారు. ప్రతి పౌరుడు ఆశించే ప్రాథమిక వసతులు, కనీస సౌకర్యాలు, తాగటానికి తాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్), మురుగు నీటి పారుదల వ్యవస్థ, వర్షపు నీటి కాలువలు, మెరుగైన రోడ్లు మరియు వీధి దీపాలు ఏర్పాటు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలన్నారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రజల నుంచి పన్నులు సక్రమంగా వసూలు చేయడం అవసరమని, అది రాజకీయంగా కొంత ఇబ్బంది అయినా అభివృద్ధికి ముఖ్యమని పేర్కొన్నారు. కమిషనర్లు బాధ్యత తీసుకోవాలని, పన్నులు వసూలు చేయాలన్నారు. అమృత్ (ూవీ=ఖు) వంటి పథకాల ద్వారా రాబోయే రెండేళ్లలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని, దాంతో 99 శాతం తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. డ్రైన్స్ అన్ని పూర్తి చేయాలంటే 29 వేల కోట్ల రూపాయలు కావాలని, ఫేజ్ 1, 2, 3 దశల్లో పనులు పెట్టారని, అవసరమైన ప్రాంతాల్లో 100 శాతం రెండేళ్లలో డ్రైన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్లు, వీధి లైట్లు ఏర్పాటుకు జనరల్ ఫండ్ లో ప్రణాళిక రూపొందించాలన్నారు. జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కచ్చా డ్రైనేజీలను శాశ్వత డ్రైనేజీలుగా మార్చేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పరిశుభ్రత విషయమై గతంలో





గుర్తించిన 20,000 బ్లాక్ స్పాట్స్ (చెత్త పేరుకుపోయిన ప్రాంతాలు) ను గ్రీన్ స్పాట్స్ గా మార్చడంపై దృష్టి పెట్టామన్నారు. రోడ్ల శుభ్రత కోసం ఆధునిక మెకనైజ్డ్ స్వీపింగ్ మెషీన్లను వాడాలని సూచించారు. మున్సిపల్ అధికారులు తమ పరిధిలోని ప్రాంతాల్లో చెత్త నిర్వహణ మరియు డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించాలన్నారు. ఎల్.ఆర్.ఎస్, బి.ఆర్.ఎస్ చాలా ముఖ్యం.. వీటిపై మున్సిపాలిటీలు దృష్టి సారించాలని, కమిషనర్లు వారి పరిధిలో వచ్చే గ్రీవెన్స్ ను పరిష్కరించాలన్నారు. అనంతరం సిడిఎంఏ వెబ్సైట్ ను మంత్రి వర్చువల్ గా ప్రారంభించారు. వర్చువల్ విధానం ద్వారా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కమిషనర్లు వారి పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవడానికి మరింత మెరుగ్గా పనిచేయాలన్నారు. మనం అందరూ టీం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లాగా బాగా పని చేయాలని, నిధుల ఖర్చులో జవాబుదారీతనం ఉండాలన్నారు. ఆయా మున్సిపాలిటీలకు కార్యాచరణ ప్రణాళిక ఉండాలన్నారు. మీ అందరికీ అవసరమైన మార్గదర్శకత్వం ఇస్తామని, క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సింది మీరేనని, ప్రతి ఒక్కరూ ప్రణాళికా బద్ధంగా పని చేయాలని సూచించారు. ప్రజా సానుకూల అవగాహనలో సమస్యలను అధిగమించి మరింత పురోగతి తీసుకురావాలన్నారు. టిడ్కో హౌసింగ్ పరిధిలో 1.80 లక్షల ఇల్లు జూన్ నాటికి పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలో గ్రీనరీ పెంచాలని, అర్బన్ ప్రాంతాల్లో పార్కులు పెంచాలని, అవెన్యూ ప్లాంటేషన్ చేయాలని, పచ్చదనం మరింత ఎక్కువగా పెంచాలన్నారు. సమావేశంలో కమిషనర్ & డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రీజియన్లలో ప్రాంతీయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, మొదటిగా అనంతపురం రీజియన్‌లో ప్రాంతీయ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్), ద్రవ వ్యర్థాల నిర్వహణ (క్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్), టిడ్కో హౌసింగ్, టౌన్ ప్లానింగ్, ఆస్తి పన్ను సంబంధిత అంశాలు, స్వచ్ఛ సర్వేక్షన్, స్వచ్ఛ భారత్ మిషన్, అమృత్ పథకం, అన్న క్యాంటీన్లు, తదితర అంశాలపై పూర్తి స్థాయిలో చర్చ నిర్వహించామన్నారు. మున్సిపాలిటీలలో అభివృద్ధిపై మేధోమధనం జరగాలన్నారు. కమిషనర్లు వారి లోపాలను గుర్తించాలని, వాటిని సరి చేసుకుని, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలు వేగంగా చేపట్టి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యాక్టివిటీలో అన్నింటిలో వెనుకబడి ఉన్నామని, పనితీరు బాగుండాలంటే రాయలసీమకు సంబంధించిన మొత్తం జోన్ 42 యు.ఎల్.బిలలో 25 బాగా పనిచేయలేదని, పనితీరు మెరుగుపరచుకోవాలన్నారు. ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ లో మీ పనితీరును మళ్లీ పరిశీలన చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ విషయంలో సీఎం చాలా సీరియస్ గా ఉన్నారని, ప్లాస్టిక్ ను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, దీనిపై అవగాహన కల్పించాలన్నారు. అభివృద్ధి పనులు, కార్యక్రమాల్లో పురోగతి చూపించకపోవడం తగదని, లోపాలను సరిదిద్దుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ లు ఏఏ విభాగంలో వెనకబడి ఉన్నామో చూసుకుని వాటిని మెరుగు పరచాలన్నారు. పోటీతత్వాన్ని పెంచుకుని మున్సిపాలిటీలను అభివృద్ధి చేయాలని, సమస్యలను అధిగమించాలన్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణకు సంబంధించి చివరి 10 మున్సిపాలిటీలు పురోగతి మరింత మెరుగు పడాలన్నారు. ఆయా మున్సిపాలిటీలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి స్థాయిలో నెరవేరేలా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ (ఈ.ఎన్.సి) ప్రభాకర్ రావు, ఎంఎస్పిటిబి జెడి అనురాధ, ఆర్డీఎంఏ రవీంద్రబాబు, అన్నాక్యాంటీన్ సిఈఓ వంశీధర్, ఏపి టిడ్కో ఎండి సునీల్ కుమార్ రెడ్డి, తదితరులు వారి శాఖ పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల గురించి వివరించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, రాయలసీమ రీజియన్ మున్సిపల్ కమిషనర్లు, ఆయా విభాగాల అధిపతులు పాల్గొన్నారు.



APPSC నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలో ర్యాంక్ సాధించి

# ఎక్సైజ్ సబ్ ఇన్ స్పెక్టర్ గా పృథ్విరాజ్

- తల్లి కోరిక అవ్వాలని.
- ప్రభుత్వం హాస్పిటల్ లో హెడ్ నర్స్ గా తల్లి

సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న పృథ్వి



అనంతపురం,**కదిలించే వార్త జనవరి 30 :** అనంతపురం నగరంలో హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన పృథ్వి రాజ్ ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలో ర్యాంక్ సాధించి ఎక్సైజ్ సబ్ ఇన్ స్పెక్టర్ గా ఎంపిక అయ్యాడు. చిన్నప్పుడే తండ్రి దూరం అయినా అమ్మ హేమలత గారు ఉన్నత విలువలతో పెంచారు.. పృథ్వి సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని వదిలి సివిల్స్ పరీక్షకు సన్నద్ధం అవుతున్నాడు . సాధించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారు అమ్మగారు ప్రస్తుతం ప్రభుత్వం హాస్పిటల్ లో హెడ్ నర్స్ గా పని చేస్తున్నారు.

## మహాత్మా గాంధీజీ సిద్ధాంతాలు

# దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శం

గాంధీజీ వర్ధంతి కార్యక్రమంలో అర్బన్ టీడీపీ నేతలు

ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నాయకులు

టవర్ క్లాక్ వద్ద ఉన్న జాతిపిత విగ్రహానికి ఘనంగా నివాళులు




అనంతపురం, **కదిలించే వార్త జనవరి 30 :** మహాత్మా గాంధీజీ సిద్ధాంతాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శమని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు గాంధీజీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. టవర్ క్లాక్ వద్ద ఉన్న జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింస అంటూ 40కోట్ల మంది భారతీయుల్ని సమైక్యంగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనేలా చేశారన్నారు. ఆయుధాలు లేకుండా బలమైన బ్రిటీష్ సామ్రాజ్యాన్ని దేశం నుంచి పంపించారన్నారు. ఆయన నడచిన మార్గం నేటికీ ఆదర్శమన్నారు. నేటి తరం యువత గాంధీజీ ఆశయాల గురించి తెలుసుకోవాలని.. ఆయన మార్గంలోనే నడవాలని వారు సూచించారు. గాంధీజీ సిద్ధాంతాల గురించి ప్రపంచంలోని చాలా దేశాల వారు ఆదర్శంగా భావిస్తున్నారని టీడీపీ నేతలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇల్లా పల్లవి, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, టిడిపి నాయకులు కృష్ణం రఘు, తాళ్ళ మధు, వెన్నపూస, కాయగూరల శ్రీధర్, పొట్టూరి కేశవ నాయుడు, గోపాల్ గౌడ్, సంగా తేజస్విని, రాము, దాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రఘువీరారెడ్డి కి గాంధేయవాది జాతీయ పురస్కారం

## 2026 అందించిన అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్





అనంతపురం, **కదిలించే వార్త జనవరి 30 :** అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షత న ఉదయ్ కుమార్ మిత్ర బృందం ప్రజా సంఘాలు జాతిపిత మహాత్మాగాంధీ పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు గాంధేయవాదాన్ని దేశవ్యాప్తంగా ఆచరణాత్మక రూపంలో నిర్మాణం కోసం నీలకంఠాపురం నుండి హిందూపురం జాతిపిత మహాత్మాగాంధీ వృత్తం వరకు రఘువీరా రెడ్డి పాదయాత్ర చేశారు ఈ పాదయాత్ర ముగింపు సందర్భంగాఅఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ రఘువీరా రెడ్డి ని ప్రశంసిస్తూ గాంధేయవాద పాదయాత్ర మరియు గాంధేయవాదాన్ని దేశ వ్యాప్తంగా ప్రచారం చేస్తూ మత సామరస్యాన్ని పరమత సహనాన్ని సోదర భావాన్ని వసుధైక కుటుంబ నిర్మాణాన్ని నిర్మాణం చేసే ప్రయత్నం హర్షించదగిందని దేశ వ్యాప్తంగా మతోన్మాద శక్తులను కూకటి వేళ్ళ తో పెకలించి దేశాన్ని మతోన్మాద కులోన్మాద దుష్ట శక్తుల నుండి రక్షించే బాధ్యత మనపైన ఉందని కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ యాత్ర విజయవంతం అయ్యిందని దేశవ్యాప్తంగా ఇలాంటి యాత్ర లు అవసరం అని ఉమర్ ఫారూఖ్ ఖాన్ ప్రసంగించారు అనంతరం రఘువీరారెడ్డి కి గాంధేయవాది జాతీయ పురస్కారం2026 తో ఉమర్ ఫారూఖ్ ఖాన్ సత్కరించారు ఈ కార్యక్రమంలో నల్లపురెడ్డిమాజీ ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ బాబా ఫక్రుద్దీన్ (గుండుభాయ్) .దళిత హక్కుల పరిరక్షణ సమితి నాయకులు హనుమంతు. ఎస్సీ నాయకులు రామ్మూర్తి. బహుజన నాయకులు న్యాయవాది శివరామక్రిష్ణ.కాంగ్రెస్ నాయకులు శ్రీధర్. రవూఫ్. జమీల్.వైఎస్సార్ నాయకులు వేణు గోపాల్ రెడ్డి. బాలాజీ మనోహర్. అమానుల్లా.రహమత్ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తెప్పపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి కటాక్షం



తిరుపతి **కదిలించే వార్త జనవరి 30 :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాల్లో భాగంగా 5వ రోజు శుక్రవారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ గోవిందరాజస్వామివారు తెప్పలపై విహరించి భక్తులను కటాక్షించారు. ఇందులో భాగంగా ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ గోవిందరాజస్వామివారు తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. తెప్పలను అధిరోహించిన స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో మొత్తం ఏడు చుట్లు తిరిగి భక్తులకు అభయమిచ్చారు కాగా శుక్రవారం శ్రీ గోవిందరాజస్వామివారు శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో కలిసి తెప్పపై ఏడు చుట్లు చుట్టి భక్తులకు కనువిందు చేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో శ్రీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ శ్రీ చిరంజీవి, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## తగరకుంట గ్రామంలో

# పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహణ




శ్రీ సత్యసాయి జిల్లా,**కదిలించే వార్త జనవరి 30 :** శ్రీ సత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం తగరకుంట గ్రామంలోలి పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిశ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్లిశ్రీ ా. శ్యామ్ ప్రసాద్ లిజిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ధర్మవరం ఆర్డీవో శ్రీ మహేష్ అలకతూర్ ఇన్రా శ్రీ హేమంత్ కుమార్ గారు లిలికనగానపల్లి తహసీల్దార్ శ్రీ ప్రసాద్, ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పౌర హక్కుల దినోత్సవం ద్వారా ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందనిలి తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ మరియు ఇన్రా గార్లు మాట్లాడుతూ, పౌర హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని, హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు ప్రజలు భయపడకుండా పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు. ధర్మవరం ఆర్డీవో గారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణపై వివరించారు. ప్రభుత్వ సేవలు పారదర్శకంగా ప్రజలకు అందేలా రెవెన్యూ పరిపాలన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పౌర హక్కులపై అవగాహన కలిగించే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా లిపౌర హక్కులపై అవగాహన పెంపొందించి, సమానత్వం మరియు న్యాయంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలనే సందేశంలి ప్రజలకు అందించారు. కార్యక్రమం చివరలో హై స్కూల్ విద్యార్థులు అవంతిక, సింధు, అమృత, వైష్ణవి నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది.

# పివికెకె డిప్లొమా కళాశాలలో ఘనంగా ప్రారంభమైన "స్వాధ్యాయ 2026"

అనంతపురం, విద్య,**కదిలించే వార్త జనవరి 30 :** అనంతపురం నగరంలోని రుద్రంపేట వద్ద గల పివికెకె డిప్లొమా కళాశాలలో గురువారం "స్వాధ్యాయ-2026" పేరిట రెండు రోజుల జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం జిల్లా ఆర్. డి . టి మహిళా సాధికారిక డైరెక్టర్ శ్రీమతి విశాల ఫెర్రర్ గారు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 179 నమూనాలని తయారు చేయడం మామూలు విషయం కాదు మీకున్న జ్ఞానాన్ని బయటకు పెట్టడానికి ఇది ఒక మంచి అవకాశం, విద్యార్థులు పుస్తకంలో బట్టి పట్టి చదవడమే కాకుండా పుస్తకాల్లోనే పరిజ్ఞానాన్ని బయటకు తీయడానికి ఆలోచన




విధానాన్ని పెంపొందించడానికి సహాయం చేస్తుంది విద్యార్థులలో సైన్సు పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, అన్వేషణా దృక్పథం పెరిగేందుకు ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో దోహదపడతాయని




పేర్కొన్నారు. శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా ×× పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకొని భవిష్యత్తులో ప్రజల అవసరాలకు తగ్గట్టు శాస్త్ర సాంకేతికతను కొత్త పుంతలు తొక్కించాలని ఆకాంక్షించారు, "స్వాధ్యాయ" అంటే స్వయంగా అధ్యయనం చేసుకోవడం, ఇది విద్యార్థుల ప్రదర్శించిన ప్రాజెక్టు అద్భుతంగా ఉన్నాయని, డిప్లొమా విద్యతో వారు భవిష్యత్తులో మరింత విజయవంతంగా ఉంటారని చెప్పారు. పివికెకె డిప్లొమా కళాశాల పిన్సిపాల్ డా.జి.యన్. యస్ వైభవ్ గారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం స్వాధ్యాయ కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామన్నారు. "ఈ సంవత్సరం 179 నమూనాలు ప్రదర్శనకు వచ్చాయి. వీటిని 4500 మందికి పైగా వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు సందర్శించేందుకు వచ్చారు అని తెలియజేశారు.

**"స్వాధ్యాయ 2026" ముఖ్య నమూనాలు:**



బేస్ ఐ సోలేటేడ్ సిస్టమ్, నివాస నిర్మాణం యొక్క ఎక్స్-రే, ఏఐస్మార్ట్ గవర్నమెంట్ హాస్పిటల్, స్మార్ట్ స్టేషనరీ, విత్తనం విత్తే రోబోట్, కార్బన్ శుద్దీకరణ,బ్లూటూత్ ఆప్రేటర్ గ్రాస్ కట్టర్, ఆల్కహాల్ డిటెక్షన్ సిస్టమ్ మరియు ఇంజిన్ లాక్ జీఎస్ఎం జిపిఎస్ మాడ్యూల్, ఆటోమేటిక్ వైస్ కంట్రోల్ వీల్ చైర్, మెకానికల్ హామర్, ఈ నమూనాలు సందర్శకులను అబ్బురపరుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో అకడెమిక్ డీన్ డా. వై. సంతోష్ కుమార్ రెడ్డి, పివికెకె ఐటీ కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రమేష్ బాబు, ఎస్ బి ఎల్ జె, కళాశాల ప్రిన్సిపాల్ డా. యం సుబ్బారావు, పివికెకె డిప్లొమా విభాగాధిపతులు మరియు అధ్యాపక బృందం కూడా పాల్గొన్నారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. అలాగే, బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ప్రకటించారు.

# మహాత్ముడి స్ఫూర్తితో వైఎస్ జగన్ ఐదేళ్ల పాలన

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం

గాంధీజీ ఆశయ సాధన కోసం ముందుకెళ్దాం

ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరు తొలగించడం దుర్మార్గం

గాంధీజీ 78వ వర్ధంతిలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత




అనంతపురం, **కదిలించే వార్త జనవరి 30 :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జాతిపిత మహాత్మాగాంధీ చూపిన బాటలో.. ఆయన ఆశయ సాధన కోసం అందరూ కలిసికట్టుగా ముందుకెళ్దామని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో గాంధీజీ 78వ వర్ధంతి సందర్భంగా శింగనమల సమన్వయకర్త శైలజానాథ్, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పి చైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ వసీం, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ శాంతి, సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని మన దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. గాంధీజీ స్ఫూర్తితో ఆ రోజు దేశమంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమంలో భాగస్వాములయ్యారన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక గాంధీజీ ఏనాడూ పదవులను ఆశించలేదని చెప్పారు. ఈ రోజు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం గాంధీ పేరును కూడా చరిత్ర నుంచి తీసేయాలని చూడడం దుర్మార్గమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాని మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ గానీ ఆర్గనైజేషన్లు గానీ ఆనాడు చొరవ చూపలేదన్నారు. కానీ చరిత్రను మాత్రం వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరు తొలగించడం దుర్మార్గమని..ఇది తల్లిపాలు తాగి రొమ్ముగుద్దినట్టేనని అన్నారు. గాంధీజీ నేటి తరానికే కాదు భవిష్యత్ తరాలకు కూడా మార్గదర్శకులన్నారు. మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. సచివాలయ వ్యవస్థను తెచ్చి ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించామని గుర్తు చేశారు. జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టడానికి తన జీవితాన్ని అర్పించిన మహాత్మా గాంధీ ఈ దేశ పురోగమనానికి ఎప్పుడూ ఓ దిక్సూచిగా నిలుస్తారని కొనియాడారు.

## కొత్తచెరువు మండలం లో గల 1251002 చౌకదుకాణం ను ఆకస్మికంగా తనిఖీ చేసినా సంయుక్త కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్





శ్రీ సత్య సాయి జిల్లా, **కదిలించే వార్త జనవరి 30 :** శ్రీ సత్య సాయి జిల్లా సంయుక్త కలెక్టర్ కొత్తచెరువు మండలం లో గల 1251002 చౌకదుకాణం ను ఆకస్మికంగా తనిఖీ చేసారు, 65 సం!! వయసు గల ఇద్దరు కార్డుదారులకు డోర్ డెలివరీ ద్వారా బియ్యం పంపిణి చెయ్యడం జరిగింది, అలాగే పంపిణి ఎలా జరుగుతోందో స్వయంగా పరిశీలించారు, అనంతరం బుక్కపట్నం లో గల ఎం ఎల్ ఎస్ పాయింట్ ని తనిఖీ చేసారు, స్టాక్ మూమెంట్ మరియు డిస్పాచ్ వివరాలను ఎం.ఎల్.ఎస్ పాయింట్ ఇంచార్జి ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమమ్ లో డి ఎస్ ఓ వంశీ కృష్ణ రెడ్డి, డిఎం పౌర సరఫరా రాజు,తహశీల్దార్ బాలాంజినేయులు, నరసింహులు, సీ ఎస్ డిటి షబ్నామ్ పాల్గొన్నారు

## రహదారి భద్రత మహోత్సవాలు 2026



పెనుగొండ పట్టణం,**కదిలించే వార్త జనవరి 30 :** మాసోత్సవాలలో ముగింపు భాగంగా ఈరోజు మన పెనుగొండ పట్టణంలో పోలీస్ శాఖ మరియు రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో రహదారి భద్రత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం అయినది. కార్యక్రమంలో మన బిసి వెల్ఫేర్, ఈడబ్ల్యూఎస్ చేనేత మరియు టెక్స్‌టైల్ శాఖమాత్యులు శ్రీమతి సవిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ శ్రీ ఏ శ్యాంప్రసాద్ ఐఏఎస్ అలాగే జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ పాల్గొన్నారు. మొదటగా స్కూలు విద్యార్థులతోటి ప్లే కార్డులు పట్టుకుని ఆర్ డి ఓ ఆఫీస్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ లాగా నడుచుకుంటా వెళ్లి అక్కడ సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మన జిల్లాలో ఇప్పటివరకు సుమారు 550 వరకు ప్రమాదాలు జరిగాయని అందులో సుమారు 250 వరకు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని చాలా మంది వికలాంగులు అవడం జరిగిందని తెలిపారు. ఇప్పటిదాకా రహదారి సూచనలను మరియు భద్రతను తెలియజేస్తూ కార్యక్రమాలు నిర్వహించాం. తదుపరి వాహనాల తనిఖీ నిర్వహించి ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘిస్తారో వారి పైన కఠిన చర్యలు గైకొంటామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ శ్రీ ఏ శ్యామ్ శ్యాంప్రసాద్ ఐఏఎస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రహదారి భద్రతలో భాగస్వాములై ప్రమాదాలు అరికట్టాలని జాగ్రత్తగా వాహనాలు నడపాలని తెలియజేశారు.



### ముఖ్య అతిథి

మంత్రివర్యులు శ్రీమతి ఎస్ సవిత మాట్లాడుతూ రహదారి మీద వాహనాన్ని నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ను ధరించాలని, అలాగే కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాన్ని నడపరాదని,సెల్ఫోన్ మాట్లాడుతూ కూడా వాహనాన్ని నడపరాదని ఒక ప్రమాదం ఒక కుటుంబాన్ని ఇబ్బందులు పాలు చేస్తుందని తెలియజేశారు. అలాగే రహదారి సూచనలు పాటించి ప్రమాదాల నివారించాలని అందరికీ పిలుపునిచ్చారు. చివరగా అందరి చేత రహదారి భద్రత మీద ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ముగించారు.

## పెనుగొండ ఆర్డీఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ ఐ ఏ ఎస్ .



పెనుగొండ, **కదిలించే వార్త జనవరి 30 :** ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డు రూమ్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పాత రికార్డులను భద్రపరచడమే కాకుండా, కార్యాలయ ప్రాంగణాన్ని మరియు రికార్డు గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పారదర్శకతను పెంచేందుకు ప్రతి ఫైల్‌ను తప్పనిసరిగా 'ఈ-ఆఫీస్' ద్వారానే పంపాలని సిబ్బందిని ఆదేశించారు. ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేసి, సిబ్బందికి సమయపాలన పాటించాలని ఆదేశించారు.

## ముగ్గుల పోటీలను పరిశీలించిన

# ధర్మతేజ, ఆలయ కమిటీ సభ్యులు

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సూపర్ సిక్స్ పథకాల ముగ్గు,

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని చేపట్టిన అభివృద్ధి పథకాల ముగ్గు





కళ్యాణదుర్గం నియోజకవర్గం, **కదిలించే వార్త జనవరి 30 :** శ్రీశ్రీశ్రీ పట్టాభి రామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ వారు కోట వీధిలోని తేరు వద్ద నుంచి రహదారి వెంట మహిళల చేత ముగ్గుల పోటీలను నిర్వహించారు..ముగ్గులను ఆలయ కమిటీ సభ్యులతో కలసి టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ పరిశీలించారు..ముగ్గులను మహిళలు చాలా ప్రత్యేకంగా వెయడమే కాకుండా సంప్రదాయబద్దంగా, గ్రామీణ ప్రాంతాలలో రైతులు పండించే పంటల దగ్గర నుంచి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో వేసిన ముగ్గులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి కళ్యాణదుర్గంలో డీఎస్సీ కోచింగ్, మహిళలకు ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్, తిమ్మసముద్రం ఏపీఐఐసీ భూముల్లో ఏర్పాటు కానున్న ఎయిర్ టాక్సీ, బీటీపీ ప్రాజెక్ట్ పనులు, జాబ్ మేళా, కేపీఎల్ ఇలా అభివృద్ధి పనులతో కూడిన ముగ్గులను వేసి ఔరా అనిపించారు..

## పట్టాభి రాముడికి ప్రత్యేక లడ్డు చేయించిన ఎమ్మెల్యే అమిలినేని





కళ్యాణదుర్గం, **కదిలించే వార్త జనవరి 30 :** కళ్యాణదుర్గం పట్టణం కోటలో వెలసిన శ్రీ పట్టాభి సీతారాముల బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వామి వారికి ప్రసాదం కోసం ప్రత్యేకంగా 120 కిలోల లడ్డును తయారు చేయించారు..

# రేపటి ఎమ్మెల్యే అమిలినేని షెడ్యూల్



కళ్యాణదుర్గం, **కదిలించే వార్త జనవరి 30 :** రేపటి రోజు అనగా 31.01.2026న ఉదయం 07.00 గంటలకు కంబదూరు మండలం ములకనూరు గ్రామంలో ఎన్టీఆర్ భద్రతా భరోసా పింఛన్లు పంపిణీ, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు, కమ్యూనిటీ భవనం ప్రారంభించనున్న ఎమ్మెల్యే అమిలినేని..అనంతరం ఉదయం 09.00 గంటలకు కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీశ్రీశ్రీ పట్టాభి రామస్వామికి పట్టువస్త్రాలు సమర్పించనున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు..ఉదయం 11.00 గంటలకు టీ సర్కిల్లో రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు..మధ్యాహ్నం 03.00 గంటలకు శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించనున్న ఎమ్మెల్యే అమిలినేని

## చిన్నారి మహితను ఆశీర్వదించిన ధర్మతేజ





కళ్యాణదుర్గం నియోజకవర్గం, **కదిలించే వార్త జనవరి 30 :** అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి గ్రామానికి చెందిన పుల్లగూర మధు ఆహ్వానం మేరకు ఆయన కుమార్తె మహిత ఓనీల ఫంక్షన్ కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన టీడీపీ నాయకులు దేవినేని ధర్మతేజ, టీడీపీ నాయకులు

# టీడీపీ కార్యకర్తకు నివాళి అర్పించిన ధర్మతేజ




కళ్యాణదుర్గం నియోజకవర్గం,**కదిలించే వార్త జనవరి 30:** అనంతపురం జిల్లా పీటీఆర్ పల్లికి చెందిన పొలురు రామాంజనేయులు అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ, టీడీపీ నాయకులు. అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించి ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు..

# ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రేపటి కార్యక్రమ వివరాలు



అనంతపురం, కదిలించే వార్త, జనవరి 30 : 1) ఉదయం 7గంటలకు 49వ డివిజన్ ఇంద్ర నగర్ లోని శోభ జనరల్ స్టోర్ దగ్గర లబ్ధిదారులకు ఫించన్లను పంపిణీ చేయనున్నారు. 2) ఉదయం 7.30 గంటలకు 29వ డివిజన్ ఎస్ వి డిగ్రీ కాలేజ్ వద్ద లబ్ధిదారులకు ఫించన్లను పంపిణీ చేయనున్నారు. 3) ఉదయం 08.30 గంటలకు ఆర్డిటి స్టేడియం నందు జరగనున్న అనంత సెలబ్రిటీ క్రికెట్ లీగ్ మ్యాచ్ నందు పాల్గొననున్నారు. 4) ఉదయం 10.30 సప్తగిరి సర్కిల్ లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నార 5) ఉదయం 11.00 గంటలకు అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) కార్యక్రమానికి హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నారు. కావున ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తమ విలువైన సమయాన్ని కేటాయించి ఈ కార్యక్రమాలకు హాజరు కావలసిందిగా కోరుతున్నాము.

# మహాత్మా గాంధీ సందేశ్ యాత్రకు సంఘీభావం తెలిపిన వేలూరు శ్రీనివాస్ రెడ్డి




పులివెందుల రురల్ **కదిలించే వార్త జనవరి 30:** మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఎన్ రఘువీరారెడ్డి చేపట్టిన మహాత్మా గాంధీ సందేశ్ పాదయాత్రకు పీసీసీ డెలిగేట్ వేలూరుశ్రీనివాస్ రెడ్డి సంఘీభావం ప్రకటించారు.శుక్రవారం ఆయన హిందూపురం వద్ద కొనసాగుతున్న మహాత్మా గాంధీ సందేశ్ యాత్రలో డాక్టర్ రఘువీరా రెడ్డిని శాలువాతో సత్కరించారు. భగవంతుడి ఆశీస్సులతో ఈ సందేశ్ యాత్ర విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు. సిడబ్ల్యూసి మెంబర్ గిడుగు రుద్రరాజు శాలువాతో సత్కరించి ప్రస్తుత పులివెందుల రాజకీయాల మీదచర్చించారు

# సాక్షిమాత,కాశి విశాలాక్షి- శ్రీ రామలింగ చౌడేశ్వరి కి విశేష పూజలు



పులివెందుల **కదిలించే వార్త జనవరి 30:** పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన సాక్షిమాత,కాశి విశాలాక్షి అయిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.పవిత్రమైన మాఘమాసము , 2వ శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ప్రత్యేకించి ఆలయున రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు... ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతి శుక్ర,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి.అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు..06-02-2026 మాఘ మాస మూడవ శుక్రవారము సందర్భముగా సాయంత్రము 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో అమ్మవారి పల్లకి సేవ ఉన్నది. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయడమైనది..కావున అందరూ అమ్మవారి సేవలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందగలరని కోరుచున్నాము.

# దోమల నియంత్రణ - మనందరి భాద్యత

## సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య



పులివెందుల **కదిలించే వార్త జనవరి 30:** పులివెందుల అర్బన్ పరిధిలోని రోటరీపురం లో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే విస్తృతంగా నిర్వహించి దోమకాటు వలన వచ్చు వ్యాదుల గురించి అవగాహనా కల్పించడమైనది.సర్వే సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించి, కుటుంబ సభ్యుల్లో ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నారా అనే విషయాన్ని విచారించి, మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటి ప్రాంగణాలు, నీటి ట్యాంకులు, కుండీలు, డ్రములు వంటి చోట్ల నిల్వ నీటిలో దోమల లార్వా ఉన్నాయా లేదా అన్నది పరిశీలించి, లార్వా నిర్మూలన కొరకు అబేట్ పిచికారీ చేయడమైనది. ఈ కార్యక్రమములో సిద్దయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వృద్ధి అధికంగా ఉంటుంది. అందువల్ల ప్రజలు తమ ఇళ్లలో నిల్వ నీటిని తరచుగా ఖాళీ చేయాలి, నీటి ట్యాంకులకు మూతలు పెట్టాలి, దోమల నుండి రక్షణ కోసం దోమతెరాలు వాడాలి అని సూచించారు. అలాగే, జ్వరం వచ్చినప్పుడు తక్షణం ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలకు సిద్దయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, సావిత్రి, ఆశా కార్యకర్తలు మేరీ పద్మజ, ఇందిరాదేవి పాల్గొన్నారు.

# క్యాలెండర్- డైరీ ఆవిష్కరించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి




పులివెందుల కదిలించే వార్త జనవరి 30 పులివెందుల పట్టణ పరిధిలోని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి నివాసం వద్ద శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రణీత్ కుమార్ ఎంపీ అవినాష్ రెడ్డి ని మనోహర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా నూతన సంవత్సర క్యాలెండర్ మరియు జగన్ 2.0 డైరీలను ఎంపీ అవినాష్ రెడ్డి వైయస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈకార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, వైఎస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని, డీఈఓ

ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తరగతి గది నిర్మాణం
ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని
ఎన్నికల ముందు అభివృద్ధి చేసుకుందాం
అని చెప్పా నేడు చేసి చూపుతున్నాం
ప్రభుత్వ బడుల్లో చదివించి బాల,
బాలికల భవిష్యత్తుకు బాటలు వేద్దాం
పాఠశాల నిర్మాణం కోసం స్థలం పరిశీలించిన
ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు, అధికారులు..
పాఠశాల కోసం గోపాలప్ప అనే రైతు భూమి ఇవ్వడం గొప్ప
గత ఐదేళ్లు అక్రమ సంపాదనకే సమయం సరిపోయింది..
మీరు వారిని ఎందుకు నిలదీయలేదు..
లక్షంపల్లి నుంచి శెట్టూరు వరకు రోడ్డు ఎస్టిమేషన్స్ పంపాం
బీటీపీ కాలువలు ఒక్కటే కాదు పక్కనే
ఉన్న పేరూరు ప్రాజెక్ట్ కూడా వైసీపీ ప్రభుత్వం ఆపేసింది
ప్రభుత్వం బీటీపీ కాలువ పనులు పూర్తికి ఇప్పటికే ప్రకటించింది..
మన దగ్గరలో రెండు రిజర్వాయర్లు
ఏర్పాటు చేయించి నీటి సమస్య తీరుస్తాం..
నియోజకవర్గాన్ని మొత్తం తోడుగా ఉండి అభివృద్ధి చేస్తా
నీటి సమస్య తీరేవరకు ట్యాంకర్లు ఏర్పాటు చేస్తాం
పాఠశాల స్థలం కోసం 5 లక్షల రూపాయలు స్వంత నిధులు
అందించిన ఎమ్మెల్యే అమిలినేని
ఒక్క మెసేజ్ చేసినా వెంటనే స్పందించే నాయకుడు,
విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
సీబిఐ సిట్ తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి వాడారు అంటే, వైసీపీ
నాయకులు మాత్రం చంద్రబాబు
అపద్దాలు చెబుతారు అంటున్నారు
అనంతపురం జిల్లా త్వరలో సస్యశ్యామలం కాబోతోంది
125 రోడ్లకు ఎస్టిమేషన్స్ పంపితే చాలా వరకు రోడ్లు మంజూరు
అయ్యాయి..వచ్చే ఆరు నెలల్లో చాలా
వరకు రోడ్లు మంజూరు అవుతాయి..








కళ్యాణదుర్గం నియోజకవర్గం, **కదిలించే వార్త జనవరి 30 :** కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని అందులో భాగంగానే విద్యార్థులకు సమస్య అని ఒక్క మెసేజ్ చేసినా కూడా స్పందించి ఆ సమస్య పరిష్కారం కోసం పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు శెట్టూరు మండలం మాకోడికి గ్రామంలో ఉన్నత పాఠశాల కోసం స్థలం పరిశీలనకు విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.గ్రామంలోని భక్త కనకదాసు విగ్రహానికి, వడ్డే ఓబన్నకు పూలమాల వేసి ముందుకు సాగారు..పాఠశాల విద్యార్థులు తమ నృత్యాలతో పాఠశాలకు ఆహ్వానం పలికారు..అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు తో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కలసి పాఠశాలలో నిర్మించిన తరగతి గదిని, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన మరొక తరగతి గదిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు గ్రామంలో పర్యటించినప్పుడు ఏదైతే చెప్పామో నేడు దే విదంగా అభివృద్ధి చేయడం కోసమే పనిచేస్తున్నాం..పాఠశాల భవనం కోసం ఎక్కడా కూడా ప్రభుత్వ భూమి లేకపోవడంతో మరో అవకాశం లేక గ్రామ సమీపంలో గోపాలప్ప అనే వ్యక్తిని గ్రామస్థులు, ఉపాధ్యాయులు ఒప్పించి భూమిని ఇచ్చేలా చూశారని అందుకోసం నా వంతుగా నా స్వంత నిధులు 5 లక్షల రూపాయలు ఇచ్చానన్నారు..విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న నారా లోకేష్ చొరవతో నా వంతు బాధ్యతగా పనిచేస్తున్నా అన్నారు.వచ్చే ఆరు నెలల్లో నియోజకవర్గంలో చాలా వరకు రహదారులు మంజూరు చేయించి నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు..గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వంలో నీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని, బీటీపీ ప్రాజెక్ట్ ఒక్కటే కాదు పేరూరు ప్రాజెక్ట్ కూడా ఆపేశారని తెలిపారు.. అనంతరం కొన్ని రోజుల క్రితం స్వర్గస్తులైన మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరమార్శించారు..

# వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను, కుట్రలను తిప్పికొట్టండి

పార్టీ నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
వెంకటాపురంలో పార్టీ నేతల సమావేశం, ప్రజా దర్బార్
ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సునీత
ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించద్దన్న ఎమ్మెల్యే సునీత




రాప్తాడు నియోజకవర్గం, **కదిలించే వార్త జనవరి 30 :** గత కొన్ని రోజులుగా వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని, కుట్రలను బలంగా తిప్పికొట్టాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఆమెకు అర్జీలు ఇచ్చారు. ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడి వారి సమస్యలను విన్నారు. కొన్ని సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఫోన్ లో ఆదేశించారు. కొత్త పింఛన్లు, ఇళ్ల స్థలాల వంటి వాటిని త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్యలు, నూతన పాసు పుస్తకాలు వంటి వాటి పై అర్జీలు రాగా.. సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కూడా సమావేశం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. శనివారం రోజు జరగనున్న ఫించన్ల పంపిణీలో గ్రామ స్థాయి నాయకుడి దగ్గర నుంచి మండల నాయకుల వరకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. ఇటీవల తిరుమల లడ్డూ కల్తీతో పాటు పలు అంశాల్లో ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు పై వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కోట్లాది మంది హిందువులు పవిత్రంగా భావించే.. తిరుమల లడ్డూ తయారీలో 60లక్షల లీటర్ల నెయ్యిని కల్తీ చేశారని.. దీనిపై సిట్ బృందం సుప్రీం కోర్టుకు నివేదిక ఇచ్చిందన్నారు. ఈ విషయాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని వైసీపీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. వీటితో పాటు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# పరిశ్రమలకు అన్ని రకాల అనుమతులు సింగిల్ డెస్క్ విధానంలో ఎప్పటికప్పుడు ఆలస్యం లేకుండా మంజూరు చేయాలి

పీఎంఈజిపి, ఉద్యమ్ తదితర పథకాల లక్ష్యాల సాధనకు
ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి
ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ ..



అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త జనవరి 30:** జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహానికి ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు అనుమతుల మంజూరుకు సత్వర చర్యలు తీసుకోవాలని, పరిశ్రమల ఏర్పాటుతో స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి. విష్ణు చరణ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 66వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్టిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ ) సమావేశాన్ని ఇంచార్జి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని, లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. 2025 నవంబర్ లో జరిగిన భాగస్వామ్య సదస్సులోని ఇందన, పర్యాటక, ఆహార సంభందిత విభాగాలలో జిల్లాలో ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్న భారీ పరిశ్రమల మీద మరియు వివిధ నిర్మాణ దశలలో వున్న భారీ పరిశ్రమల మీద సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ పరిశ్రమలు త్వరితగతిన ఉత్పత్తిని ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్డిఎంని ఆదేశించారు. ఎఎస్ఎంఈ పార్కుల పనులలో పురోగతి ఉండాలని సూచించారు. జిల్లాలో పెద్ద, మెగా ప్రాజెక్టులైన సోలార్, విండ్ తదితర ప్రాజెక్టులకు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక అందజేయాలని, ప్రాధాన్యత ప్రకారం భూ సేకరణ, భూ బదలాయింపు చేపట్టాలన్నారు. ఏపిఐఐసి పారిశ్రామికవాడలలో ఇంకా ఉత్పత్తి ప్రారంభించని యూనిట్లను వెంటనే ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జెడ్ఎం ఏపిఐఐసిని ఆదేశించారు. ఈఓడిబి కింద వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం ఈనెల 1,217 దరఖాస్తులు అందగా, సింగల్ డెస్క్ విధానం ద్వారా 1,185 పరిశ్రమల కు అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. పెండింగ్ లో వున్న కాలుష్య నియంత్రణ మండలిలోని 22 దరఖాస్తులను మరియు తూనికలు, కొలతల శాఖలో వున్న 7 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పిఎంఈజిపి పథకం ద్వారా అర్హులైన వారి నుండి నాణ్యతగల పథకాలను ఎంపికచేయాలని పరిశ్రమల అధికారిని ఆదేశించారు. విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్డిఎంని ఆదేశించారు. హార్టికల్చర్, పర్యాటక శాఖకి సంబంధించిన ప్రాజెక్టుల ఎంఓయులు వాటి పురోగతిపై, ఎనర్జీ ప్రాజెక్ట్స్, నెడ్ క్యాప్ సంప్రదాయేతర విద్యుత్ ప్రాజెక్టులపై యూనిట్లు స్థాపనకు ముందుకు వచ్చిన వారికి సహకారం, ఫాలో అప్ ఉండాలని, వేగవంతం చేయాలన్నారు. ర్యాంప్, ఉద్యమ్ వర్క్ షాప్ తదితర అంశాలను పరిశ్రమల శాఖ అధికారులు వివరించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వివరిస్తూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కర్నూలు, నంద్యాల, అనంతపురము, సత్యసాయి జిల్లా నాలుగు జిల్లాలకు సంబంధించిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు స్టార్ట్ అప్ కంపెనీలకు టెక్నాలజీ, శిక్షణ, మార్గదర్శనం, ఋణ సదుపాయాలపై సహకారం అందిస్తున్నామని తెలిపారు. హార్టికల్చర్ కి సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు 2.64 ఎకరాల అంశం పురోగతి ఉండాలని సూచించారు. లక్ష్యాల మేరకు అందిపుచ్చుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, ఏపీఐఏసి జెడ్ఎం నాగకుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, లేబర్ డిసి లక్ష్మీ నరసయ్య, కమర్షియల్ ట్యాక్స్ ఏసిటీవో కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవి, డిపిఓ నాగరాజు నాయుడు, ఎంవిఐ మనోహర్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ అన్సారి హుస్సేన్, ఫ్యాక్టరీస్ చీఫ్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, ఏపీపీసీబీ ఈఈ శశికళ, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ ఎల్డిఎం హేమలత, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ లింగమయ్య, మైన్స్ డిడి ఆదినారాయణ, ప్యాప్సీ ప్రతినిధి రంగారెడ్డి, ఫ్యాఫ్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి సి.వెంకటేశులు, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, డిఆర్డిఏ పిడి శైలజ, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, మెప్మా పీడీ విశ్వజ్యోతి, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్ నాయక్, అహుడ ప్లానింగ్ అధికారి ఇషాక్, డిఎస్డివో ప్రతాపరెడ్డి, నెడ్ క్యాప్ ప్రతినిధి కిషోర్ కుమార్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఫీల్డ్ విసిట్ -- పౌల్ట్రీ ఫామ్ సందర్శన




సింహాద్రిపురం **కదిలించే వార్త జనవరి 30 :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సింహాద్రిపురం లో 9వ తరగతి విద్యార్థులకు జీవశాస్త్రం సబ్జెక్ట్‌లోని (పశుపోషణ) అధ్యాయాన్ని మరింత స్పష్టంగా, ప్రాక్టికల్ గా అర్థమయ్యేలా చేయడానికి లావనూర్ గ్రామం సమీపంలో ఉన్న పౌల్ట్రీ ఫామ్‌కు ఫీల్డ్ విసిట్ నిర్వహించడం జరిగింది. ఈ ఫీల్డ్ విసిట్ ద్వారా విద్యార్థులు పుస్తకాల్లో చదివిన విషయాలను ప్రత్యక్షంగా చూసి తెలుసుకునే అవకాశం పొందారు. పౌల్ట్రీ ఫామ్‌లో కోళ్ల పెంపకం విధానం, ఫామ్ ఏర్పాటు చేసే విధానం, ఆహార నిర్వహణ, శుభ్రత, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలను ఫామ్ యజమాని సత్య రెడ్డి మరియు ఉపాధ్యాయులు వివరించారు. ఫీల్డ్ విసిట్‌లో వివరించిన ముఖ్య అంశాలు: పౌల్ట్రీ ఫామ్ ఏర్పాటుకు అవసరమైన స్థలం, సౌకర్యాలు కోళ్ల రకాలు (బ్రాయిలర్, లేయర్ కోళ్లు) కోళ్లకు ఇవ్వాల్సిన ఆహారం, నీటి సరఫరా వ్యాధులు, నివారణ చర్యలు పౌల్ట్రీ రంగంలో ఎదురయ్యే సమస్యలు మరియు పరిష్కార మార్గాలు. ఉపాధి అవకాశాలుగా పౌల్ట్రీ పరిశ్రమ ప్రాముఖ్యత గురించి తెలిజేయడం జరిగింది. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్, సతీష్ ప్రభు, జీవశాస్త్ర ఉపాధ్యాయులు సూర్యచంద్ర రెడ్డి , జయ ప్రకాష్ రెడ్డి పద్మనాభ రెడ్డి పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సందేహాలకు సమాధానాలు చెబుతూ, పాఠ్యాంశాన్ని జీవన నైపుణ్యాలతో అనుసంధానం చేసి వివరించారు.

## జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా ర్యాలీ

దేశభక్త జైభారత్ సంస్థ సేవలు ప్రశంసనీయం

పులివెందుల అర్బన్ సీఐ సీతారామిరెడ్డి




పులివెందుల **కదిలించే వార్త జనవరి 30 :** భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను పరిరక్షించేందుకు జాతీయసమైక్యత, మతసామరస్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, విశ్వమానవ సోదరభావం పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా అహర్నిశలు శ్రమిస్తున్న జైభారత్ స్వచ్ఛందసంస్థ సేవలు ప్రశంసనీయమని, హిందూ - ముస్లిం సమైక్యత కొరకు సంస్థ చేపట్టిన కార్యక్రమాలు దేశ లౌకిక వాదాన్ని పటిష్టపరిచే విధంగా, దేశఔన్నత్యాన్ని చాటే విధంగా ఉన్నాయని, మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా, అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, దివ్యాంగులతో సమైక్యతార్యాలీ నిర్వహించి, వారికి చేయూతనందించడం అభినందనీయమని, జైభారత్ సంస్థ రాష్ట్రఅధ్యక్షులు విశ్వధర్మ ఓబులేసు సేవలు అమూల్యమైనవని పులివెందుల అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి పేర్కొన్నారు.జాతిపిత మహాత్మాగాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని, జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనం నుండి దివ్యాంగులు, స్వచ్ఛంద సేవకులు సమైక్యతా ప్రదర్శన నిర్వహించి, పూలంగళ్ళ సర్కిల్లో దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం నినాదాలు చేస్తూ, నాలుగు రోడ్ల కూడలిలోని గాంధీ సర్కిల్లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించి, భారతదేశ అఖండత, సమగ్రత కొరకు పాటుపడతామని ప్రతిన పూనారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అర్బన్ సీఐ సీతారామిరెడ్డి చేతుల మీదుగా జై భారత్ సంస్థ సభ్యులు దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు అందించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, జై భారత్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బ్రాహ్మణ పల్లె విశ్వధర్మ ఓబులేసు, కార్యవర్గ సభ్యులు మహబూబ్ బాషా, భరత్, షేక్ వలి, సూర్యసేన్, గంగరాజు, శివయ్య, మైత్రేయి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో లయోలా పాల్టెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



పులివెందుల **కదిలించే వార్త జనవరి 30 :** ఈనెల 28వ తేదీ తిరుపతిలో జరిగిన ఐపీఎసీఎం రాష్ట్రస్థాయి పోటీలలో పులివెందుల లయోలా పాల్టెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని కళాశాల ప్రిన్సిపల్ బ్రిట్టో, వైస్ ప్రిన్సిపల్ ప్రవీణ?న్ పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో రాష్ట్రస్థాయి ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇందులో టేబుల్ డబుల్స్ టెన్నిస్లో సాల్మన్ రాజ్, నాగమణికంఠలు సౌత్ జోన్ మీట్లో అర్హత సాధించారన్నారు. అలాగే లాంగ్లింప్, ట్రిపుల్ జంప్లలో 2వ, 3వ స్థానాలలో ఎస్.ఎం.అజరుద్దీన్, 1500మీటర్ల పరుగు పందెంలో గంగా ప్రణయ్కుమార్రెడ్డి 3వ స్థానంలోనూ, లు ప్రతిభ చూపారన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ తోపాటు పీడీలు అభినందించారు

## శ్రీవారి దీవెనల అందుకున్న ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త జనవరి 30:** పులివెందుల పట్టణ పరిధిలో కొలువై ఉన్న శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో మాఘ మాసాన్ని పురస్కరించుకొని వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వేల్పుల రాము లు వేద పండితులచే దేవదేవుడి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ని ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికి దుశాల్వా గజమాలతో సత్కరించి విశేష పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ మాఘ మాసంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారి దీవెనలు అందుకోవడం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. రానున్న రోజుల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్ర ప్రజలకు సేవలు అందించే విధంగా దేవదేవుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కో ఆప్షన్ చంద్రమౌళి, వైసిపి నాయకులు రవి, చంద్రమౌళి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఖాతాదారుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా

## ఏపీజీబీ కృషి ఆకట్టుకున్న కళాజాత




వేముల **కదిలించే వార్త జనవరి 30:** వేముల మండలం ఎద్దులయేని గ్రామంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాత ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖాతాదారుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా ఏపీజీబీ కృషి చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను ఖాతాదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏటీఎం నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సేవల గురించి వివరించారు, ఇన్సూరెన్స్ కిమ్స్ గురించి ఆయన ఖాతాదారులకు విశదీకరించారు. కార్యక్రమంలో ఆర్పి రాణి, కళాకారులు వెంకటేశ్వర్లు, రాజు, చిన్ని రాఘవ, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పరిరక్షణ యాత్రకు సంబంధించిన కీలక సమావేశం

కడప కాంగ్రెస్ నేతలు.



కడప **కదిలించే వార్త జనవరి 30:** విజయవాడలో పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ సమక్షంలో జరిగిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్రకు సంబంధించిన కీలక సమావేశంలో కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షులు ఎన్ డి. విజయ్ జ్యోతి తో పాటు కాంగ్రెస్ కడప నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్ శనివారం పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం చేయబోయే యాత్ర గురించి, ఈ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకత గురించి షర్మిలమ్మ వివరించడం జరిగింది. ఈ ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను ఎందుకు చేయాలి అంటే ఉపాధి హామీ పథకం యొక్క ఉపయోగాలు ప్రజలకు తెలియజేయడం, దానిని తీసివేయడం వల్ల జరిగే పరిణామాలు ప్రజలకు వివరించడం జరుగుతుందని, ఈ యాత్రలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం సమావేశంలో సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అలాగే ఉపాధి హామీ పరిరక్షణ యాత్రకు సంబంధించి పలు సలహాలు ఇవ్వగా సానుకూలంగా స్పందించిన వైఎస్ షర్మిల రెడ్డి. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా అధ్యక్షులు, నగర అధ్యక్షులు పాల్గొనడంతో పాటు వివిధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.

## హిందూ తత్వం, దైవ విశ్వాసాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

అలాంటి వారికి కఠిన చర్యలు తప్పవు!

రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షులు యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి,



పులివెందుల **కదిలించే వార్త జనవరి 30:** హిందూతత్వం దైవ విశ్వాసాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అలాంటి వారికి కఠిన చర్యలు తప్పవని, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు ఎర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి,జాతీయ వర్కింగ్ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు లెక్కల మణికంఠ రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదం వంటి అత్యంత పవిత్రమైన అంశంపై ఆధారరహిత ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేయడం కోట్లాది మంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విషయం అన్నారు. జంతు కొవ్వు కలుపుతున్నారనే అపోహలను వ్యాప్తి చేసి భక్తుల్లో అనవసర ఆందోళన కలిగించడం దురదృష్టకరం అన్నారు. విచారణలు, అధికారిక స్పష్టీకరణల తర్వాత అలాంటి ఆరోపణలకు ఆధారాలు లేవని వెల్లడైన నేపథ్యంలో కూడా ఈ అంశాన్ని వక్రీకరించడం తగదు అన్నారు. ఈ తరహా విషయాల్లో నిజానిజాలు నిర్ధారించుకోవాల్సిన అవసరాన్ని భారత సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో గుర్తు చేసింది అని తెలిపారు. నిర్ధారణ లేకుండానే అప్పటి బాధ్యులపై ఆరోపణలు చేయడం సరికాదు అన్నారు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహించిన మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ని లక్ష్యంగా చేసుకుని నిందలు వేయడం అన్యాయం అన్నారు. అదేవిధంగా రోజా గురించి వ్యక్తిగతంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం, అసభ్యంగా మాట్లాడడం అత్యంత ఖండనీయమైనది అన్నారు. రాజకీయ భేదాలు ఉండవచ్చు, కానీ వ్యక్తిగత దూషణలు సమాజానికి హానికరం అన్నారు. హిందూ ధర్మంలో ఆరాధ్యమైన దేవతలు, ఆలయాలు, సంప్రదాయాల గురించి తక్కువ చేసి మాట్లాడటం ఎవరికీ శ్రేయస్కరం కాదు అని తెలిపారు. పవిత్ర దైవ స్వరూపాల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం భక్తుల విశ్వాసాలపై నేరుగా దెబ్బ కొట్టినట్టే అన్నారు. భక్తి విషయాల్లో సంయమనం, గౌరవం అత్యవసరం అన్నారు. అందువల్ల హిందూ తత్వం మీద గానీ, శ్రీ వెంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదంపై గానీ తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని వారు కోరారు. అవసరమైతే వెంటనే అరెస్టులు చేసి, భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి అసత్య ప్రచారాలకు ముందుకు రాకుండా ప్రభుత్వం తీవ్రంగా వ్యవహరించాలని మేము స్పష్టంగా కోరుకుంటున్నాము అన్నారు. హిందూ సంఘాలవారు కూడా ఈ విషయాన్ని తీవ్రంగా తీసుకుని, భవిష్యత్తులో ఎవరూ హిందూ ధర్మం, దేవాలయాలు, దైవ విశ్వాసాలపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది అన్నారు. సమాజంలో అవగాహన కల్పిస్తూ, భక్తుల విశ్వాసాలను కాపాడే దిశగా ముందుకు రావాలి అన్నారు. భక్తుల విశ్వాసాలను కాపాడటం, దేవాలయాల గౌరవాన్ని నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎవరైనాఎంత పెద్ద నాయకులైనా, ఎంత పెద్ద హోదాలో ఉన్నవారైనాధర్మం, దైవ విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడితే సమాజం సహించదు అన్నారు. పరస్పర గౌరవం, బాధ్యతాయుతమైన మాటలు, నిజాల ఆధారంగా మాట్లాడటం ద్వారానే మన సంస్కృతి, విశ్వాసాలు రక్షించబడతాయి అన్నారు.

## ప్రజలతో మమేకమైన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త జనవరి 30 :** పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి శుక్రవారం వినతులు వింటూ, పరిష్కారాలు కనుగొంటూ కార్యకర్తలు మరియు నాయకులతో మమేకమయ్యారు. శుక్రవారం ఉదయం ఎంపీ అవినాష్ రెడ్డి తన స్వగృహం నందు ప్రజా దర్బార్ సందర్భంగా ప్రజలు అందించినటువంటి వినతులను స్వీకరించి కొన్నింటిని అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రతిపక్ష పార్టీని టార్గెట్ చేస్తూ నిరాధార ఆరోపణలు చేసి వాటిని రుజువు చేయలేక ప్రజల్లో ఇప్పటికే అనేక విషయాల్లో అభాసుపాలు కావడం జరిగిందని ఇప్పటికైనా మంచి ప్రభుత్వం అనుకునే కూటమి పార్టీ ప్రజలకు మంచి చేసే ఆలోచనలను ఆచరణలో పెట్టి ప్రజా సంక్షేమాన్ని అమలు చేయాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమద్వాహనంపై శ్రీవేంకటరమణుడు

శ్రీవారి కల్యాణం కమణీయం



పులివెందుల **కదిలించే వార్త జనవరి 30 :** శ్రీవేంకటరమణుడు ఆలయంలో గత వారం రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీవేంకటరమణుడు పగలు హనుమద్వాహనం, రాత్రి గజ వాహనాలపై కొలువుతీరి భక్తులు దర్శనమిచ్చారు. భక్తులు గోవింద నామస్మరణలతో దేవదేవుని ఆరాదించారు. స్వామివారు తమ ఇంటి ముంగిటకు రాగానే గోవిందా అంటూ భక్తిపారవశ్యంతో పూజా ద్రవ్యాలు,కాయ కర్పూరాలు సమర్పించి వేడుకున్నారు. సాయంత్రం గజవాహనంపై పురవీధులలో స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. పట్టణ పురవీధులైన పూలంగళ్ల సర్కిల్, మెయిన్ బజార్, ముత్యాలవారివీధి, గాడిచర్లవీధి. అమ్మవారిశాల వీధుల మీదుగా భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. ముందుగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ. తోమాలసేవ. సహస్రనామార్చాన నివేదన, నిత్య హోమం. కలశారాధన, పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం వేంకట రమణుడి కళ్యాణం కమనీయంగా శాస్త్రయుక్తంగా నిర్వహించారు.

## డ్రిప్ సాగుతో నీటి పొదుపు రైతులకు భారీ రాయితీలు

రాష్ట్ర మైక్రో ఇరిగేషన్ ఓఎస్డీ రమేష్



తొండూరు**కదిలించే వార్త జనవరి 30 :** డ్రిప్ విధానం ద్వారా సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని రాష్ట్ర మైక్రో ఇరిగేషన్ ఓఎస్డీ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని మాదూరు గ్రామంలో రైతులకు డ్రిప్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన రైతులకు 100 శాతం రాయితీ, ఇతర వర్గాల రైతులకు 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు అందించనున్నట్లు తెలిపారు. డ్రిప్ సాగు ద్వారా నీటి వినియోగం తగ్గడంతో పాటు పంట దిగుబడి పెరుగుతుందని వివరించారు. అలాగే ఆధునిక సాగు పద్ధతులను రైతులు వినియోగించుకోవాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేష్ రెడ్డి, మైక్రో ఇరిగేషన్ ఎంఐ ఇంజనీర్ శ్రీనివాసులు, ఎంఐఏఓ యేసునాథరెడ్డి, కంపెనీ ప్రతినిధులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## అఖిల భారత రెడ్డి సంఘములో ఇరువురుని నియామకాలు

వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాన విజయ భాస్కర్ రెడ్డి

పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులు గా మొలకల రఘునాథరెడ్డి,

ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త జనవరి 30 :**అఖిల భారత రెడ్డి సంఘం లో పలువురిని నియమించినట్లు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులునారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘంలో ఇరువురుని నియమించి వారికి నియామక పత్రాలు అందజేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తెలిపారు. వైయస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన సాన విజయభాస్కర్ రెడ్డి ని వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పులివెందుల నియోజవర్గం లింగాల మండలానికి చెందిన , మొలకల రఘునాథరెడ్డి ని పులివెందుల నియోజవర్గం అధ్యక్షులుగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము. రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము అని తెలిపారు.పదవులు పొందిన వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతల రెడ్డి, ఇతర రాష్ట్ర, జిల్లాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు

## రైతుల సమస్యలపై చర్చిస్తున్న తులసి రెడ్డి.



సింహాద్రిపురం**కదిలించే వార్త జనవరి 30 :** గతంలో ఎన్నడూ లేని విధంగా రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం సింహాద్రిపురం లో రైతాంగ సమస్యలపై రైతులతో తులసి రెడ్డి చర్చించారు. పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని,కొనేవారే లేరని,పంటల బీమా అమలు కావడం లేదని, ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదని, డ్రిప్ ఇరిగేషన్ పథకం నామమాత్రం అయిందని రైతులు తులసి రెడ్డితో చెప్పారు, సింహాద్రిపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి అలియాస్ బాబు, శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్ రెడ్డి,యాగంటి బాలకృష్ణారెడ్డి,అమర్నాథ్ రెడ్డి, బండారు వెంకటేశు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి




కడప **కదిలించే వార్త జనవరి 30 :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని వి బి జి రామ్ జి బిల్లును రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు కడప గాంధీ విగ్రహం దగ్గర సామూహిక నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, బి కే యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి సి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా పేదలకు దూరం చేసే పని బిజెపి ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్రప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయించే విధంగా చట్టం రూపకల్పన చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు బి కే యం యు జిల్లా అధ్యక్షులు వి వీరశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆయన అన్నారు ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి రోజువారి కూలీ 800 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు బి కే యం యు జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పి మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కల్పించి వలసలో ఆపాలనే వ్యవసాయానికి అనుసంధానం చేయరాదని కుటుంబ జాబు కార్డుతో నిమిత్తం లేకుండా కనీస వేతనాలు ఇవ్వాలని జాబు కార్డు కలిగిన ప్రతి ఉపాధి కూలీకి సంవత్సరానికి మృతి 12 వేల రూపాయలు ఇవ్వాలని పునరుద్ధరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసి బాదుల్లా, జి మదిలేటి, మహిళా సమాఖ్య జిల్లా నాయకు లు విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి ,కౌలు రైతుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు టీ మనోహర్ రెడ్డి బి కే యం యు నాయకులు నాగరాజు, ఖాదర్బాషా, పెంచలయ్య, కృష్ణ సుందరం, శ్రీను ,రైతు సంఘం నాయకులు శేఖర్ రెడ్డి, పాలెంపల్లి ఓబులేసు ,తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా డి బి సి డబ్ల్యూ అవినీతి పై విచారణ జరపాలి

ఆర్ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘురాం రెడ్డి డిమాండ్



కడప/విజయవాడ **కదిలించే వార్త జనవరి 30 :** విజయవాడ స్థానిక కానూరు సర్కిల్లో రేవల్యూష నరి విద్యార్థి సంఘం (ఆర్ ఎస్ యు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘురాం రెడ్డి , రాష్ట్ర సహాయ కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ

తిరుపతి జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థుల పట్ల సంక్షేమ వార్డెన్లు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారు. అని అందుకు ప్రధాన కారణం ఆ జిల్లా డి బి సి డబ్ల్యూ నెల మామూళ్లు వసూళ్ళ చేయడమే అన్నారు. ఆ జిల్లా అధికారికి అనుకూలంగా ఉన్న వాళ్లకు రెండు మూడు హాస్టల్ ఇన్చార్జి ఇవ్వడం జరుగుతుందని అట్లాగే విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ సక్రమంగా అమలు అవుతుందా లేదా అని ఏ ఒక్కరోజు అధికారి పరిశీలకు వెళ్లినట్టు విద్యార్థులు చెప్పలేదని దీన్నిబట్టి ఆ అవినీతి అధికారి ఏ స్థాయిలో ఉన్నారో రాష్ట్ర స్థాయి అధికారులు గమనించాలని వారు డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బదిలీల్లోనూ అధికారి డబ్బులు వసూలు చేశారని అన్నారు. తక్షణమే అధికారులు విచారణ జరిపితే అనేక విషయాలు బయటకు వస్తాయని. అలాగే ఆర్ఎస్యు యాత్ర సందర్భంగా విద్యార్థులు అనేక సమస్యలు మా దృష్టికి తెచ్చారని ఆధారాలతో ఇవ్వడం జరుగుతుందని పరిశీలన చేసి అవినీతి చేస్తున్న అధికారి పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. తక్షణమే అధికారులు ప్రభుత్వం స్పందించి తిరుపతి జిల్లా డీబీసీడబ్ల్యూ అవినీతిపై విచారణ చేపట్టకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## వ్యక్తిగత భూ విధానాన్ని తమకు ఆపాదించడం తగదు

డబ్బుల పంచాయతీ భూవివిధాలకు దూరం

ఎమ్మెల్యే ఆర్ మాధవరెడ్డి టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి



కడప **కదిలించే వార్త జనవరి 30 :** కడపనగరంలో ఇద్దరు వ్యక్తుల మధ్య నెలకొన్న భూవివాదాన్ని తమకు ఆపాదించడం తగదని, కొన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు తెలిసి తెలియక తమపై ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ద్వారకా నగర్ లోని వారినివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాసంఘాల ముసుగులో కొంతమంది తెలిని తెలియక భూ వివాదాన్ని తమకు ఆపాదించడం తగదన్నారు. తమ తండ్రి, తాతలకాలం నుంచి ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడటం, ప్రోత్సహించడం చేయలేదన్నారు. వైసిపి ప్రభుత్వం 5 సంవత్సరాల పాలనలో నగరంలో పెద్ద ఎత్తున భూకబ్జాలో జరిగాయని, అదే స్ఫూర్తితో కొంతమంది వ్యక్తులు ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. అలాంటి వారిని ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం చర్యలు తప్పవని పేర్కొన్నారు. భూ సమస్యలు ఏమైనా ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లేనిపక్షంలో న్యాయస్థానాలక వెళ్లి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. శాంతి, అభివృద్ధి అనే నినాదంతో తాము ముందుకెళుతున్నామని పేర్కొన్నారు. కొంతమంది వాస్తవాలుతెలుసుకోకుండా రాజకీయాల కోసం తమపై చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏదైనా అర్ధరాత్రి ఇళ్లను కూల్చడం దారుణమన్నారు. ఈ వ్యవహారంలో ఎవరి తప్పు ఉన్నా కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీని కలిసి కోరనున్నామన్నారు. తమ పర్యటనలో బాణాసంచా వాడకాన్ని నిషేధిస్తు న్నామన్నారు. బానసంచాను కాల్చడం వల్ల అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, పొల్యూషన్ వల్ల ప్రజలు కూడా ఇబ్బందుల పాలు అవుతున్నారు. తమ పర్యటనలలో బాణసంచాలు కాల్చితే కార్యక్రమాన్ని రద్దు చేసుకుంటామని ఈ విజయాన్ని పార్టీ శ్రేణులు ప్రజలు గమనించాలని కోరారు.

## జాతిపితకు ఘన నివాళి

టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య



కడప **కదిలించే వార్త జనవరి 30 :** సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి నా జాతిపిత మహాత్మా గాంధీ కి జోహార్ లు అని టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య అన్నారు. గురువారం మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా రెండో గాంధీ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస మార్గంలో ఎన్నో పోరాటాలు చేసి మన భారతదేశాన్ని స్వాతంత్రం తేవడానికి ఎంతో కృషి చేశారని అలాంటి జాతిపితను చిన్న పెద్ద అనే తేడా కాకుండా ప్రతి ఒక్కరు ఆయనకు నివాళు లర్పించాలని రాబోవు రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఓ కేంద్ర ప్రభుత్వము ప్రతి జిల్లాలో ప్రతి ప్రతి కూడి ల లో ఆయన చిత్రపటాలను ఏర్పాటు చేసి నివాళులు అర్పించేలా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యు.ఎం.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఫీ ఖాన్. రాయల్ కరీం సేవా సమితి అధినేత అబ్దుల్ షేక్ రాయల్ కరిముల్లా, పెద్దలు సిరాజ్ బుఖారి, హబీబుల్లా, ఖాదరభాష, సాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుడి కుటుంబ ఇంటి కూల్చివేతపై

## మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆగ్రహం..

1962 యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులు నరసింహులు కుటుంబం రోడ్డున పడటం బాధాకరం.



కడప **కదిలించే వార్త జనవరి 30 :** రిపబ్లిక్ డే రోజు అర్ధరాత్రి అన్యాయంగా, అరాచక శక్తులు జెసిబి లతో మాజీ సైనికులు సట్టి నరసింహులు కుటుంబ ఇళ్లను కూల్చేసిన ఘటన దారుణమని జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దాసరి రమణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక కంది పాలెంలో జరిగిన ఘటనా స్థలాన్ని మాజీ సైనిక నాయకులు పరిశీలించారు. ఇంటి కూల్చివేత ఘటనపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కూల్చివేత స్థలంలోనే ఇంటి యజమాని భాస్కర్ తండ్రి మాజీ ఆర్మీ నరసింహులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. 1962 యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులు నరసింహులు కుటుంబం రోడ్డున పడటం బాధాకరం. సైనికులందరూ ప్రాణాలు తెగించి బార్డర్లలో పనిచేస్తా వుంటే ఆ సైనికులు చేసినటువంటి దేశ సేవను మరచి ఆ కుటుంబాలను రోడ్డుమీదకు ఏడ్చడం దారుణం అన్నారు. ఈ కుటుంబానికి మాజీ సైనికుల సంక్షేమ సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ అమానవీయ ఘటనను తీవ్రంగా ఖండించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాజీ ఆర్మీ బాధిత కుటుంబానికి సత్వరమే న్యాయం చేయాలని వారు కోరారు. రిపబ్లిక్ డే రోజు అర్ధరాత్రి ఎటువంటి నోటీసులు లేకుండా ముకుమ్మడిగా భయాందోళనలను సృష్టించి నివాసిత ఇంటిని ధ్వంసం చేయడం దారుణమన్నారు. అంతకుముందు ఎర్రముక్కపల్లె సైనిక సర్కిల్లో మాజీ సైనికులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు సైనికుడి కుటుంబ ఇంటి కూల్చివేత ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ సెక్రెటరీ, ప్రముఖ న్యాయవాది చంద్రవర్ధన,మాజీ సైనికులు ఫిలిప్, రాజశేఖర్, విక్టర్, మోహన్, సైలాస్,సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ, స్థానిక వైసీపీ నాయకులు సుబ్బరాయుడు, శ్యాంసన్, ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వడ్ల భాగ్యలక్ష్మి, దళిత సంఘం నేత దేవా బాధిత కుటుంబ సభ్యులు భాస్కర్, భారవి, వనజ, ప్రద్యుమ్న, లక్ష్మీపతి, వరప్రసాద్, బాలకృష్ణ, అంజి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## 28 లక్షలతో రోడ్డు నిర్మాణం

ఎమ్మెల్యే మాధవరెడ్డి టీడీపీ పోలిట్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి



కడప **కదిలించే వార్త జనవరి 30 :** కడప నగరంలోని 13 డివిజన్లోని ఓం శాంతి నగర రోడ్డు నెంబర్ 20 ప్రాంతంలో 15 వ ఫైనాన్స్ నిధులతో 28 లక్షల రూపాయలు వెచ్చించి శుక్రవారం ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే మాధవరెడ్డి రోడ్డుకు భూమి పూజ వేశారు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓం శాంతి నగర్ లో ఇంతవరకు రోడ్డు వెయ్యని ప్రాంతం గుర్తించి ప్రత్యేక దృష్టి ఉంచి ప్రజల యొక్క అవసరాల మేరకు 28 లక్షలతో రోడ్డు వేస్తున్నాం మరో రెండు రోడ్లు కూడా వేస్తే ఓం శాంతి నగర్ లో మొత్తం రోడ్లో వేసినట్లు అవుతుందని ఆమె తెలిపారు ప్రజల యొక్క కనీస అవసరాలు అయినా నీరు రోడ్డు కరెంటు సౌకర్యాలను అందరికీ అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. కడప నగరాన్ని సుందర నగరంగా మారుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లై డైరెక్టర్ డైరెక్టర్ చిట్టి బోయిన సుబ్బరాయుడు, బోనం శిలాస్, రెడ్డయ్య యాదవ్, మన్సూర్ అలీ ఖాన్, సూర్యనారాయణ, పసుపులేటి మనోజ్, మున్నా, బాలకృష్ణారెడ్డి, కార్పొరేటర్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల అభి రుచి మేరకు బజాజ్ చేతక్ కొత్త మోడల్

మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష



కడప జనవరి 30 కదిలించే వార్త మారుతున్న కాలానికి అనుగుణంగా బజాజ్ చేతక్ కంపెనీ ఒక బ్రాండ్ ఇమేజ్ ఉన్న కంపెనీ అని వాటిలో కొత్తగా బజాజ్ చేతక్ సి 25 మోడల్ ను ప్రవేశపెట్టారని మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ బజాజ్ చేతక్ సి 25 బైక్ ఎలక్ట్రిక్ బైక్ లో ఆరు కలలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ వెహికల్ వెయిట్ లెస్ చాలా స్మూత్ గా ఒకసారి చార్జ్ పెడితే 120 కిలోమీటర్ వస్తుందని తెలిపారు. 60 నుంచి 80 కిలోమీటర్ల స్పీడు పోతుందన్నారు. ఈ వెహికల్ మహిళలందరికీ చాలా అనుకూలంగా ఉంటుందన్నారు. పట్టణ ప్రజలు, పల్లె ప్రజలు రోజు బైక్ తోలేవారికి ఈ బైకు చాలా ఉపయోగపడుతుందని డౌన్ పేమెంట్ చేసి బైక్ తీసుకోవచ్చు అన్నారు. మంత్లీ ఈఎంఐ 3400 రూపాయలు చెల్లిస్తే చాలు అన్నారు. బైక్ ఆన్ రోడ్ 95000 రూపాయలకే వస్తుంది అన్నారు. ప్రజలందరూ ఒకసారి బైకును టెస్ట్ రైడ్ చేసి బుక్ చేసుకోవుతున్నారు. ఈ షో రూమ్ లో బైక్ ఎక్చైజ్ సౌకర్యం కలదు అన్నారు. నగర ప్రజలు ఈ అవకాశం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సురేష్ బాబు, యాదయ్య, షఫీ, దాసరి శివ, సిందే రామచంద్రయ్య, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, జనరల్ మేనేజర్ పరమేశ్వర్ రెడ్డి కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడిచిన ఏడాది కంటే ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం

గడిచిన ఏడాది కంటే ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ఆర్థికసర్వే ను ప్రవేశపెట్టారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) జీడీపీ వృద్ధిరేటు 6.8-7.2 గా అంచనా వేస్తూ.. గత ఏడాది కంటే ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. గడిచిన ఏడాది కంటే ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ఆర్థికసర్వే ను ప్రవేశపెట్టారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) జీడీపీ వృద్ధిరేటు 6.8-7.2 గా అంచనా వేస్తూ.. గత ఏడాది కంటే ద్రవ్యోల్బణం ఎరిగే అవకాశం ఉందని తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థ ఖీ27లో సుమారు 6.8--7.2% వరకు పెరగనున్నట్లు ఆర్థిక సర్వేలో అంచనా వేశారు. దృఢమైన మాక్రో ఫండమెంటల్స్, సంస్కరణలు ఈ వృద్ధికి బలం ఇస్తున్నాయని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం మొత్తం మీద స్థిరంగా ఉండవచ్చునని, ముఖ్యంగా ఆహారం, ఇంధన ధరలు కంట్రోల్‌లోనే ఉంటాయని ఆర్థిక సర్వే అంచనా వేసింది. రాజకోశ లోటు తగ్గే దిశగా ఉందని, ఆర్థిక పరిమితికి కట్టుబడి ఉందని పేర్కొంది. తయారీ, సేవల రంగం, గిగ్ ఎకానమీ విభాగాల్లో ఉద్యోగ సృష్టి మెరుగుపడినట్లు సర్వే సూచిస్తున్నది. భారత్ యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ) కుదిరిందని, దీనివల్ల ఎగుమతులు, పోటీతత్వం పెరగనున్నాయని మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. 'మేక్ ఇన్ ఇండియా 2.0' పై దృష్టి కేంద్రీకరించి.. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, పునరుత్పాదక శక్తి రంగాలకు ప్రత్యేక ప్రోత్సాహాలు అందిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ పేమెంట్లు, ఫిన్‌టెక్, వినియోగం వేగంగా పెరుగుతూ.. భారత్‌ను ప్రపంచస్థాయి టెక్ హబ్‌గా మలుస్తున్నాయని అన్నారు. సౌర, వాయు, హైడ్రజన్ వంటి గ్రీన్ ఎనర్జీపై దృష్టి సారించి.. స్థిరమైన వృద్ధికి అనుకూలంగా మద్దతు కొనసాగుతోందని చెప్పారు. కాగా ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.

## కరెన్సీ నోట్లు చిత్తు కాగితాలు అవుతాయి

## రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత సంచలన ప్రకటన

రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఆందోళన వ్యక్తం చేశారు. ఫియాట్ కరెన్సీలు తమ విలువను కోల్పోయి కాగితపు ముక్కలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభాల నుండి తమను తాము రక్షించుకోవడానికి బంగారం, వెండి, బిట్‌కాయిన్‌లలో పెట్టుబడి పెట్టాలని ఆయన సూచించారు. ఆర్థిక విషయాలకు సంబంధించి విలువైన సూచనలు, సలహాలు ఇచ్చే రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి మరోసారి సంచలన ప్రకటన చేశారు. ఇక విధంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పుడు వాడుకలో ఉన్న నోట్లు (డాలర్, రూపాయి వంటి ఫియాట్ కరెన్సీలు) భవిష్యత్తులో

# భారత్ -- యూరప్ ఒప్పందంపై అమెరికా

# అక్కసు..వారికి ఉక్రెయిన్ కంటే వ్యాపారమే ముఖ్యమంటూ



ఇటీవల భారత్-యూరప్ యూనియన్ చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. 20 ఏళ్ల చర్చల తర్వాత జరిగిన ఈ ఒప్పందంపై అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ తీవ్ర విమర్శలు చేశారు. ఉక్రెయిన్‌కు మద్దతు కంటే యూరప్ వాణిజ్య ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. ఇటీవలె భారత్‌యూరప్ యూనియన్ మధ్య చారిత్రత్మక ఒప్పందం జరిగిన విషయం తెలిసిందే. దాదాపు 20 ఏళ్ల చర్చల తర్వాత భారత్ యూరప్ మధ్య ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కుదిరింది. అయితే ఒప్పందంపై అమెరికా సంతృప్తిగా లేదు. బుధవారం అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ.. భారత్‌తో యూరప్ కొత్తగా కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని విమర్శించారు. ఈ ఒప్పందం యూరోపియన్ యూనియన్ ఉక్రెయిన్ ప్రజలకు ప్రకటించిన మద్దతు కంటే వాణిజ్య ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. భారత్, జుఖ సంవత్సరాల చర్చల తర్వాత మంగళవారం ఖరారు చేసిన ఒప్పందంతో ముందుకు సాగాలని యూరప్ తీసుకున్న నిర్ణయం తనను నిరాశపరిచిందని బెసెంట్ అన్నారు. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ఈ ఒప్పందాన్ని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా ప్రశంసించారు. వారు తమకు ఏది మంచిదో అది చేయాలని, కానీ యూరోపియన్లు చాలా నిరాశపరిచారు అని బెసెంట్ అన్నారు. యూరోపియన్ దేశాలు రష్యా చమురుతో తయారు చేసిన భారత్ నుండి శుద్ధి చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నాయని, భారత్‌పై అమెరికా దూకుడుగా వాణిజ్య విధానాన్ని అనుసరించడానికి యూరప్ దేశాలు నిరాకరిస్తున్నాయని బెసెంట్ ఆరోపించారు. గత సంవత్సరం భారత వస్తువులపై అమెరికా విధించిన అదనపు 25 శాతం సుంకాలను భారత్‌తో సొంత వాణిజ్య ఒప్పందాన్ని అనుసరిస్తున్నందున, వాటిని సమం చేయడానికి జుఖ ఇష్టపడలేదని ఆయన అన్నారు.యూరప్ చర్యలు ఉక్రెయిన్‌పై దాని పదేపదే వాక్చాతుర్యాన్ని తగ్గిస్తాయని ఆయన అన్నారు. కాబట్టి మీరు ఉక్రేనియన్ ప్రజల ప్రాముఖ్యత కంటే యూరోపియన్లు వాణిజ్యాన్ని ముందు ఉంచుతారని గుర్తుంచుకోండి అని ఆయన అన్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండవ పదవీకాలంలో అట్లాంటిక్ ట్రాన్సాట్లాంటిక్ వాణిజ్య సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో బెసెంట్ ఈ వ్యాఖ్యలు చేశారు. జూలైలో అమెరికాతో కుదిరిన ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం ప్రకారం హామీ ఇచ్చిన సుంకాల తగ్గింపులను జుఖ అమలు చేయకపోవడంతో అమెరికా అధికారులు నిరాశ చెందారు. దక్షిణ కొరియాతో సహా ఇతర వాణిజ్య భాగస్వాములపై ??ఇటీవల అమెరికా విధించిన సుంకాల

# అనిల్ అంబానీకి బిగ్ షాక్.. కోట్ల విలువైన ఆస్తులన్నీ..



అనిల్ అంబానీ గ్రూప్‌కు చెందిన రిలయన్స్ హోమ్ ఫైనాన్స్, కమర్షియల్ ఫైనాన్స్, కమ్యూనికేషన్స్, ఎస్ బ్యాంక్ సంబంధిత బ్యాంకు మోసం కేసుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సంచలన చర్యలు తీసుకుంది. సుమారు రూ.1,885 కోట్ల విలువైన ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, ఎస్ బ్యాంక్‌లకు సంబంధించిన బ్యాంకు మోసం కేసులకు సంబంధించి అనిల్ అంబానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న కంపెనీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (జుణ) ప్రధాన చర్యలు తీసుకుంది. సుమారు రూ.1,885 కోట్ల విలువైన ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. నాలుగు వేర్వేరు ఆదేశాల ద్వారా జుణ అటాచ్ చేసిన ఆస్తులలో బ్యాంక్ బ్యాలెన్స్‌లు, రాబడులు, అన్‌లిస్టెడ్ కంపెనీలలో వాటాలు, స్థిరాస్తులు ఉన్నాయి. అటాచ్ చేసిన ఆస్తులలో రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దీూజుూ యమునా పవర్, దీూజుూ రాజధాని పవర్, ముంబై మెట్రో వన్ షేర్లు కూడా ఉన్నాయి. అదనంగా వాల్యూ కార్ప్ ఫైనాన్స్ అండ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ వద్ద ఉన్న రూ.148 కోట్ల బ్యాంకు బ్యాలెన్స్, రూ.143 కోట్ల బకాయిలను జప్తు చేశారు. రిలయన్స్ గ్రూప్‌లోని ఇద్దరు సీనియర్ ఉద్యోగులు అంగరై సేతురామన్ పేరు మీద ఉన్న ఒక నివాస గృహాన్ని, పునీత్ గార్గ్ పేరు మీద ఉన్న షేర్లు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులను కూడా జుణ అటాచ్ చేసింది. ప్రకారం.. రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్‌లకు సంబంధించిన కేసులలో ఇప్పటికే రూ.10,117 కోట్లకు పైగా ఆస్తులను అటాచ్ చేశారు. మొత్తం అటాచ్‌మెంట్లు ఇప్పుడు సుమారు రూ.12,000 కోట్లకు చేరుకున్నాయి. అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలు ప్రజా నిధులను దుర్వినియోగం చేశాయని, నిధులను దారి మళ్లించాయని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. 2017, 2019 మధ్య ఎస్ బ్యాంక్ రిలయన్స్ హోమ్ ఫైనాన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్‌లలో వేల కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టింది, తరువాత ఇవి చీూరాలుగా మారాయి. నిబంధనలను దాటవేయడానికి మ్యూచువల్ ఫండ్ డబ్బును మొదట ఎస్ బ్యాంక్ ద్వారా, తరువాత రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు మళ్లించారని జుణ దర్యాప్తులో తేలింది. =జూవీ మొత్తం రూ.40,000 కోట్లకు పైగా రుణ మోసం ఆరోపణలు ఎదుర్కొంటోంది, అనేక బ్యాంకులు ఖాతాలను మోసపూరితంగా ప్రకటించాయి. దర్యాప్తు కొనసాగుతోందని, నేరస్థుల నుండి నేరం ద్వారా వచ్చిన ఆదాయాన్ని తిరిగి పొందేందుకు, బాధితులకు తిరిగి ఇవ్వడానికి ప్రయత్నాలు

# భారీగా కుదేలవ్వనున్న బంగారంధరలు..

# గోల్డ్ ప్రియులకు ఇదొక డేంజర్ బెల్



ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్.. బంగారం కొనుగోళ్లతో మార్కెట్‌లు సందడిగా ఉండాల్సిన సమయం. కానీ గోల్డ్ షాపుల్లో ఆ సందడి లేదు. బంగారం కొనాలన్న ఆలోచనే పక్కన పెట్టేశారు జనం. కానీ గోల్డ్ రేట్ మాత్రం పగ్గాలు లేకుండా దూసుకుపోతోంది. మార్కెట్ సూత్రం ప్రకారం..డిమాండ్ తగ్గితే ధర తగ్గాలి. మరి గోల్డ్ విషయంలో అలా ఎందుకు జరగడం లేదు.. పట్టపగ్గాలు లేకుండా పెరిగిపోతోంది బంగారం రేటు. ఏ రోజుకారోజు..సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. బంగారం ధర పెరుగుతోందంటే.. అదికొన్నవాళ్లలో ఆనందం ఉండాలి. కానీ ప్రస్తుతం బంగారం కొంటున్న వాళ్లలో ఒకరకమైన భయం మొదలయింది. ఎందుకంటే.. బంగారం ధర నిజంగా పెరుగుతోందా..?లేక ఎవరైనా కావాలని పెంచుతున్నారా.. అనే సందేహం వారిని వెంటాడుతోంది. గతంలో జరిగిన పరిణామాలు కూడా అందుకు కారణం. 2025లోనే బంగారం ధర 60 శాతం పెరిగింది. ఇది మామూలు పెరుగుదల కాదు.. అసాధారణమైన పెరుగుదల. ఇది ఒకరకంగా 'బబుల్' అంటున్నారు ఎక్స్‌పర్ట్స్. ఈ బబుల్ ఎప్పుడైనా పగిలిపోవచ్చని.. సామాన్యులు ఆ ట్రాప్‌లో పడవద్దని హెచ్చరిస్తున్నారు. బంగారం ధర ఈ స్థాయిలో పెరుగుదలకు విదేశీ సంస్థల 'రిపోర్ట్' మాయాజాలం కూడా కారణం కావచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మార్కెట్ గరిష్ట స్థాయిలో ఉన్నప్పుడు.. గోల్డ్‌మ్యాన్ సాక్స్, జేపీ మోర్గాన్ వంటి పెద్ద పెద్ద విదేశీ రీసెర్చ్ సంస్థలు "బంగారం ఇంకా పెరుగుతుంది" అంటూ పాజిటివ్ రిపోర్ట్స్ ఇస్తాయి. సామాన్యులు ఆ రిపోర్ట్స్ నమ్మి ఎగబడి కొంటారు. అదే సమయంలో.. ఆ సంస్థలు, పెద్ద ఇన్వెస్టర్లు తమ దగ్గర ఉన్న బంగారాన్ని మెల్లగా అమ్ముకుని లాభాలు తీసుకుంటారు. చివరికి రేట్లు పడిపోయాక..వాళ్లు లాభాల్లో ఉంటారు. గరిష్ట రేటుకు కొన్న సామాన్యులు మాత్రం నష్టాల్లో చిక్కుకుంటారు. ఏదైనా వస్తువు ధర సప్లై-డిమాండ్ మీద ఆధారపడి ఉంటుంది. కానీ బంగారం ధర మాత్రం లండన్, న్యూయార్క్‌లో ఉండే కొన్ని పెద్ద బ్యాంకులు కూడబలుక్కొని ధరను ఫిక్స్ చేస్తాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఎందుకంటే గతంలో జే.పీ మోర్గాన్ బ్యాంక్ "స్పూఫింగ్" అనే టెక్నిక్ వాడి గోల్డ్ రేట్‌ను అమాంతం పెంచేసింది. కొనాలని లేకపోయినా లక్షల కొద్దీ "ఫేక్ ఆర్డర్స్" పెట్టి, రేటు పెరిగాక ఆ ఆర్డర్స్ క్యాన్సిల్ చేయడమే "స్పూఫింగ్" టెక్నిక్. ఈ నేరం బయటపడ్డంతో ఆ బ్యాంకు ఏకంగా 920 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో సుమారు 7 వేల 600 కోట్ల రూపాయల జరిమానా కట్టింది. దీన్ని బట్టి మార్కెట్ మ్యానిపులేషన్ నిజమేనని తెలుస్తోంది. ఈ బంగారం ధర 'బుడగలా' పేలిపోయే అవకాశం ఉందన్న వాదనకు గతంలో జరిగిన ఘటనలు కూడా ఆధారంగా నిలుస్తున్నాయి. 1980లో బంగారం రేటు పీక్స్‌కి వెళ్లింది. దీంతో అందరూ ఎగబడి కొన్నారు. తర్వాత 57% పడిపోయింది. మళ్ళీ ఆ రేటు రావడానికి 25 ఏళ్లు పట్టింది. లేటెస్ట్‌గా 2011లో కూడా మళ్ళీ అలాగే పెరిగింది. తర్వాత 45% క్రాష్ అయ్యింది. అది కోలుకోవడానికి 4 ఏళ్లు పట్టింది. ఇప్పుడు 2026లో కూడా సేమ్ సీన్ రిపీట్ అయ్యే ఛాన్స్ ఉందని హెచ్చరిస్తున్నారు అనలిస్ట్‌లు. స్టాక్ మార్కెట్ కుప్పకూలితే ఇన్వెస్టర్లు నగదు కోసం బంగారం, వెండి ఈటీఎఫ్‌లను విక్రయించడం ప్రారంభిస్తారు. తక్కువ ధరలో దొరుకుతున్న షేర్లను కొనడానికి వీటిలో లాభాలను స్వీకరించడం సహజం. దీనివల్ల బంగారం, వెండి ధరల్లో పెద్ద ఎత్తున దిద్దుబాటు వచ్చే అవకాశం ఉంటుంది. సామాన్యుల్లో కొనాలనే ఆసక్తి ఉంటేనే ఏ వస్తువుకైనా డిమాండ్ ఉంటుంది. ఒక్కసారి వారికి ఆ సెంటిమెంట్ పోతే.. దాని ధర ఎంత పెరిగినా, తగ్గినా పట్టించుకునే వాళ్లు ఉండరు. ఇప్పటికే పేదలకు దూరమైన బంగారం..మధ్య తరగతి ప్రజలకు కూడా త్వరలోనే అందని సరుకుగా మారిపోనుంది. ప్రస్తుతం మన దగ్గర పెళ్లిళ్ల సీజన్ ఉన్నా కూడా..జనం బంగారం కొనడం తగ్గించేశారు. రిటైల్ మార్కెట్లో కొనుగోళ్లు భారీగా పడిపోయాయి. ఇది ఒక డేంజర్ సిగ్నల్. ఎప్పుడైతే సామాన్యులు కొనలేరో.. అప్పుడు రేట్లు పడటం ఖాయం. మార్కెట్ విశ్లేషకులు కూడా అదే చెబుతున్నారు.

# నామినేటెడ్ పాలకవర్గంతో.. రైతులకు మేలు జరిగేనా..?

**సహకార సంఘాలలో ఎన్నికలను రద్దు చేస్తూ నామినేటెడ్ పదవుల నియామకానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. ఇంతకుముందు వ్యవసాయ సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించి డైరెక్టర్ల మద్దతుతో చైర్మన్ పదవి దక్కుతుండేది.**



నామినేటెడ్ పాలకవర్గంతో.. రైతులకు మేలు జరిగేనా.

సహకార సంఘాలలో ఎన్నికలను రద్దు చేస్తూ నామినేటెడ్ పదవుల నియామకానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. ఇంతకుముందు వ్యవసాయ సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించి డైరెక్టర్ల మద్దతుతో చైర్మన్ పదవి దక్కుతుండేది. కానీ ప్రభుత్వం ప్రస్తుతం డైరెక్టర్లను, చైర్మన్, వైస్ చైర్మన్‌లను నామినేటెడ్‌గా నియమిస్తే సంఘంలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం లేకపోలేదు. రైతుల ఓట్లతో ఎన్నుకున్న పాలకవర్గానికి తెలియకుండా కొందరు చైర్మన్లు అవకతవకలకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి.. అలాంటిది ఎలాంటి ఎన్నికలూ లేకుండా నామినేటెడ్ పోస్టులు చేస్తే రైతులకు న్యాయం జరుగుతుందా? అనే సందేహాలు రైతులలో నెలకొన్నవి. రైతులచే ఎన్నుకోబడే చైర్మన్‌లను నామినేటెడ్‌గా ప్రకటించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంటే రైతులు ఆందోళన చెందుతున్నారు.

## రైతులకు పదవులు దక్కేనా

సొసైటీలో ప్రభుత్వం నామినేటెడ్‌గా పదవులు భర్తీ చేస్తే అందులో ఏ పార్టీకి చెందని రైతులకు ఆ పదవులు దక్కుతాయా అనే సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న పార్టీకి చెందిన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉంటారు అందులో ఒకవేళ చైర్మన్ అవకతవకలకు పాల్పడితే చైర్మన్‌ను ఎవరు ప్రశ్నిస్తారు. అంతా ఒక గూటికి చెందిన నాయకులే కనుక ప్రశ్నించే అవకాశం అక్కడ ఉండదు.. సొసైటీలో 13 మంది డైరెక్టర్లు ఉండగా, ఏడుగురితో చైర్మన్ పదవి కైవసం చేసుకోవచ్చు. కొన్ని సొసైటీలలో రెండు పార్టీలకు చెందిన డైరెక్టర్లు చెరో సగం విజయం సాధిస్తే అక్కడ సొసైటీ పాలక వర్గంలో తీసుకునే నిర్ణయాలన్నిటిలోనూ ప్రతిపక్ష డైరెక్టర్‌లకు వివరించాల్సి ఉంటుంది గనుక అక్కడ అవకతవకలకు తక్కువ అవకాశాలు ఉంటాయి.

## సహకార సంఘాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు 01 ఆగస్టు 1964 నుండి ఒక ప్రత్యేక చట్టం ద్వారా అమలు చేయబడ్డాయి. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు, పంట రుణాలు రైతుల వద్దకు నేరుగా చేరేందుకు ఒక గొప్ప ఆలోచనతో సహకార సంఘాలు అప్పట్లో ఏర్పాటు చేయబడ్డాయి. సహకార సంఘ చట్టంలో సభ్యులుగా చేరిన రైతులకు ఓటు హక్కు కల్పించారు. సంఘానికి ఎన్నికలు జరిగే సమయంలో అందులో సభ్యత్వం ఉన్న ప్రతి రైతు ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. రైతులు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండానే పాలకవర్గాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని ప్రతిపాదనలు ఉన్నాయి.

## నామినేటెడ్ పదవులకు ఖర్చు ఉండదా

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఖర్చులు తగ్గించాలని సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్‌గా నియమించాలని భావిస్తోంది. కానీ నామినేటెడ్‌గా పదవులు దక్కితే వాళ్లకు ఖర్చులు ఉండవా? అనేది ప్రశ్నతకంగా మారింది. నామినేటెడ్ పదవుల విపరీతమైన డిమాండ్ ఉంది. పదవి పొందిన వారు రాజకీయ పార్టీల మీటింగ్‌లు పెడితే దాని ఖర్చు వారు భరిం చాల్సిందే. లేదా పార్టీకి ఫండింగ్ ఇయ్యాల్సిందే. ఇది ముందు నుంచి అనేక నామినేటెడ్ పదవులలో జరుగుతున్న తంతే...

## ఎన్నికల ఖర్చులే కారణం అయితే...

ఎన్నికలు నిర్వహించేందుకు అయ్యే ఖర్చులే నామినేటెడ్‌కు కారణమైతే ప్రాథమిక సహకార సంఘ ఎన్నికలలో సంఘం మొత్తానికి కలిపి ఒకే పోలింగ్ బూత్‌లో ఎన్నికలు నిర్వహిస్తారు. దానికి అయ్యే ఖర్చు చాలా తక్కువ. అదే గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రతి గ్రామంలో పోలింగ్ బూతులు నిర్వహిస్తారు వీటికి ఖర్చు చాలా ఎక్కువ. రెండిటినీ పోలిస్తే గ్రామపంచాయతీ ఎన్నికల ఖర్చు వ్యయం ఎక్కువే అవుతుంది. రాబోయే రోజులలో ఎన్నికల ఖర్చులు తగ్గించాలంటే సర్పంచ్, పాలకవర్గం, ఎంపీపీ, పాలకవర్గం, జడ్పీటీసీ పాలకవర్గాలను

# సమన్వయంతో పనిచేస్తే పీపీపీ గేమ్ చేంజర్!

**పబ్లిక్-ప్రైవేటు (పీపీపీ) భాగస్వామ్యంతో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల స్థాపనపై జరుగుతున్న చర్చ ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి మధ్య జరుగుతున్న సాధారణ వివాదంలా కనిపించినా, పరిమిత ఆర్థిక వనరులున్న ప్రభుత్వం వైద్యవిద్యారోగ్య రంగాన్ని దాని మౌలిక స్వభావాన్ని కోల్పోకుండా విస్తరింపచేయడం ఎలా అనేదే అసలు సమస్య..**




పబ్లిక్-ప్రైవేటు (పీపీపీ) భాగస్వామ్యంతో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల స్థాపనపై జరుగుతున్న చర్చ ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి మధ్య జరుగుతున్న సాధారణ వివాదంలా కనిపించినా, పరిమిత ఆర్థిక వనరులున్న ప్రభుత్వం వైద్యవిద్యారోగ్య రంగాన్ని దాని మౌలిక స్వభావాన్ని కోల్పోకుండా విస్తరింపచేయడం ఎలా అనేదే అసలు సమస్య.. ఈ వివాదం సమకాలీన భారత దేశంలో సిద్ధాంతం, పాలనా సామర్థ్యం, ఆర్థిక పరిమితుల మధ్య ఉన్న లోతైన విభజనను స్పష్టంగా వెలికితీస్తున్న అరుదైన విధాన చర్చకు దారితీస్తోంది. పెరుగుతున్న జనాభానుగుణంగా దేశంలో నాణ్యమైన వైద్య విద్యను విస్తరించడానికి, ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలన్న నీతి ఆయోగ్ భావనకు అనుగుణంగా ఒక్క వైద్య కళాశాల కూడా లేని జిల్లాలలో అప్పటికే ఉన్న జిల్లా లేదా రిఫరల్ ప్రభుత్వ ఆసుపత్రులకు జత చేసి 157 కొత్త వైద్య కళాశాలలను కేంద్ర ప్రాయోజిత పథకం కింద ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.

## పీపీపీతో జవాబుదారీతనం, పారదర్శకత..

వైద్యవిద్యారోగ్య రంగంలో నిధుల సమీకరణ, నైపుణ్యం, సృజనాత్మకత పరంగా పీపీపీ చాలా లాభదాయకమైనదని, దీని వలన ప్రాజెక్టుల స్థిరాభివృద్ధి సాధ్యమై జవాబుదారీతనం, పారదర్శకత ఇనుమడించి గ్రామీణ భారతంలో ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. పీపీపీ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం వయబులిటీ గ్యాప్ ఫండింగ్ (వి.జి.ఎఫ్) కింద ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. మూల ధన వ్యయంలో 30 నుంచి 40శాతం ( పైలట్ ప్రాజెక్టులకు 80 శాతం వరకు), నిర్వహణ ఖర్చుల్లో మొదటి ఐదేళ్లకు 50 శాతం గ్రాంట్ రూపంలో ఇస్తారు. వీజీఎఫ్ వ్యయంలో కేంద్ర, రాష్ట్రాలు చెరి సగం భరిస్తారు. ఇరవై రాష్ట్రాలలో పీపీపీ విధానంలో నిర్వహిస్తున్న 919 డయాలిసిస్ కేంద్రాలకు కేంద్రం 80శాతం వరకు వీజీఎఫ్ ఇస్తోందని, వైద్య కళాశాలలు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలు, అత్యవసర వైద్య సేవలు, వైద్య పరికరాల ఏర్పాటు వంటి మౌలిక ప్రాజెక్టులకు ఇది గొప్ప అవకాశమని, రాష్ట్రాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేస్తున్నారు. వైద్య విద్య ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్న క్రమంలో 2029 నాటికి మరో 75,000 మెడికల్ సీట్లు అందుబాటులోకి రావాలంటే పీపీపీ తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని విభిన్న పార్టీల ఎంపీలతో కూడిన పార్లమెంటరీ స్థాయీ సంఘం కూడా స్పష్టం చేసింది.

## దేశమంతటా ఒప్పు.. ఇక్కడ తప్పా?

తన హయాంలో రూ.8,480 కోట్ల అంచనా వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో 17 వైద్య కళాశాలలను నిర్మించి 2250 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తేవాలని తలపెట్టిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ.1,550 కోట్ల ఖర్చుతో కేవలం ఐదు మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని అరకొరగా మాత్రమే పూర్తి చేయగలిగారనేది వాస్తవం. అందుకే నిధుల కొరతతో సుదీర్ఘ కాలం పాటు నిర్మాణాలు కొనసాగే దుస్థితికి చరమగీతం పాడి వైద్యారోగ్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు వేగంగా విస్తరించడం కోసం మౌలిక సదుపాయాల కల్పనలో విజయవంతమైన పీపీపీ విధానాన్ని అనుసరించాలని ఏపీ ప్రభుత్వం ఆలోచన. అయితే వైద్యారోగ్య విషయంలో పీపీపీతో ప్రభుత్వ సొమ్మును ప్రైవేటు వారికి దోచి పెడుతున్నారని, ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటైజ్ చేస్తున్నారని విపక్షం ఆరోపిస్తోంది. నిజానికి ఒక్క ఏపీలోనే కాదు వీజీఎఫ్ ద్వారా దేశంలోని వివిధ జిల్లాలలో పీపీపీ ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి జెపి నడ్డా శంకుస్థాపన చేశారు.

## వైసీపీ ద్వంద వైఖరి..

పీపీపీ విధానంలో రిజర్వేషన్లు ఉండవని, పేద విద్యార్థులకు వైద్య విద్య దుర్లభం అవుతుందనే విమర్శలు నిరాధారం. నిజానికి జీవో నెం 107,108, 133, 204 ద్వారా కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని మొత్తం సీట్లలో 15శాతం ఆలిండియా కోటా పోగా మిగిలిన సీట్లలో సగం జనరల్ విభాగం (రూ.15,000), 35శాతం సెల్ఫ్ ఫైనాన్స్ (రూ.12,00,000), 15శాతం ఎన్నారై (రూ.20,00,000) కోటాగా నిర్ధారించి ప్రభుత్వ వైద్య విద్యను వ్యాపారీకరణ చేసిందే వైసీపీ ప్రభుత్వం. పీపీపీ విధానంలో జనరల్ విభాగంలో 110 (7.5శాతం), మిగతా విభాగాల్లో 110 మెడికల్ సీట్లు అదనంగా లభించడం వలన స్థానిక విద్యార్థులకు మరింత మేలు చేకూరుతుందని ప్రభుత్వం చెబుతోంది. పీపీపీ అంటే ప్రయివేటీకరణ కాదని, ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రైవేటు రంగ సామర్థ్యాన్ని వినియోగించు కోవడమేనని, యాజమాన్య హక్కు ప్రభుత్వానిదేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇచ్చాయి. పీపీపీ ద్వారా నిర్మించినా అవి ప్రభుత్వ మెడికల్ కళాశాలలుగానే కొనసాగుతాయని, ప్రభుత్వ కోటాలో సీట్లు, రిజర్వేషన్లు, నిబంధనలు, ప్రవేశాలు, ఫీజు నియంత్రణ అన్నీ ఎన్ఎంసీ, రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయి.

## గ్రామీణ భారతంలో కార్పొరేట్ వైద్యం..

ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రుల నిర్మాణం కాదు, నిర్వహణే అసలు సమస్య. ఈ పరిస్థితిని అధిగమించాలంటే పీపీపీనే అనుసరణీయం అనేది నిష్ఠుర సత్యం. వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రులలో ఇప్పుడున్నట్లే ఓపి సేవలు ఉచితంగా అందించడంతో పాటు ఒక్కో కాలేజీ ఆసుపత్రిలో 70శాతం పడకలు ఉచిత వైద్యానికి కేటాయిస్తారు. అత్యాధునిక వైద్య సౌకర్యాలు, ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్యసేవా పథకం క్రింద యూనివర్సల్ హెల్త్ పాలసీతో పాటు సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలు అందుబాటులో ఉండటం వలన పేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుతుందని కూటమి ప్రభుత్వం చెబుతోంది. గతంలో పేదలకు కార్పొరేట్ వైద్యం అంటూ ఆరోగ్యశ్రీ ని పొగిడిన మేధావులు ఇప్పుడు పేదలకు అదే కార్పొరేట్ వైద్యం పీపీపీ ద్వారా లభిస్తుంటే విమర్శించడం విచారకరం. వాస్తవంలో పేదలకు వైద్యఆరోగ్య రంగంలో నాణ్యమైన వైద్య సేవలు అందే విధంగా ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వాములు సమన్వయంతో పనిచేస్తే ఆరోగ్య రంగంలో కూడా పీపీపీ గేమ్ చేంజర్‌గా మారే అవకాశం ఉంది.

# శీతలకాలంలో "గుండెపోటు"కు కారణాలివే! - వైద్య నిపుణులు ఏం చెప్తున్నారంటే!

**ఈ సీజన్‌లో రోగనిరోధక శక్తి తక్కువ - ఎండకు తిరగడంతో పాటు ఏం చేయాలో తెలుసా?**



వాతావరణంలో ఉష్ణోగ్రతలు తగ్గి, వెన్నులో వణుకు పుట్టించే చలితో పిల్లలు, వృద్ధులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. చిన్నారులకు ముక్కులో నుంచి రక్తం కారడం, చంటి పిల్లల్లో న్యుమోనియా, పెద్దల్లో ఆస్తమా పెరుగుతున్నాయి. గుండె సంబంధిత రుగ్మతలున్న వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో రోజురోజుకూ పెరుగుతున్న చలి కారణంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! శీతాకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. శరీరానికి ఎండ సరిగ్గా తగలక విటమిన్ డి లోపం తలెత్తి, రోగనిరోధక శక్తి క్షీణించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా వివిధ రకాల అనారోగ్యాలు చుట్టుముడతాయని అంటున్నారు. మరి, ఈ సమస్యల్ని నివారించాలంటే ఈ కాలంలో లభించే కొన్ని ఆహారం, వ్యాయామాలతో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ఈ జాగ్రత్తలు తప్పనిసరి :

చలి తీవ్రత పెరగడంతో అనేక లక్షణాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు, జ్వరంతో బాధపడే వారి సంఖ్య క్రమంగా పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఈ కాలంలో చిన్నారుల్లో తీవ్రమైన జ్వరాలు కనిపిస్తుంటాయని చెబుతున్నారు. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా సోకుతుంటాయని పేర్కొంటున్నారు. ముఖ్యంగా న్యుమోనియా సోకకుండా జాగ్రత్తపడాలని తెలియజేస్తున్నారు. అలాగే, అనేక రకాల అలర్జీలు, చర్మ సంబంధిత సమస్యలూ పిల్లలపై దాడి చేస్తుంటాయని పేర్కొంటున్నారు. నెలలోపు వయసున్న పసిపిల్లల్లో 'హైపోథర్మియా' వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. అంటే శరీర ఉష్ణోగ్రత తగ్గిపోయి వారి శరీరం చల్లబడుతుందని పేర్కొంటున్నారు. ఇది చాలా ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. కాబట్టి పసిపిల్లల్ని వెచ్చగా ఉంచాలని సూచిస్తున్నారు. అలాగే, పొడి వాతావరణం వల్ల ముక్కు ఎండిపోయి లోపల నుంచి రక్తస్రావం జరుగుతుందని పేర్కొంటున్నారు. జలుబు తీవ్రంగా ఉండడం వల్ల ఎక్కువసార్లు ముక్కు చీదినా, లోపల తరచూ వేలు పెట్టినా రక్తం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. శీతల వాతావరణం గుండె సమస్యలున్న వారికి ప్రమాదకరం. రక్తనాళాలు సంకోచించడం వల్ల హైబీపీకి దారితీస్తుంది. తద్వారా గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. చల్లని వాతావరణం వల్ల రక్తం చిక్కబడి క్లాట్స్ ఏర్పడే ప్రమాదం ఉంది. శ్వాసకోశ సంబంధిత సమస్యల వల్ల గుండెకు సరఫరా అయ్యే ప్రాణవాయువు శాతం తగ్గడంతో దాని పనితనం దెబ్బతింటుంది. చలిగా ఉందని చాలా మంది శారీరక శ్రమ లేదా వ్యాయామం తగ్గిస్తారు. దీనివల్ల గుండె సమస్యలు అధికమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలున్న వారు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలి. ఉదయం కాస్త ఎండ వచ్చాక వ్యాయామం కొనసాగించాలి. జన సమూహంలోకి వెళ్లినపుడు మాస్కులు ధరించాలి. కొవ్వు పదార్థాలను తినకూడదు. చక్కెర ఎక్కువ కలిగిన ఆహారాన్ని నిషేధించాలి. ఏదైనా ఇబ్బంది కలిగితే వైద్యులను వెంటనే సంప్రదించాలి. డాక్టర్ అజయ్, గుండె వైద్యుడు, కిమ్స్ ఆసుపత్రి, హైదరాబాద్ ఆహారం, వ్యాయామం : ఈ సీజన్‌లో వ్యాధుల బారిన పడకుండా నిపుణుల సూచనలు అనారోగ్యకరమైన చిరుతిళ్లు జోలికి వెళ్లకుండా వేడి ఆహారాన్ని, ముఖ్యంగా ఆకుకూరలను భోజనంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. నూనెలు ఎక్కువగా ఉండే వేపుళ్లు, పిండి వంటలను కట్టిడి చేయాలని పేర్కొంటున్నారు. వేడివేడి సూప్‌లను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ కాలంలో దాహం లేదని పిల్లలు మంచి నీళ్లు ఎక్కువగా తాగరు. దీనివల్ల చర్మం, పెదవులు పొడిబారి రక్తస్రావం జరుగుతుందని తెలియజేస్తున్నారు. కాబట్టి దాహంగా అనిపించకున్నా నీళ్లు తాగుతూ ఉండాలని సూచిస్తున్నారు. రోజుకు కనీసం రెండు, మూడు సార్లు చర్మానికి మాయిశ్చరైజర్లు రాసి పొడిబారకుండాచూ సుకోవాలంటున్నారు. చలి ఎక్కువగా ఉంటే వ్యాయామం ఇంటి లోపల చేయొచ్చని చెబుతున్నారు. కాస్త ఎండ వచ్చాక నడక, ఇతర శారీరక శ్రమ కలిగించే ఎక్సర్‌సైజ్‌లు తప్పనిసరంటున్నారు. ఉన్ని దుస్తులతో చలి తగలకుండా వెచ్చగా ఉండడం అందరికీ మేలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల

### తొలి కారును ఆవిష్కరించిన

# టయోటా..ఏకంగా 543 కిమీ

**అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా పేరుతో ఈ కారును తీసుకువచ్చారు.**



ఇండియన్ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం విపరీతంగా పెరిగిపోయిన సంగతి తెలిసిందే. మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. దాని ఫలితంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం కూడా క్రమక్రమంగా పెరుగుతోంది. కస్టమర్లు ఎలక్ట్రిక్ వాహనాలు కొంటున్న నేపథ్యంలో, తక్కువ ధరలో ఎక్కువ మైలేజ్ ఇచ్చే వాహనాలను కూడా కంపెనీలు తీసుకువస్తున్నాయి. డిమాండ్ కు తగ్గట్టు ప్రొడక్షన్ కూడా అవుతోంది. ఇలాంటి నేపథ్యంలోనే టయోటా తన తొలి ఎలక్ట్రిక్ వాహనాన్ని ఆవిష్కరించింది. అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా పేరుతో ఈ కారును తీసుకువచ్చారు. ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది కంపెనీ. దీంతో ఈ కొత్త కారు ఫోటోలు వైరల్ గా మారాయి.

## తొలి ఎలక్ట్రిక్ అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా కారు ఫీచర్లు ఇవే

టయోటా తీసుకువచ్చిన మొదటి ఎలక్ట్రిక్ వెహికల్ అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా కారు 543 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఇస్తుందట. 61 ఎిష్ట్ర బ్యాటరీ ఉన్న కారు ఈ రేంజ్ లో మైలేజ్ ఇస్తుందని కంపెనీ వెల్లడించింది. అలాగే 49 ఎిష్ట్ర ఉన్న ఎలక్ట్రిక్ కారు 440 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని వివరించింది. అంటే బ్యాటరీ సామర్థ్యాన్ని బట్టి మైలేజ్ లో తేడా ఉంటుంది. అలాగే 360 డిగ్రీ కెమెరా, వైర్లెస్ చార్జర్, పవర్డ్ డ్రైవర్ సీట్ కూడా అందిస్తున్నారు. ఇంటీరియర్ లో సన్ రూఫ్ కూడా కంపెనీ అందిస్తోంది. ఎల్ఈడి ఐ=నా, హెడ్ లాంప్స్, అందిస్తున్నారు. ఈ కారు ఒకసారి ఫుల్ చార్జింగ్ కావాలంటే దాదాపు 7 గంటల సమయం పడుతుంది. 189 అఎ టార్క్ కూడా రిలీజ్ కానుంది. ఇక అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా కారు ధర ఇంకా ప్రకటించలేదు కంపెనీ. కానీ ఈ కారు ధర రూ.18

# ప్రైవసీ.. ప్రాధాన్యతలు..! యువతలో మారుతున్న ధోరణి

**స్మార్ట్‌ఫోన్‌లలో నిమగ్నమై సెర్చ్ చేస్తున్నప్పుడు, సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తున్నప్పుడు, వివిధ యాప్‌లలో మాట్లాడుతున్నప్పుడు మనకు తెలియకుండానే మన సమాచారాన్ని సేకరించే టెక్నాలజీ ఇప్పుడు అందుబాటులో ఉంది.**



ప్రైవసీ ప్రతీ వ్యక్తి గోప్యత వంటివి వ్యక్తుల జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. వ్యక్తిగత జీవితం, అభిప్రాయాలు, కుటుంబ వ్యవహారాలు, అలవాట్లు వంటి విషయాల్లో చాలా మంది సరిహద్దులు పాటించేవారు. కొన్ని విషయాలను బయటకు చెప్పకపోయేవారు. కానీ ఆధునిక సాంకేతికత అందుబాటులోకి రావడం, సోషల్ మీడియా హవా పెరగడంతో ప్రైవసీలోనూ సడలింపులు స్టార్ట్ అయ్యాయి. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు చాలా తక్కువ మంది అనేక విషయాల్లో గోప్యత అంత ముఖ్యమైందని భావించడం లేదు. అత్యంతక వ్యక్తిగతమైన విషయాల్లో తప్ప అన్నింటిలోనూ గోప్యతను పాటించాలని చాలామంది అనుకోవడం లేదు. ఆధునిక యువతలో ధోరణి క్రమంగా పెరుగుతోంది. - దిశ, ఫీచర్స్

## అంతా ఆటోమేటిక్

ప్రైవసీ ఇప్పుడు పూర్తిగా అంతర్ధానం కాలేదు. కానీ ఆటోమేటిక్‌గా మారిపోయింది. మనం స్మార్ట్‌ఫోన్‌లలో స్క్రోల్ చేస్తూ, స్వైప్ చేస్తూ, స్మార్ట్ డివైస్‌లతో మాట్లాడుతుండగా, టెక్నాలజీ మన గురించి మనకు తెలియకుండానే ఎక్కువ సమాచారాన్ని సేకరిస్తోంది. ప్రస్తుతం ఇది యాక్టివ్‌గా ఉందని నిపుణులు అంటున్నారు. ఇలాంటి ట్రాకింగ్ కొన్ని సార్లు డిస్టోపియన్ నవలలాగా అనిపిస్తుంది. రోజువారీ జీవితంలో మనల్ని ట్రాక్ చేసే 10 నిజమైన మార్గాలు ఉన్నాయి. ఇవి సోషల్ మీడియా, సెర్చ్ ఇంజిన్‌లు, ఈమెయిల్‌లు, యాప్‌లు, కుకీలు, మొబైల్ డివైస్‌లు, వై-ఫై, సర్వైలెన్స్ కెమెరాలు, ఆన్‌లైన్ షాపింగ్, హోమ్ డివైస్‌లు వంటివి.

## సెర్చ్ ఇంజిన్ల కీ రోల్

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల విషయానికి ఫేస్‌బుక్ సహా పలు ఇతర వేదికలు కూడా మన రాజకీయ ఆలోచనలు, వయసు, స్నేహితుల లోకేషన్లు, ఉపయోగిస్తున్న డివైస్‌లు వంటి సమాచారాన్ని ట్రాక్ చేసి, వ్యక్తిగతీకరించిన (గ్రవతీంశీఖ్రీఙఓవ౧)యాడ్‌లు చూపిస్తాయి. సెర్చ్ రిజల్ట్‌లలో గూగుల్ వంటి ఇంజిన్‌లు మన సెర్చ్ క్వెరీలు, క్లిక్ చేసిన యాడ్‌లు, వీడియోలు, ఇమేజ్‌లు, లింక్‌లను స్టోర్ చేస్తాయి. అయితే అన్నీ ట్రాక్ చేస్తాయని కాదిక్కడ. సోషల్ మీడియా వేదికల్లో ప్రైవసీ ఉంటుందని గుడ్డిగా నమ్మాల్సిన అవసరం లేదనే విషయాన్ని గుర్తించాలి. ఈమెయిల్‌లలో థర్డ్-పార్టీ కంపెనీలు/యాప్‌లు అంతర్లీనంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఎప్పుడు ఏం క్లిక్ చేశాం. ఏం ఓపెన్ చేశాం. ఏ డివైస్ ఉపయోగించాం విషయాలను మన స్థానాన్ని ట్రాక్ చేస్తాయి. యెల్ప్, టిండర్, స్నాప్‌చాట్ వంటివి యాప్‌లు ఇందుకు చక్కటి ఉదాహరణ. ఇవి లొకేషన్ యాక్సెస్ అడిగినప్పుడు ఏం అవుతుందిలే అని అందరూ యాక్సెస్ చేస్తుంటారు. కానీ అవి మనం ఎక్కడున్నామో తెలుసుకుంటాయి. కుకీలు సైట్‌లు మన మునుపటి విజిట్‌లు, ప్రాధాన్యతలు గుర్తుంచుకుని యాడ్‌లు టార్గెట్ చేస్తాయి. అయితే బ్రౌజర్‌లలో వీటిని డిసేబుల్ చేయవచ్చు కూడా.

## హ్యాకర్లు యాక్సెస్ చేయొచ్చు

మొబైల్ డివైస్‌లు సెన్సార్‌ల ద్వారా ఫిజికల్ ఉపయోగాలు లైట్, టెంపరేచర్ వంటి పర్యావరణ కారకాలు, కాల్ రికార్డులు, జీపీఎస్ ద్వారా లొకేషన్‌ను ట్రాక్ చేయడం వంటివి చేస్తాయి. పబ్లిక్ వై-ఫైలు అన్‌సెక్యూర్డ్‌గా ఉంటే హ్యాకర్లు మన డివైస్‌లను యాక్సెస్ చేసి సోషల్ సెక్యూరిటీ, క్రెడిట్ కార్డ్ వివరాలు తీసుకోవచ్చు. సర్వైలెన్స్ కెమెరాలు ప్రపంచవ్యాప్తంగా 245 మిలియన్లు ఇన్‌స్టాల్ అయి మానిటరింగ్ చేస్తున్నాయి. ఆన్‌లైన్ షాపింగ్ మన షాపింగ్ హ్యాబిట్‌ల ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని రివీల్ చేసి టార్గెటెడ్ యాడ్‌లను ఆన్‌లైన్ వేదికల్లో ప్రదర్శిస్తుంది. హోమ్ డివైస్‌లు గూగుల్ హోమ్, అలెక్సా వంటివి క్వెరీలు, సంభాషణలను రికార్డ్ చేస్తాయి. వీటిని యాక్సెస్ చేసి డిలీట్ చేయవచ్చు. డిలీట్ చేయకుంటే ప్రైవసీ రిలేటెడ్ ఇష్యూస్ కూడా తలెత్తవచ్చు. మొత్తానికి ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న ఈ రోజుల్లో ప్రైవసీ గురించి పెద్దగా పట్టింపులు లేకపోవడం, నార్మలైజ్ అనుకోవడం వంటి అభిప్రాయంతో ఉన్నవారికి సమస్య ఏం లేదు. ప్రతీ విషయాన్ని గోప్యతగా భావించేవారికి మాత్రం స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా వేదికలు కూడా భద్రతను కల్పించలేవమో!!

## మీరు ఇలా చేశారంటే ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ ఉండదు.. పన్ను ఆదా చేసే 7 మార్గాలు

మన సంపాదనలో కొంత మొత్తం ఆదాయపు పన్ను శాఖకు వెళ్తుంది. వచ్చిన లాభాలలో ట్యాక్స్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. అయితే చాలా మంది అధిక మొత్తంలో ట్యాక్స్ కడుతున్నామని చెబుతున్నప్పటికీ పన్నును ఆదా చేసుకునే కొన్ని మార్గాలు ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం.. కొంతమంది తమ లాభాలలో కొంత భాగాన్ని ప్రభుత్వానికి ఆదాయపు పన్నుగా చెల్లిస్తుంటారు. అయితే ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించడం వల్ల నష్టపోవాల్సి వస్తుందని బాధపడుతుంటారు. వారు తమ పన్ను విధించదగిన ఆదాయాన్ని తగ్గించుకోవడానికి వివిధ మార్గాలను ప్రయత్నిస్తారు. అయితే మీరు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేని కొన్ని ఆదాయ మార్గాలున్నాయి. పన్ను రహిత ఆదాయాన్ని అర్థం చేసుకోవడం వల్ల మీ ప్రణాళిక మెరుగుపడుతుంది. మీ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని నిలుపుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. వ్యవసాయ ఆదాయం నుండి కొన్ని ప్రభుత్వ పొదుపు పథకాల వరకు భారతదేశ పన్ను చట్టాలు సమాజంలోని వివిధ వర్గాలకు ప్రయోజనం చేకూర్చే అనేక మినహాయింపులను అందిస్తున్నాయి. భారతదేశంలో పూర్తిగా పన్ను రహితంగా ఉన్న ఏడు ప్రధాన ఆదాయ వనరుల గురించి తెలుసుకుందాం.




**వ్యవసాయ ఆదాయం:** భారతదేశంలో వ్యవసాయ భూమిని సాగు చేయడం ద్వారా వచ్చే ఆదాయం సెక్షన్ 10(1) ప్రకారం పూర్తిగా పన్ను రహితంగా ఉంటుంది. ఇందులో వ్యవసాయ భూమి నుండి అద్దె, కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు వంటి పంటల అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం, గ్రామీణ వ్యవసాయ భూమిని అమ్మడం ద్వారా వచ్చే లాభాలు ఉన్నాయి. అయితే విదేశీ భూమి నుండి వచ్చే వ్యవసాయ ఆదాయం భారతదేశంలో పూర్తిగా పన్ను విధిస్తారు.

**భాగస్వామ్య లాభాలు:** మీరు భాగస్వామ్య సంస్థ లేదా పరిమిత బాధ్యత భాగస్వామ్యం (ాఅఎఔవఎ ాఖుఎఅశ్రీఔఎ ్ఖుతీఅవతీంష్ట్రఱజూ) నుండి లాభాలలో మీ వాటాను పొందినప్పుడు ఆ సంస్థ ఇప్పటికే దాని మొత్తం ఆదాయంపై పన్ను చెల్లించినందున సెక్షన్ 10(2ఎ) ప్రకారం అది పూర్తిగా పన్ను రహితంగా ఉంటుంది. ఇది డబుల్ టాక్సేషన్‌ను నివారిస్తుంది. అయితే, ఇది లాభాల విభజనకు మాత్రమే వర్తిస్తుంది. భాగస్వాములకు చెల్లించే జీతం, వడ్డీ లేదా వేతనం పన్ను విధించదగినవిగానే ఉంటాయి.

**పీపీఎఫ్:** పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ 7.1% వార్షిక వడ్డీని అందిస్తుంది. ఇది కాంపౌండ్ చేసి ఉంటుంది. అలాగే మినహాయింపు-మినహాయింపు-మినహాయింపు (జుఇవఎజ్ జుఇవఎజ్ జుఇవఎజ్-జుజుజు) స్థితితో పూర్తిగా పన్ను రహితంగా ఉంటుంది. పాత పన్ను విధానంలో సంవత్సరానికి రూ.1.5 లక్షల వరకు విరాళాలు సెక్షన్ 80జి కింద పన్ను మినహాయింపుకు అర్హులు. వార్షిక విరాళాలపై సంపాదించిన వడ్డీ పన్ను రహితంగా ఉంటుంది. అలాగే 15 సంవత్సరాల తర్వాత మెచ్యూరిటీ మొత్తం కూడా పన్ను రహితంగా ఉంటుంది.

**సుకన్య సమృద్ధి యోజన:** ప్రభుత్వ కుమార్తెల కోసం ఈ పథకం సంవత్సరానికి 8.2% వడ్డీ రేటును అందిస్తుంది. జుజుజు కేటగిరీ కింద పూర్తిగా పన్ను రహితంగా ఉంటుంది. తల్లిదండ్రులు సంవత్సరానికి రూ.250,000 నుండి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. అలాగే సెక్షన్ 80జ కింద పన్ను మినహాయింపును పొందవచ్చు. సంపాదించిన వడ్డీ పూర్తిగా పన్ను రహితంగా ఉంటుంది. 21 సంవత్సరాల తర్వాత మెచ్యూరిటీ మొత్తం కూడా పన్ను రహితంగా ఉంటుంది. మీ కుమార్తెకు 10 సంవత్సరాలు నిండే వరకు మీరు ఈ ఖాతాను తెరవవచ్చు.

**విద్య స్కాలర్‌షిప్:** విద్య కోసం స్కాలర్‌షిప్‌లు సెక్షన్ 10(16) ప్రకారం పూర్తిగా పన్ను రహితంగా ఉంటాయి. అలాగే మొత్తంపై ఎటువంటి పరిమితి లేదు. ఇది ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, విద్యా సంస్థలు లేదా అంతర్జాతీయ వనరుల నుండి వచ్చే స్కాలర్‌షిప్‌లకు వర్తిస్తుంది. విదేశీ స్కాలర్‌షిప్‌లు భారతదేశంలో కూడా పన్ను రహితంగా ఉంటాయి. కొన్ని ప్రభుత్వ అధికారుల నుండి అవార్డులు, బహుమతులు కూడా సెక్షన్ 10(17ఎ) ప్రకారం పన్ను రహితంగా ఉంటాయి.

**జీవిత బీమా మెచ్యూరిటీ:** జీవిత బీమా మెచ్యూరిటీ మొత్తం సెక్షన్ 10(10డి) కింద కొన్ని షరతులకు లోబడి పన్ను రహితంగా ఉంటుంది. ఏప్రిల్ 1, 2023 తర్వాత జారీ చేసిన నాన్-యూలిప్ పాలసీలకు, వార్షిక ప్రీమియం రూ.5 లక్షలకు మించకూడదు. ఫిబ్రవరి 1, 2021 తర్వాత జారీ చేసిన ఉ మొత్తం వార్షిక ప్రీమియం రూ.2.5 లక్షలు లేదా అంతకంటే తక్కువ ఉంటే పన్ను రహితంగా ఉంటాయి.

**గ్రాట్యుటీ:** గ్రాట్యుటీ పదవీ విరమణ లేదా పదవీ విరమణ సమయంలో పొందే ఏకమొత్తం చెల్లింపు. సెక్షన్ 10(10) ప్రకారం పన్ను రహితం. ప్రైవేట్ రంగ ఉద్యోగులకు రూ.20 లక్షల వరకు గ్రాట్యుటీ పూర్తిగా పన్ను రహితం. ప్రభుత్వ ఉద్యోగులు వారి మొత్తం గ్రాట్యుటీపై పన్ను నుండి పూర్తిగా మినహాయింపు పొందుతారు. గరిష్ట పరిమితి లేదు. అర్హతకు కనీసం 5 సంవత్సరాల నిరంతరంగా ఉద్యోగంలో ఉండాల్సి ఉంటుంది.

## వాహనదారులకు భారీ ఊరట..
## ఫిబ్రవరి 1 నుంచి ఆ ప్రక్రియకు NHAI మంగళం!




కేవైసీ ప్రక్రియ నిలిపివేసినప్పటికీ వాహన యజమానులు తమ కారు రిజిస్ట్రేషన్, ఇతర పత్రాలు సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకోవాలి. డిజిటల్ ధృవీకరణ సమయంలో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే ఫీజుల్లో జాప్యం జరిగే అవకాశం కావచ్చు. ఈ చర్య హైవే ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. అలాగే.. హైవేలోని టోల్ ప్లాజాల వద్ద పొడవైన లైన్లతో ఇబ్బంది పడుతున్న ప్రతి కారు యజమానికి గుడ్‌న్యూస్ ఉంది.కార్లు, జీపులు, వ్యాన్ల కోసం కొత్త ఫాస్ట్‌ట్యాగ్‌లను జారీ చేయడానికి 'మీ వాహనాన్ని తెలుసుకోండి' (ఖఅశీష్ శీబతీ ఎవప్ఱఛిశ్రీఎ-ఖ్వ) ప్రక్రియను ఫిబ్రవరి 1, 2026 నుండి నిలిపివేస్తున్నట్లు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) ప్రకటించింది. గతంలో ఈ తనిఖీ తప్పనిసరి ఉండేది. దీని వలన యాక్టివేషన్ తర్వాత కూడా గంటల తరబడి ఫాలో-అప్, ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కొత్త ఫాస్ట్‌ట్యాగ్‌లను కొనుగోలు చేసే వారు ఇకపై ఈ ఇబ్బందిని భరించాల్సిన అవసరం లేదు.

**కొత్త నిబంధనల్లో ఏమి మారుతుంది?**

ఫిబ్రవరి 1, 2026 తర్వాత కొత్త కారు ఫీజుల్లు కొనుగోలు చేసినప్పుడు ఖ్వ వాలిడేషన్ గడువు ముగుస్తుంది. బ్యాంకులు ముందుగా వాహన వివరాలను వాహన డేటాబేస్‌తో తనిఖీ చేస్తాయి. అలాగే అవి చెల్లుబాటు అయితేనే యాక్టివేషన్ జరుగుతుంది. మునుపటిలాగే యాక్టివేషన్ తర్వాత వెరిఫికేషన్ ఫీచర్ నిలిపివేయబడుతుంది. వాహన డేటా అందుబాటులో లేకపోతే ఆర్‌సి (రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్) ఉపయోగించి వెరిఫికేషన్ అవసరం అవుతుంది. బ్యాంక్ పూర్తి బాధ్యత తీసుకుంటుంది. ఆన్‌లైన్ కొనుగోలు చేసిన ఫీజులకు కూడా ఇదే నియమాలు వర్తిస్తాయి. ఈ మార్పు లక్షలాది మంది డ్రైవర్ల సమయం, ఇంధనాన్ని ఆదా చేస్తుంది. ప్రస్తుతం జారీ చేసిన కార్ ఫాస్ట్‌ట్యాగ్‌లకు కూడా సాధారణ ఖ్వ అవసరం లేదు. ఎటువంటి ఫిర్యాదులు లేకపోతే తనిఖీలు అవసరం లేదు. అయితే, ఫాస్ట్‌ట్యాగ్ వదులుగా ఉన్నట్లు, తప్పుగా జారీ చేసినట్లు లేదా దుర్వినియోగం అయినట్లు తేలితే ఖ్వ అవసరం అవుతుంది. గతంలో ప్రతి ఒక్కరూ అసౌకర్యాన్ని భరించాల్సి వచ్చేది.

**గమనించవలసిన విషయాలు**

ప్రక్రియ నిలిపివేసినప్పటికీ వాహన యజమానులు తమ కారు రిజిస్ట్రేషన్, ఇతర పత్రాలు సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకోవాలి. డిజిటల్ ధృవీకరణ సమయంలో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే ఫీజుల్లో జాప్యం జరిగే అవకాశం కావచ్చు. ఈ చర్య హైవే ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. డిజిటల్ ఇండియా యుగంలో ఫీజుల్లు ఇప్పటికే 98% టోల్ వసూలను డిజిటలైజ్ చేసింది. ఎల్లప్పుడూ మీ బ్యాలెన్స్‌ను తనిఖీ చేయండి. లేకుంటే మీకు రెట్టింపు ఛార్జీ విధించవచ్చు.

## ఈ పని చేయకుంటే అకౌంట్లో రూ.2000 రావు.. స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు ఇంటి నుంచే..



రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. అందులో పీఎం కిసాన్ స్కీమ్ ఒకటి. రైతులకు ఏడాదికి 6000 రూపాయల చొప్పున రైతు ఖాతాలో జమ చేస్తోంది. అయితే రైతులు ఈ ఒక్క పని చేయకుంటే వచ్చే 22వ విడత అందదని గుర్తించుకోండి. అయితే స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు ఇంట్లోనే ఈ పని చేయవచ్చు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన 22వ విడత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. కిసాన్ తదుపరి విడత తేదీని ప్రభుత్వం ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. గత నమూనాల ఆధారంగా 22వ విడత ఫిబ్రవరి 2026లో విడుదల అవుతుందని భావిస్తున్నారు. ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే ఖ్వ పూర్తయిన రైతులకు మాత్రమే ఈ పీఎం కిసాన్ నిధులు అందుతాయి. ఈ తప్పనిసరి ప్రక్రియను పూర్తి చేయని రైతులకు వారి వాయిదాలు నిలిపివేయబడతాయి. మీరు ఇంటి నుండే పీఎం కిసాన్ ఇ-కేవైసీని కూడా పూర్తి చేయవచ్చు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన (పీఎం కిసాన్) అనేది వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ నిర్వహించే కేంద్ర ప్రభుత్వ పథకం. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా ఉన్న రైతులు మొత్తం రూ.6,000 వార్షిక సహాయాన్ని పొందుతారు. ఇది రూ.2,000 చొప్పున మూడు సమాన వాయిదాలలో పంపిణీ అవుతుంది. ఈ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. మోసం జరిగే అవకాశాలు ఉండవు.

**ఉపయోగించి ఇంటి నుండే పీఎం కిసాన్ ఇ-కేవైసీ ఎలా చేయాలి?**

ఓటీపీ ఆధారిత ఇ-కేవైసీని నిర్వహించడానికి రైతులు వారి ఆధార్‌తో లింక్ చేయబడిన యాక్టివ్ మొబైల్ నంబర్‌ను కలిగి ఉండాలి.

**pmkisan.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి**

**ఫార్మర్స్ కార్నర్‌కి వెళ్లి "ఇకేవైసీ" పై క్లిక్ చేయండి.**

**మీ 12-అంకెల ఆధార్ నంబర్‌ను నమోదు చేసి సెర్చ్ చేయండి.**

**ఆధార్‌తో లింక్ చేసిన మొబైల్ నంబర్‌ను నమోదు చేసి +ఓటీపీపై క్లిక్ చేయండి.**

**మీ మొబైల్‌కు వచ్చిన ఓటీపీని నమోదు చేసి సమర్పించండి.**

**విజయవంతం అయిన వెంటనే స్థితి అప్‌డేట్ అవుతుంది.**

**పీఎం కిసాన్ జాబితాలో పేరు ఉందో లేదో ఎలా తనిఖీ చేయాలి?**

ముందుగా https://pmkisan.gov.in/home-new.aspx వెబ్‌సైట్‌కి వెళ్లండి. అక్కడ మీరు రైతు కార్నర్ విభాగంలో లబ్ధిదారుల జాబితా ఎంపికను కనుగొంటారు. మీ రాష్ట్రాన్ని ఎంచుకోండి. ఆపై మీ జిల్లా, బ్లాక్, గ్రామాన్ని ఎంచుకోండి. ఆపై నివేదిక పొందండిపై క్లిక్ చేయండి. పూర్తి జాబితా స్క్రీన్‌పై కనిపిస్తుంది.

## ఇది బంగారు భూమి..!
## కడుపు నిండా పసిడి నిక్షేపాలే..
## ఎక్కడ తవ్వినా గుట్టలు గుట్టలుగా..




బంగారం దాని ప్రకాశం, పెట్టుబడి విలువ, సాంస్కృతిక ప్రాముఖ్యతతో ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందింది. ఈ కథనం బంగారం ధర పెరుగుదలకు కారణాలు, 'బంగారు భూమి'గా పిలవబడే ఘనా వంటి దేశాల ప్రత్యేకతలు, భారతదేశంలో బంగారం వినియోగం ప్రాధాన్యతను వివరిస్తుంది. దుబాయ్ వంటి అపోహలను తొలగించి, ప్రపంచంలో అత్యధికంగా బంగారాన్ని ఉత్పత్తి చేసే దేశాలపై వెలుగునిస్తుంది. బంగారం ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన లోహాలలో ఒకటి. దాని ప్రకాశవంతమైన పసుపు మెరుపు ఎప్పుడూ మనకరకారం. అందుకే వేలాది సంవత్సరాలుగా బంగారం విలాసం, రాచరికానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. బంగారం ఇప్పుడు అందం కోసం మాత్రమే కాదు.. మంచి పెట్టుబడి సాధనంగా మారింది. ఒక దేశంలోని బంగారు గనుల సంఖ్యను ఉపయోగించి దాని ఆర్థిక స్థితిని నిర్ణయించవచ్చు. అలాంటి ప్రపంచంలో అత్యధికంగా బంగారాన్ని ఉత్పత్తి చేసే దేశాలు ఏవి..? బంగారు భూమి అని ఏ ప్రదేశాన్ని పిలుస్తారు? ఆ వివరాల్లోకి వెళితే భారతదేశంలో బంగారాన్ని ఆభరణాల కోసం మాత్రమే కాకుండా, సాంస్కృతిక, మతపరమైన సంప్రదాయాలలో కూడా ఒక ముఖ్యమైన భాగం. అది పెళ్లి అయినా లేదా పండుగ అయినా ప్రతి సందర్భానికి బంగారాన్ని శుభప్రదంగా భావిస్తారు. అందుకే భారతదేశం అతిపెద్ద బంగారు వినియోగదారులలో ఒకటిగా పరిగణించబడుతుంది. అయితే, దుబాయ్ వంటి గల్ఫ్ దేశాలలో బంగారం ఎక్కువగా ఉత్పత్తి అవుతుందని అందరూ అనుకుంటారు..కానీ, అది వాస్తవం కాదు.. అక్కడ కొనుగోలు చేయడం చౌకగా ఉంటుంది. కానీ, వాస్తవికత చాలా భిన్నంగా ఉంటుంది. ఘనాను బంగారు భూమి అని పిలుస్తారు. పశ్చిమ ఆఫ్రికాలో ఉన్న ఘనా, దాని విభిన్న బంగారు వనరులు, వృద్ధి చెందుతున్న వాణిజ్యం కారణంగా అరబ్ వ్యాపారులు ఘనాకు ఆ పేరు పెట్టారు. బంగారం ఈ ప్రాంత అత్యంత ముఖ్యమైన వస్తువుగా మారింది. అంతేకాకుండా జపాన్ లోని సాడో ద్వీపాన్ని కూడా ఎడో కాలంలో బంగారు భూమిగా పిలిచేవాళ్లు. ఎందుకంటే ఈ ప్రదేశం ఆ సమయంలో జపాన్ మొత్తం బంగారు ఉత్పత్తిలో దాదాపు సగం ఉత్పత్తి చేసేది. అపారమైన సంపదకు, బంగారానికి నిలయంగా ఉండే ఇండోనేషియాలోని ఒకప్పటి శ్రీవిజయ నగరాన్ని కూడా బంగారు ద్వీపంగా పరిగణించేశాళ్లు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు, స్టాక్ మార్కెట్ గందరగోళం బంగారంపై తీవ్రమైన ప్రభావం చూపే అంశాలుగా మారుతున్నాయి. సురక్షితమైన పెట్టుబడి వెతుకుతున్న పెట్టుబడిదారులు గోల్డ్‌పై ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఫలితంగా బంగారం ధర క్రమంగా కొత్త శిఖరాలకు చేరుకుంటోంది.

## పొరపాటున కూడా ఈ 3 విషయాల కోసం వ్యక్తిగత రుణం తీసుకోకండి..
## అప్పుల ఊబిలో చిక్కుకుంటారు!




ఖరీదైన మొబైల్ ఫోన్, లగ్జరీ గాడ్జెట్లు లేదా విదేశీ పర్యటన కోసం వ్యక్తిగత రుణం తీసుకోవడం ఒక సాధారణ తప్పు. అత్యవసర ఖర్చు తలెత్తి డబ్బు భరించలేనప్పుడు మాత్రమే వ్యక్తిగత రుణం తీసుకోవాలి. ఒకదానిని నెరవేర్చుకోవడానికి మాత్రమే.. వ్యక్తిగత రుణాలు నేడు అత్యంత సులభమైన క్రెడిట్ రూపంగా మారాయి. మంచి జీతం, మంచి క్రెడిట్ స్కోర్, కొన్ని ప్రాథమిక పత్రాలతో బ్యాంకులు నిమిషాల్లోనే రుణాలను ఆమోదిస్తాయి. ఎటువంటి హామీ లేదా భద్రత అవసరం లేదు. అందుకే ఇది అసురక్షిత రుణాల వర్గంలోకి వస్తుంది. కానీ ఈ సౌలభ్యం తరచూగా ప్రజలను తప్పుడు నిర్ణయాలు తీసుకునేలా చేస్తుంది. మీ వ్యక్తిగత రుణ నిధులను దుర్వినియోగం చేయడం, అవి వ్యక్తిగతమైనవని భావించి, మీ ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. వ్యక్తిగత రుణం తీసుకునేటప్పుడు మీరు ఖచ్చితంగా నివారించాల్సిన మూడు విషయాలు ఇక్కడ తెలుసుకుందాం. వ్యక్తిగత రుణం అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే ఏ ఉద్దేశానికైనా ఉపయోగించవచ్చు. మీరు డబ్బును ఎక్కడ ఖర్చు చేస్తారో బ్యాంక్ మిమ్మల్ని అడగదు. అయితే వ్యక్తిగత రుణ వడ్డీ రేట్లు అనేక ఇతర పథకాల కంటే గణనీయంగా ఎక్కువగా ఉంటాయని గమనించండి. అందుకే దుర్వినియోగం రుణ ఉచ్చుకు దారితీస్తుంది.

**1. పాత అప్పులు తిరిగి చెల్లించడానికి వ్యక్తిగత రుణం:**

చాలా మంది ఒక రుణాన్ని తీర్చడానికి మరొక రుణం తీసుకుంటారు. ఇది సులభంగా అనిపించవచ్చు. కానీ వాస్తవానికి ఇది చాలా ప్రమాదకరమైన నిర్ణయం. అప్పు తీర్చడానికి వ్యక్తిగత రుణం తీసుకోవడం సమస్యను పరిష్కరించదు. బదులుగా దానిని పొడిగిస్తుంది. వ్యక్తిగత రుణాలు ఖరీదైనవి. అలాగే వాటి ఈఎంఐలు మీ జేబుకు భారీ నష్టం కలిగించవచ్చు. ఏ కారణం చేతనైనా మీరు ఈ ఈఎంఐలను తిరిగి చెల్లించలేకపోతే మీ క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది. భవిష్యత్తులో రుణం పొందడం మరింత కష్టతరం అవుతుంది.

**2. స్టాక్ మార్కెట్లో డబ్బు పెట్టుబడి పెట్టడానికి**

వ్యక్తిగత రుణం ఉపయోగించి షేర్లను కొనడం చాలా పెద్ద ప్రమాదం. స్టాక్ మార్కెట్ లాభదాయకంగా, నష్టకరంగా ఉంటుంది. మీరు రుణంతో పెట్టుబడి పెడితే మార్కెట్ పడిపోతే మీరు రెట్టింపు దెబ్బను ఎదుర్కొంటారు. స్టాక్ మార్కెట్‌లో నష్టం, వ్యక్తిగత రుణ ఈఎంఐ భారం ఉంటుందని గుర్తుంచుకోండి. మీరు ఎల్లప్పుడూ మీకు వెంటనే అవసరం లేని డబ్బుతో పెట్టుబడి పెట్టాలి. అప్పుగా తీసుకున్న డబ్బుతో షేర్లను కొనడం తెలివైనది కాదు.

**3. ఖరీదైన అభిరుచులను నెరవేర్చుకోవడానికి..**

ఖరీదైన మొబైల్ ఫోన్, లగ్జరీ గాడ్జెట్లు లేదా విదేశీ పర్యటన కోసం వ్యక్తిగత రుణం తీసుకోవడం ఒక సాధారణ తప్పు. అత్యవసర ఖర్చు తలెత్తి డబ్బు భరించలేనప్పుడు మాత్రమే వ్యక్తిగత రుణం తీసుకోవాలి. ఒకదానిని నెరవేర్చుకోవడానికి మాత్రమే తీసుకున్న రుణం మీకు సంవత్సరాల తరబడి ఈఎంఐల భారాన్ని మోపుతుందని గుర్తించుకోండి. మీ ఆర్థిక సమస్య ఈ రోజు నెరవేరవచ్చు. కానీ అప్పు చాలా కాలం పాటు ఉంటుంది.

**వ్యక్తిగత రుణం తీసుకోవడం ఎప్పుడు సరైనది?**
**వైద్య అత్యవసర పరిస్థితి**
**ముఖ్యమైన గృహ ఖర్చులు**
**విద్య లేదా నైపుణ్యాల పెంపుదల**
**వేరే మార్గం లేని అత్యవసర పరిస్థితిలో**

ఈ పరిస్థితులలో మీ ఆదాయానికి అనుగుణంగా EMI ఉంటే వ్యక్తిగత రుణం సహాయకరంగా ఉంటుంది.

# మూడు పదుల వయసులోనే ముంచుకొస్తున్న ఊబకాయం కారణమిదే..

ఐదారేండ్ల క్రితంతో పోలిస్తే ప్రస్తుతం 57 మంది అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.

47 మంది అధిక బరువు పెరగడానికి ఇదే ప్రధాన కారణమని భావిస్తున్నారు.

మూడు పదుల వయసులోనే ముంచుకొస్తున్న ఊబకాయం..! కారణమిదే..



ఊబకాయం ఒకప్పుడు ఈ సమస్య చాలా తక్కువ మందిలో కనిపించేది. 40 ఏండ్లు దాటినవారిలోనే అధికంగా ఉండేది. కానీ ఇటీవల రోజు రోజుకూ పెరుగుతోందని, అది కూడా 30 ఏండ్లు దాటినవారిలో ఎక్కువగా కనిపిస్తోందని ఫిట్‌నెస్ నిపుణులు అంటున్నారు. పలు ఇతర కూడా ఇదే పేర్కొన్నాయి. మూడు పదుల వయసులోనే ఊబకాయం లేదా అధిక బరువు పెరగడానికి నిశ్చల జీవనశైలితోపాటు అధిక మానసిక ఒత్తిడే ప్రధాన కారణమని పేర్కొన్నది. ఐదారేండ్ల క్రితంతో పోలిస్తే ప్రస్తుతం 57 మంది ప్రజలు, ముఖ్యంగా యువత అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇందులో 47 శాతానికి పైగా తాము మెంటల్‌స్ట్రెస్ కారణంగానే అధిక బరువు పెరుగుతున్నామని భావిస్తున్నట్లు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ఇక అధిక ఒత్తిడికి గల కారణాలను విశ్లేషించిన నిపుణులు.. ప్రతీ 10 మందిలో 4 ఇనాక్టివ్ సిట్టింగ్, ఓవర్ థింకింగ్ వల్ల అధిక ఒత్తిడిని అనుభవిస్తున్నట్లు గుర్తించారు. మరో 30 మంది భోజనం సమయానికి తినకపోవడం, సరైన పోషకాలు అందకపోవడం కారణంగా ఒత్తిడికి గురవుతున్నారు. అయితే ఆయా సందర్భాల్లో పలువురు ఎదుర్కొంటున్న మెంటల్ స్ట్రెస్, వారి సామాజిక జీవితంపై కూడా ప్రభావం చూపుతోంది. 44 మందిలో వర్క్ అండ్ లైఫ్‌పై ప్రభావం చూపుతోంది. అలాగే డబ్బు సంపాదించే క్రమంలో 36 మంది, ఉద్యోగాలు చేసేచోట 34 మంది తరచుగా స్ట్రెస్‌కు గురవుతున్నారు. అధిక ఒత్తిడితో అధిక బరువు పెరుగుతున్నామని భావిస్తున్న ప్రతీ నలుగురిలో ఒకరు దాని నుంచి బయటపడతామా లేదా అని కూడా నిరంతరం ఆందోళన చెందుతున్నారు. 46 మంది ఒత్తిడి కారణంగా నిద్రను, 37 మంది ఏకాగ్రతను కోల్పోతున్నారు. 30 మందిలో ప్రెజర్ పెరుగుతుండగా, ప్రతీ 10 మందిలో 4 క్రానిక్ స్ట్రెస్‌ను అనుభవిస్తున్నారు. దీంతోపాటు ఒత్తిడివల్ల చాలా మంది సాధారణంకంటే 5 నుంచి 7 కిలలో బరువు పెరుగుతున్నారు. కాబట్టి ఈ సమస్య నుంచి బయటపడాలంటే.. ఒత్తిడిని తగ్గించుకోవాలని, ఒత్తిడి రహిత దిన చర్యలను, ఆహారపు అలవాట్లను, జీవన శైలిని అలవర్చుకోవాలని, తరచుగా శారీరక శ్రమ ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు.

# కివీస్‌తో వన్డే పోరుకు సై అంటున్న విరాట్, రోహిత్ వడోదరలో ముమ్మర సాధన

భారత స్టార్ ప్లేయర్లు అయిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు

వన్డే మినహా అన్ని ఫార్మట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే.



**కివీస్‌తో వన్డే పోరుకు సై అంటున్న విరాట్, రోహిత్.. వడోదరలో ముమ్మర సాధన**

భారత స్టార్ ప్లేయర్లు అయిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు వన్డే మినహా అన్ని ఫార్మట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారు కేవలం వన్డే మ్యాచుల్లో మాత్రమే ఆడుతుండటంతో.. రేపటి నుంచి న్యూజిలాండ్ తో జరిగే వన్డే మ్యాచులపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో వడోదరలోని బీసీఏ స్టేడియంలో జరగనున్న భారత్-న్యూజిలాండ్ మొదటి వన్డే మ్యాచ్ కోసం టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ ముమ్మరంగా సన్నద్ధమవుతున్నారు. బీసీసీఐ విడుదల చేసిన వీడియోలో వీరిద్దరూ నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్న దృశ్యాలు కనిపించాయి. విరాట్ కోహ్లీ తన స్టైలిష్ ఆఫ్-డ్రైవ్‌లతో అలరించగా, రోహిత్ శర్మ లెగ్-గ్లాన్స్, ఇతర షాట్లను ప్రాక్టీస్ చేశారు. బ్యాటింగ్‌తో పాటు వీరిద్దరూ ఫీల్డింగ్ డ్రిల్స్, క్యాచింగ్ ప్రాక్టీస్, రన్నింగ్‌లోనూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనే క్యాప్షన్‌తో బీసీసీఐ ఈ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌తో విరాట్, రోహిత్‌లు తిరిగి జట్టులోకి వస్తుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. డిసెంబర్‌లో దక్షణాఫ్రికా సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన విరాట్ కోహ్లీ, ఆపై విజయ్ హజారే ట్రోఫీలోనూ ఢిల్లీ తరపున ఆడి తన ఫామ్‌ను నిరూపించుకున్నారు. మరోవైపు, వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 స్థానంలో ఉన్న రోహిత్ శర్మ కూడా ప్రోటీస్ సిరీస్. విజయ్ హజారే ట్రోఫీలో మంచి స్కోర్లు సాధించి జోరుమీదున్నాడు. 2027 వన్డే ప్రపంచ కప్ దృష్టిలో ఉంచుకుని, వీరిద్దరూ ఈ సిరీస్‌లోనూ తమ సత్తా చాటాలని భావిస్తున్నారు.

# పండుగ రోజుల్లోనే అధిక అలసట.. గుండె దడ దడ! ఎందుకిలా?

పండుగ సెలవులను బాగా ఎంజాయ్ చేయాలనుకుంటారు కొందరు. కానీ.. చివరికి గుండె దడ మొదలవుతుంది. ఏదో ఒక అనారోగ్యంతో నిరాశకు గురవుతుంటారు. ఎందుకో తెలుసా?

పండుగ రోజుల్లోనే అధిక అలసట.. గుండె దడ దడ! ఎందుకిలా?

మీరెప్పుడైనా గమనించారా? ప్రతి రోజూ హుషారుగా కనబడే కొందరు పండుగ రోజుల్లో సిక్ అవుతుంటారు. ఉద్యోగాలకు, వివిధ పనులకు వెళ్లినా అలసిపోని వారు కూడా హాలిడేఅబశ్రీశ్రీస్‌లలో డల్ అయిపోతుంటారు. సెలవులను ఎంతో ఎంజాయ్ చేయాలనుకుంటారు కానీ.. చివరికి గుండె దడ మొదలవుతుంది. ఏదో ఒక అనారోగ్యంతో నిరాశకు గురవుతుంటారు. ఇలా సెలవు రోజుల్లో మాత్రమే తలెత్తే అనారోగ్య సమస్యల్లో ఎక్కువగా హార్ట్ రిలేటెడ్ ఇష్యూస్ ఎక్కువగా ఉంటున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే వాటిని 'హాలిడే హార్ట్ సిండ్రోమ్'గా పేర్కొంటున్నారు. అసలు ఈ సమస్య ఎందుకు వస్తుంది? ఎలా బయటపడాలో ఇప్పుడు తెలుసుకుందాం.

## ఎందుకని ఇలా..?

హాలిడే హార్ట్ సిండ్రోమ్‌ను చిన్న రుగ్మతగా భావిస్తుంటారు చాలా మంది. నిజమే కానీ.. మరీ నిర్లక్ష్యం చేస్తే కొన్నిసార్లు అది గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రాణాంతక సమస్యగానూ మారవచ్చు. తీవ్రతను బట్టి ట్రీట్మెంట్ కూడా అవసరం కావచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇక హాలిడే లేదా పండుగ రోజుల్లోనే ఇది ఎందుకని ఎక్కువగా వస్తుందంటే.. ప్రత్యేక కారణాలు ఉన్నాయి. ఏంటంటే.. చాలామంది సెలవులు, పండుగలు, పంక్షన్లు, వివిధ ప్రత్యేక సందర్భాల్లోనే ఆల్కహాల్, వివిధ పానీయాలు ఎక్కువగా తాగడం, రకరకా ఆహారాలు, స్వీట్స్ వంటివి తినడం చేస్తుంటారు. ఈ పరిస్థితి గుండె వేగంగా కొట్టుకోవడానికి దారితీస్తుంది. అప్పటికే గుండె జబ్బులు ఉన్నవారికి ఆ సందర్భంలో అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్, స్ట్రోక్ వంటి వచ్చే అవకాశాన్ని మరింత పెంచుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

## ఏం జరుగుతుంది? ఏం చేయాలి?

పండుగ రోజుల్లో లేదా సెలవు రోజు తీసుకునే ఆల్కహాల్, ఇతర పానీయాలు, ఆహారాల వల్ల అందరూ గుండెకు సంబంధించి ఒకే విధమైన సమస్యను ఎదుర్కొంటారని కూడా చెప్పలేం. కొందరికి హార్ట్ బర్న్, కడుపులో ఉబ్బరం, వాంతులు, విరేచనాలు, తలనొప్పి వంటి సమస్యలు తలెత్తవచ్చు. మధుమేహం ఉన్నవారికి రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ పెరిగి, బ్లడ్ ప్రెజర్ అధికమై ఇబ్బందులు ఏర్పడుతుంటాయి. ఆహారాలు సరిపడక కొందరు ఫుడ్ పాయిజనింగ్‌కు గురవుతుంటారు. ఇవన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో గుండెపై ప్రభావం చూపుతుండటం కారణంగా వైద్య నిపుణులు ఆ సందర్భంలో ఏర్పడే సమస్యలను 'హాలిడే హార్ట్ సిండ్రోమ్ణగా పేర్కొంటారు. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే సెలవు రోజుల్లో, పండుగ రోజుల్లో కూడా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను మెయింటైన్ చేయాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# చరిత్ర సృష్టించిన హర్మన్?ప్రీత్- తొలి మ్యాచ్?లో రికార్డులే రికార్డులు

మహిళల ప్రీమియర్ లీగ్- ఆర్సీబీ శు

భారంభం- తొలి రోజే నమోదైన పలు రికార్డులు




ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్?ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యధిక పరుగులు బాదిన భారత క్రికెటర్?గా నిలిచింది. ?తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్?లో 20 పరుగులు చేసిన హర్మన్ ఈ రికార్డు సాధించింది. ఈ క్రమంలోనే యంగ్ బ్యాటర్ షఫాలీ వర్మను హర్మన్ అధిగమించింది. నవీ ముంబయి వేదికగా ముంబయి- ఆర్సీబీ మ్యాచ్?తో ఈ ఎడిషన్ డబ్ల్యూపీఎల్ షురూ అయ్యింది. ఈ మ్యాచ్?లో ముంబయి తొలుత బ్యాటింగ్?కు దిగింది. ఇందులో హర్మన్ దూకుడుగా ఆడే క్రమంలో 20 పరుగులకు పెవిలియన్ చేరింది. అయితే అంతకంటే ముందే 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హర్మన్ ఈ ఘనత అందుకుంది. దీంతో హర్మన్ (871 పరుగులు) డబ్ల్యూపీఎల్?లో అత్యధిక పరుగుల సాధించిన భారత క్రికెటర్?గా నిలిచింది. ఆమె తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ షఫాలీ వర్మ (865 పరుగులు) రెండో స్థానంలో కొనసాగుతోంది. కాగా, 2023లో డబ్ల్యూపీఎల్ ప్రారంభమైంది. ఇందులో హర్మన్ ఇప్పటిదాకా 28 మ్యాచ్?ల్లో 39.59 సగటుతో 871 పరుగులు చేసింది. ఇందులో 8 హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. 95 పరుగులు అత్యధిక స్కోర్?గా ఉంది. అటు షఫాలీ వర్మ 27 మ్యాచ్?ల్లో 36 సగటుతో 865 పరుగులు చేసింది. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే ఓవరాల్?గా ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన లిస్ట్?లో నాట్ సీవర్ టాప్?లో ఉంది. ఆమె 30 మ్యాచ్?ల్లో 1031 పరుగులు చేసింది. అలాగే ఈ టోర్నీలో ఇప్పటిదాకా 1000 రన్స్? మార్క్ అందుకున్న ఏకైక క్రికెటర్? కూడా నాట్ సీవరే.

## టోర్నీలో టాప్ 5 స్కోరర్లు

నాట్ సీవర్ (ముంబయి ఇండియన్స్)- 1031 పరుగులు ఎలిస్ పెర్రీ (ఆర్సీబీ)- 972 పరుగులు మెగ్ లానింగ్ (ఢిల్లీ క్యాపిటల్స్)- 952 పరుగులు హర్మన్?ప్రీత్ కౌర్ (ముంబయి ఇండియన్స్)- 871 పరుగులు షఫాలీ వర్మ (ఢిల్లీ క్యాపిటల్స్)- 865 పరుగులు ఆ బౌలర్?దీ రికార్డే ఇదే మ్యాచ్?లో ఆర్సీబీ బౌలర్ లారెన్ బెల్ కూడా అరుదైన ఘనత సాధించింది. బుల్లెట్?లాంటి బంతులతో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టడంలో సక్సెస్ అయ్యింది. ఆమె నాలుగు ఓవర్ల స్పెల్?లో 3.50 ఎకనామీతో 14 పరుగులే ఇచ్చి 1 వికెట్ తీసుకుంది. ఇందులో ఒక మెయిడెన్ కూడా ఉండడం విశేషం. అలాగే తన స్పెల్?లో ఏకంగా 19 బంతులను డాట్ బాల్స్?గా మలిచింది. ఈ క్రమంలోనే లారెల్ అద్భుత ఘతన అందుకుంది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక ఇన్నింగ్స్?లో అత్యధిక డాట్ బాల్స్ వేసిన రెండో బౌలర్?గా నిలిచింది. అయితే ఈ రికార్డు షబ్నిమ్ ఇస్మాయిల్ పేరిట ఉంది. ముంబయి ఇండియన్స్ తరపున ఇస్మాయిల్ సింగిల్ ఇన్నింగ్స్?లో 20 బంతులను డాట్ బాల్స్?గా మలిచింది. ఇక మ్యాచ్?విషయానికొస్తే, ఆర్సీబీ ఉత్కంఠ విజయం అందుకుంది. 155 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ 7 వికెట్ల నష్టానికి ఓవర్లన్నీ (20) ఆడి అందుకుంది. ముఖ్యంగా ఆఖరి ఓవర్లో 18 పరుగులు చేయాల్సిన దశలో నదైన్ డి క్లెర్క్ (63లి పరుగులు) అద్భుతంగా పోరాడింది. తొలి రెండు బంతులు డాట్? ఆడినా, ఆ తర్వాత నాలుగు బంతులకు వరుసగా 6,4,6,4 బాది ఆర్సీబీకి అద్భుతమైన విజయం అందించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లలో 154-6 స్కోర్ చేసింది. సజీవన్ సజన (45 పరుగులు, 25 బంతుల్లో), నికొలె కేరీ (40 పరుగులు) రాణించారు.

# బరువు తగ్గాలని మందులు వాడుతున్నారా? - ప్రమాదం పొంచి ఉందంటున్న నిపుణులు!

-'జీఎల్?పీ 1 ఎనలాగ్ణ మాత్రలతో బరువు తగ్గినా, మళ్లీ పెరిగే అవకాశం ఉందంటున్న నిపుణులు!



అధిక బరువును తగ్గించుకొని ఫిట్?గా కనిపించడానికి ఒక్కొక్కరూ ఒక్కో ప్రయత్నం చేస్తుంటారు. ఈ క్రమంలో కొంతమంది డైటింగ్, చక్కటి పోషకాహారం తీసుకోవడం, వ్యాయామాలు లాంటివి చేస్తుంటారు. కానీ ఇంకొందరు మాత్రం, ఇంటర్నెట్?లో బరువు తగ్గడానికి వినియోగించే మందుల గురించి ఆరాతీస్తుంటారు. ఈ క్రమంలో సరైన డాక్టర్ల సలహా లేకుండా వాడే మందులే ప్రాణాంతకమవుతాయంటున్నారు నిపుణులు. మంచి అలవాట్లు, చక్కటి వ్యాయామ ప్రణాళికతో చక్కటి శరీరాకృతి సొంతం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం '30 రోజుల్లో 10 కిలోలు తగ్గా, జీరోసైజ్ సాధించేశా, దానికి ఫలానా మందులు వాడా' అంటూ సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ చేస్తున్నారు. వాటిని చూసి కొందరు ఆహారం, వ్యాయామం, జీవనశైలిలో మార్పులతో కాకుండా ఔషధాలతో బరువు తగ్గే ప్రయత్నం చేస్తున్నారు. విశాఖపట్నానికి చెందిన ఓ యువతి ఇదే పద్ధతిని ఫాలో అయ్యింది. 5 కిలోల బరువు పెరగడంతో డాక్టర్?ని సంప్రదిస్తే ఎక్సర్?సైజ్, ఆహారంతో బరువు తగ్గాలని సూచించారు. కానీ, ఆమె ఇంటర్నెట్?లో బరువు తగ్గడానికి వినియోగించే ఔషధాల గురించి తెలుసుకుంది. 'జీఎల్?పీ 1 ఎనలాగ్ణ మాత్రలు వాడింది. రెండు నెలల్లో బరువు కొద్దిగా తగ్గింది. మందులు మానేసిన 4 నెలల్లో మళ్లీ బరువు పెరిగింది. ఎంతలా అంటే ఉండాల్సిన బరువు కంటే ఏకంగా 10 కిలోలు అధికమైంది. తీవ్ర అలసటతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలూ తలెత్తాయి. కాబట్టి బరువు తగ్గడానికి ఈ పద్ధతి ఆరోగ్యానికి అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. అసలు జీఎల్?పీ 1 ఎనలాగ్? అంటే ఏంటి? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.

## జీఎల్?పీ1 ఎనలాగ్స్ అంటే :

'జీఎల్?పీ 1 ఎన్?లాగ్ణ ఓ ఔషధం. ఇది 'జీఎల్?పీ' అనే హార్మోన్?పై నేరుగా పనిచేసి షుగర్ వ్యాధిని నియంత్రిస్తుంది. ఈ ఔషధం, ఆకలిని తగ్గించేస్తుందట. కొంచెం తినగానే ఎక్కువ తిన్నట్టు అనిపిస్తుంది. జీర్ణక్రియ కూడా నెమ్మదిస్తుంది. దీంతో ఇన్సులిన్? పనితీరు మెరుగై షుగర్ స్థాయిలు అదుపులోకి వస్తాయి. దీనివల్ల బరువు కూడా తగ్గవచ్చని తేలడంతో ఒబెసిటీతో బాధపడేవారు ఈ ఔషధాన్ని వినియోగిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, షుగర్, ఒబెసిటీ.. రెండూ ఉన్నవారిలో ఇది బాగా పనిచేస్తుందంటున్నారు. అయితే దీనిని డాక్టర్ల సలహా లేకుండా వాడకూడదట. కానీ, కొందరు యువత ప్రిస్క్రిప్షన్ లేకుండా, ఇష్టానుసారంగా మెడికల్ షాపుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. బరువు తగ్గించుకోవడానికి మూడు లేదా నాలుగు ఇంజక్షన్లు తీసుకోవడం, తర్వాత ఆపేయడం చేస్తున్నారు. ఫలితంగా, తాత్కాలికంగా బరువు తగ్గినా, మందులు ఆపేయగానే.. ఆకలి రెట్టింపై, ఎక్కువ తినేస్తున్నారు. మళ్లీ బరువు పెరుగుతున్నారు. మందులు వాడి 2 కిలోలు తగ్గితే, ఆపేసిన తర్వాత 5 కిలోలు పెరుగుతున్నారని నిపుణులు చెబుతున్నారు. మందులు ఆపేసిన తర్వాత బరువు తిరిగి పొందడం నెలకు సుమారు 0.3 కిలోలు (0.7 పౌండ్లు) వేగంగా ఉందని అధ్యయనం పేర్కొంది.

## సైడ్? ఎఫెక్ట్?లు చాలా?:

కండర పుష్టి దెబ్బతినే అవకాశం ఉంది.బాగా నీరసంగా అనిపిస్తుంది. కఠిన వ్యాయామాలు చేయలేరు. కడుపు ఉబ్బరం, తేన్పులు, వికారం తీవ్రమైన నీరసం, మలబద్ధకం పోషకాహార లోపం ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికే జీర్ణకోశ సమస్యలున్న వారు ఈ మందులు అసలు తీసుకోకపోవడం మంచిది. ఎక్కువ రోజులు వాడితే కొందరిలో 'ఆప్టిక్ న్యూరెటిస్ణ అనే కంటి సమస్య కూడా వస్తుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. పిల్లలకు ఈ ఔషధాలను వినియోగించడం మంచిది కాదు. థైరాయిడ్ క్యాన్సర్, క్లోమగ్రంథి క్యాన్సర్ ఉన్నవారు కూడా ఈ మందులను వాడొద్దంటున్నారు నిపుణులు. బరువు తగ్గించుకోవడం కోసం 'జీఎల్?పీ-1 ఎనలాగ్ణ ఔషధాలను ఇప్పుడు వినియోగించడం ట్రెండ్?గా మారింది. వీటితో ఎంత వేగంగా బరువు తగ్గుతారో.. ఆపేస్తే అంతకంటే వేగంగా తిరిగి బరువు పెరుగుతారు. దీనివల్ల ప్రయోజనం కంటే, అనర్థాలే ఎక్కువ. 80-90 శాతం మంది యువత ఊబకాయాన్ని సాధారణ పద్ధతుల ద్వారానే తగ్గించుకోవచ్చు. వీరిలో జీవక్రియలు మెరుగ్గా ఉంటాయి. అందుకే సహజసిద్ధంగా బరువు తగ్గించుకునే ప్రయత్నం చేయాలే తప్ప, ఇలాంటి మందుల జోలికి వెళ్లొద్దు. ఒకవేళ ఊబకాయంతో ఇబ్బంది పడుతుంటే, వైద్యుడి సలహా మేరకు మాత్రమే వాడాలి- డాక్టర్ రాకేశ్ కలపాల, ఏఐజీ హాస్పిటల్స్?లో సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్

## సహజ మార్గాలే మేలు :

ప్రొటీన్స్, ఫైబర్, హెల్దీ ఫ్యాట్స్ ఉండే సమతులాహారాన్ని తీసుకోవాలి. సాధ్యమైనంత వరకూ జంక్?ఫుడ్?కు, ప్రాసెస్డ్ ఫుడ్?కు దూరంగా ఉండాలి. రోజూ క్రమం తప్పకుండా కనీసం 40 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి నిద్ర, మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. ఇలా చేస్తే 3-6 నెలల్లో ఆరోగ్యకరంగా బరువు తగ్గవచ్చు? ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు

# ఆటుపోట్లను దాటుకుంటూ... లక్ష్యం ఒలింపిక్ స్వర్ణం




గ్రేటర్ నోయిడా: జాతీయ సీనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో సత్తా చాటుతున్న తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ (51 కేజీలు) 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో చాంపియన్‌గా నిలవడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారీ అంచనాల మధ్య బరిలోకి దిగి నిరాశ పరిచిన నిఖత్... ఈసారి ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా పకడ్బందీగా సిద్ధమవుతోంది. దపారిస్ ఒలింపిక్స్ తర్వాత కాస్త విరామం తీసుకున్న ఈ బాక్సర్... గాయం నుంచి కోలుకొని రింగ్‌లో మళ్లీ మెరిపిస్తోంది. తాజాగా జరుగుతున్న జాతీయ చాంపియన్‌షిప్‌లో నిఖత్ తన పంచ్ పవర్‌తో ఫైనల్‌కు చేరింది. ఈ ఏడాదిని టైటిల్‌తో ప్రారంభించేందుకు సిద్ధమైన ఈ నిజామాబాద్ జిల్లా బాక్సర్... సీజన్ మొత్తం ఇదే జోరు కొనసాగించాలని కృతనిశ్చయంతో ఉంది.

## అడ్డంకులు ఎదురైనా..

'క్రీడల్లో ఎత్తుపల్లాలు సహజం. ఒక అథ్లెట్ అన్నివేళలా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చలేకపోవచ్చు. కానీ నమ్మకాన్ని మాత్రం కోల్పోకూడదు. కొన్నికొన్ని సార్లు అడ్డంకులు ఎదురవుతాయి. మరిన్ని కనుగొనండి జగతి పబ్లికేషన్స్ లిమిటెడ్ అప్పుడే మనం ఏం తప్పు చేస్తున్నాం అనేది తెలుసుకునేందుకు అవకాశం చిక్కుతుంది. దాన్ని గుర్తించి అధిగమించగలిగితే ఎదురుండదు. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ప్రయత్నించడం ముఖ్యం' అని నిఖత్ వెల్లడించింది.

## ఆటుపోట్లను దాటుకుంటూ...

2024 పారిస్ ఒలింపిక్స్‌కు ముందు రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలవడంతో పాటు కామన్వెల్త్ గేమ్స్, ఆసియా క్రీడల్లో పతకాలతో నిఖత్ దుమ్మురేపింది. దీంతో విశ్వక్రీడల్లో ఆమెపై భారీ అంచనాలు ఏర్పడగా... పారిస్ ఒలింపిక్స్ ప్రిక్వార్టర్స్‌లో ఓడి రిక్తహస్తాలతో స్వదేశానికి చేరింది.

## నిరాశ చెందాను

ఆ తర్వాత నిఖత్‌కు మోకాలి గాయం అయింది. దాని నుంచి పూర్తిగా కోలుకున్న ఆమె గతేడాది జూలైలో ప్రపంచ చాంపియన్‌షిప్‌లో బరిలోకి దిగి ఒలింపిక్ పతక విజేత చేతిలో ఓడింది. 'ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన బాక్సర్ చేతిలో ఓడాను. కాబట్టి చింతించాల్సిన అవసరం లేదు. కాకపోతే ఉత్తచేతులతో వచ్చినందుకు నిరాశ చెందాను' అని ఆమె వెల్లడించింది. తనకు ఎదురుదెబ్బలు సహజమే అని... జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొనే ఈ స్థాయికి చేరినట్లు 29 ఏళ్ల నిఖత్ చెప్పింది. బాక్సింగ్ దిగ్గజం మేరీకోమ్ అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్న సమయంలో ఇదే బరువు కేటగిరీలో ఉన్న నిఖత్... ఎన్నో ఏళ్ల పాటు ఓపికగా ఎదురుచూసింది. ఆ తర్వాత నిలకడైన ప్రదర్శనతో అంతర్జాతీయ స్థాయికి చేరింది.

## ఒలింపిక్ చాంపియన్ కావాలని

'నా జీవితం అంత సులువైందేమీ కాదు. చిన్నప్పటి నుంచి ఎన్నో ప్రతికూల పరిస్థితులకు ఎదురొడ్డాను. అన్నీ సజావుగా సాగితే అది జీవితం ఎలా అవుతుంది. ప్రపంచ చాంపియన్ కావాలని చిన్నప్పటి నుంచి కలలు కన్నాను. దాని కోసం నా యావత్ శక్తిని ధారపోశాను.

మరిన్ని కనుగొనండి

## జగతి పబ్లికేషన్స్ లిమిటెడ్

దాని వల్లే వరల్డ్ చాంపియన్‌గా ఎదగగలిగాను. ఇప్పుడు ఒలింపిక్ చాంపియన్ కావాలని అంతే తపనతో కోరుకుంటున్నా. ముందు మనపై మనకు నమ్మకం లేకుంటే... అది వాస్తవ రూపం దాల్చదు. దాని కోసం కోచ్ సన్నీ గెహ్లావత్‌తో కలిసి తీవ్రంగా శ్రమిస్తున్నా' అని నిఖత్ వివరించింది.

## తప్పులను సరిదిద్దుకుంటూ...

లాస్ ఏంజెలిస్ క్రీడల్లో నిఖత్‌ను చాంపియన్‌గా నిలబెట్టేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నిస్తున్నామని సన్నీ పేర్కొన్నాడు. 'ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నాం. చిన్న చిన్న తప్పులను గుర్తించి వాటిని అధిగమించేందకు ప్రయత్నిస్తున్నాం. కౌంటర్ అటాక్ విషయంలో మరింత మెరుగయ్యే ప్రయత్నాలు సాగుతున్నాయి. రింగ్‌లో నిఖత్ ఎక్కువగా బ్యాక్‌ఫుట్‌ను వినియోగిస్తుంది. దాంట్లో కొన్ని మెళకువలు నేర్చుకుంటోంది. టెక్నిక్‌తో పాటు వ్యూహాలపై దృష్టి పెట్టాం' అని సన్నీ గెహ్లావత్ చెప్పాడు. 2028 ఒలింపిక్స్ సమయానికి నిఖత్ వయసు 32 ఉండనుంది కాబట్టి అందకు తగ్గట్లు శిక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపాడు.

2026 తనకెంతో ముఖ్యమని... ఆరంభంలోనే జాతీయ చాంపియన్‌గా నిలిస్తే... ఏడాదంతా అదే జోరు కొనసాగించవచ్చని నిఖత్ వెల్లడించింది. అదంత సులువు కాకపోయినా... దేశానికి పతకాలు సాధించి పెట్టాలనే తపనే తనను ముందుకు తీసుకెళ్తుందని తెలంగాణ బాక్సర్ పేర్కొంది.



# నన్ను ఇలా చేసినవాడి నాశనం చూశాకే చస్తా.. చలాకి చంటి ఎమోషనల్ కామెంట్స్..



బుల్లితెరపై జబర్దస్త్ కామెడీ షోకు ఉండే ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. ఇప్పటివరకు ఎంతోమంది హాస్యనటులకు జీవితాన్నిఇచ్చింది. ఈ షో ద్వారా కమెడియన్లుగా సినీరంగంలోకి అడుగుపెట్టి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ ఇప్పుడు సినిమాలకు, టీవీ షోలకు దూరంగా ఉంటున్నారు. జబర్దస్త్ కామెడీ షో ద్వారా గుర్తింపు పొందిన హాస్యనటులు చాలా మంది ఉన్నారు. అందులో కమెడియన్ చలాకీ చంటి ఒకరు. తన చలాకీతనం.. కామెడీ టైమింగ్ తో.. తన స్టైల్లో పంచులు వేస్తూ ప్రేక్షకులను నవ్వించారు. ఈ షో ద్వారా చాలా పాపులర్ అయ్యాడు. అలాగే సినిమాల్లో హాస్యనటుడిగా అలరించాడు. ఎప్పుడూ తన కామెడీ స్క్రిప్టులతో ప్రేక్షకులను మెప్పించిన చలాకీ చంటి.. ఆకస్మాత్తుగాసినిమాకు దూరమయ్యాడు. అదే సమయంలో గుండెకు సంబంధిత అనారోగ్యంతో చంటి ఆసుపత్రి పాలయ్యారు. ఆ తర్వాత కోలుకుని తిరిగి వచ్చాడు. కానీ సినిమాలకు , బుల్లితెరకు దూరంగా ఉంటున్నాడు. ఇదెలా ఉంటే.. చలాకీ చంటి గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరలవుతున్నాయి. సినీరంగంలో తనకు చాలా మందితో పరిచయం ఉందని.. కానీ తాను కష్టాల్లో ఉన్నప్పుడు ఏ ఒక్కరు పలకరించలేదని అన్నారు. డబ్బు ఉంటేనే ఈలోకం పలకరిస్తుందని..చివరకు మనం పెంచుకున్న కుక్క అయినా సరే దానికి రోజూ చికెన్, మటన్ తినిపిస్తేనే వచ్చి తోక ఊపుతుందని చెప్పుకొచ్చాడు. తాను జబర్దస్త్ లో ఉండి.. అటు సినిమాల్లోనూ ఈవెంట్లు స్కిట్లలో బాగా డబ్బు సంపాదిస్తున్నప్పుడు అందరూ తన చుట్టూ ఉండేవారిని.. కష్టాల్లో ఉన్నప్పుడు ఒకడు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత కష్టమైనా, నష్టమైనా డబ్బు సంపాదిస్తున్నట్లు కనిపించాలని.. లేకపోతే ఎవరూ పట్టించుకోరని.. దేనికి పిలవరని అన్నారు. ఇది కలియుగమని.. ఇక్కడ ఎవరిని నమ్మడానికి వీలు లేదని అన్నారు. తనకు ఈగో ఎక్కువ అని షూటింగ్ కు వస్తే చాలా డబ్బు తీసుకుంటానని కొంతమంది తన గురించి నెగిటివ్ గా ప్రచారం చేశారని.. తనకు సంబంధం లేని గొడవల్లో తన పేరు ఇరికించి అవకాశాలు రాకుండా చేశారని .. తన గురించి అలా ప్రచారం చేసినవారు సర్వనాశనమవుతారని.. వారి నాశనం చూశాకే చస్తానని ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం చలాకీ చంటి చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి.

# ఆర్తి అగర్వాల్ చెల్లెలు గుర్తుందా అప్పట్లో క్రేజీ హీరోయిన్ ఇప్పుడేం చేస్తుందంటే



హీరోయిన్ ఆర్తి అగర్వాల్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 16 ఏళ్ల వయసులోనే కథానాయికగా తెరంగేట్రం చేసింది. తొలి చిత్రంతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత వరుస సినిమాలతో తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. అంతలోనే ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయింది. సినీరంగుల ప్రపంచంలో హీరోయిన్లుగా ఓ వెలుగు వెలిగిన తారలు... అంతలోనే ఈ లోకాన్ని విడిచివెళ్లిపోయారు. దివ్య భారతి, సౌందర్య, సిల్క్ స్మిత వంటి తారలు సినీరంగంలో చక్రం తిప్పారు. చిన్న వయసులోనే కన్నుమూశారు. అలాగే హీరోయిన్ ఆర్తి అగర్వాల్ సైతం చిన్న వయసులోనే మరణించారు. నువ్వు నాకు నచ్చావ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఆర్తి అగర్వాల్.. ఆ తర్వాత అగ్ర హీరోలతో సరసన నటించి మెప్పించింది. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకున్న ఆమె.. బరువు తగ్గడానికి సర్జరీ చేయించుకుంది. ఆ సర్జరీ వికటించడంతో ప్రాణాలు కోల్పోయింది. ఇప్పటికీ ఆర్తి అగర్వాల్ మరణం సినీరంగానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కానీ మీకు తెలుసా.. ? ఆర్తి అగర్వాల్ చెల్లెలు సైతం ఇండస్ట్రీలో తోపు హీరోయిన్. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆర్తి అగర్వాల్ చెల్లెలు క్రేజీ హీరోయిన్. అక్క బాటలోనే నటిగా తెరంగేట్రం చేసిన ఆమె.. స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. ఆర్తి అగర్వాల్ మరణం తర్వాత ఆమె చెల్లెలు సైతం సినిమాలకు దూరమైంది. ఆమె పేరు అదితి అగర్వాల్. సరిగ్గా 23 ఏళ్ల కిందట కే. రాఘవేంద్రరావు దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా నటించిన గంగోత్రి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా హిట్టు అందుకున్న ఆమె.. ఆ తర్వాత ఆ స్థాయిలో హిట్టు అందుకోలేకపోయింది. ఆమెకు తన అక్క స్థాయిలో క్రేజ్ తెచ్చిపెట్టలేకపోయింది. చివరగా కొడుకు సినిమాలో నటించింది. ఆ తర్వాత ఆమెకు మరో అవకాశం రాలేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ న్యూజెర్సీలో సెటిల్ అయిపోయింది. ఇప్పటికీ పెళ్లి చేసుకోకుండా సింగిల్ గానే ఉందట. సినిమాలకు దూరమైనప్పటికీ అప్పుడప్పుడు సోషల్ మీడియాలో కనిపిస్తుంది. కొన్ని రోజుల క్రితం బన్నీతో కలిసి దిగిన ఫోటో నెట్టింట వైరల్ అయ్యింది.

# ‘ఎన్టీఆర్ కి ఉన్న సత్తా మరెవ్వరికీ ఉండదు.. ఎవ్వరూ కూడా పోటీ కాదు’



ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఎన్టీఆర్?పై ప్రశంసల వర్షం కురిపించారు. జూనియర్ ఎన్టీఆర్?కు ఉన్నంత అపారమైన సత్తా మరే ఇతర నటుడికీ లేదని కోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. నటుడు కోట శ్రీనివాసరావు జూనియర్ ఎన్టీఆర్ నటనపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్?కు అపారమైన సత్తా ఉందని, మాటలు, నృత్యాలు, జ్ఞాపకశక్తిలో అగ్రస్థానంలో నిలుస్తాడని కొనియాడారు. సీనియర్ ఎన్టీఆర్ వారసత్వాన్ని విజయవంతంగా నిలబెట్టగల ఏకైక నటుడిగా ఆయన జూనియర్ ఎన్టీఆర్?ను ప్రశంసించారు. ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఎన్టీఆర్?పై ప్రశంసల వర్షం కురిపించారు. జూనియర్ ఎన్టీఆర్?కు ఉన్నంత అపారమైన సత్తా మరే ఇతర నటుడికీ లేదని కోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. మహేష్ బాబు, అల్లు అర్జున్ లాంటి మంచి నటులు ఉన్నప్పటికీ, జూనియర్ ఎన్టీఆర్?లోని ప్రత్యేక సామర్థ్యం వేరని ఆయన అభిప్రాయపడ్డారు. జూనియర్ ఎన్టీఆర్ తన తాత, దివంగత నటుడు సీనియర్ ఎన్టీఆర్ వారసత్వాన్ని విజయవంతంగా నిలబెట్టగలడని, ఇప్పటికే ఆ పని చేశాడని కోట శ్రీనివాసరావు ప్రశంసించారు. జూనియర్ ఎన్టీఆర్ “వాక్ శుద్ధి”, అద్భుతమైన మాట పఠనం, మంచి జ్ఞాపకశక్తి, చక్కని డ్యాన్స్ లాంటి అనేక ప్రతిభలను కలిగి ఉన్నాడని ఆయన వివరించారు. చంద్రమోహన్ లాగే, జూనియర్ ఎన్టీఆర్ పొట్టిగా ఉన్నప్పటికీ, అది అతని ప్రత్యేకతకు తోడ్పడుతుందని, అది అతనికి అడ్డంకి కాదని ఆయన పేర్కొన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఎవరికీ పోటీ కాదని, అతనికి ఎవరూ పోటీ కారని కోట శ్రీనివాసరావు అన్నారు. “బృందావనం” షూటింగ్ సమయంలో జూనియర్ ఎన్టీఆర్ తనను “బాబాయ్” అని పిలిచేవాడని ఆయన గుర్తుచేసుకున్నారు.

# పవన్ కళ్యాణ్ కోసం లారీలో జనాలు వచ్చేవారు.. ఆమె వల్లే ఆ సినిమాలో ఛాన్స్ వచ్చిందని రాశి



సీనియర్ హీరోయిన్ రాశి ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే.. బాలనటిగా తెరంగేట్రం చేసి ఆ తర్వాత కథానాయికగా ఎన్నో హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. పవన్ కళ్యాణ్ సరసన గోకులంలో సీత, జగపతి బాబు జోడిగా శుభాకాంక్షలు, పెళ్లి పందిరి, స్నేహితులు, ప్రేయసి రావే వంటి హిట్ చిత్రాలతో తనదైన ముద్ర వేసింది. ఒకప్పుడు తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న హీరోయిన్స్ లో రాశి ఒకరు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు రాశి.. అప్పట్లో ఆమె అందానికి, నటనకు కుర్రకారు ఫిదా అయ్యారు. చైల్డ్ ఆర్టిస్టుగా ఎంట్రీ ఇచ్చిన ఆమె.. ఎన్నో హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. అప్పట్లో టాప్ హీరోయిన్ గా దూసుకుపోయిన ఆమె.. పెళ్లి తర్వాత చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్నారు. ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇచ్చిన ఆమె.. సీరియల్స్, సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం రాశి వయసు 45 సంవత్సరాలు. ప్రస్తుతం సీరియల్స్ తో పాటు సినిమాల్లోనూ బిజీగా ఉన్న రాశి ఇటీవల పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రాశి మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. రాశి మాట్లాడుతూ.., పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో తన మొదటి సినిమా గోకులంలో సీత అనుభవాలుపంచుకున్నారు. గోకులంలో సీత సినిమాలో ఛాన్స్ రావడానికి కారణం చిరంజీవి సతీమణి సురేఖ అని తెలిపారు రాశి. శుభాకాంక్షలు సినిమాలో రాశి నటన చూసి సురేఖ గారు ఆమెను ఇంటికి పిలిపించారని తెలిపారు రాశి. దాంతో నేను చిరంజీవి గారి కోసం అనుకుని, తన ఆల్బమ్ తో వెళ్లానని, అక్కడ చిరంజీవి గారు తన ఆల్బమ్ చూసి ఒక ఫోటోషూట్ చేయిస్తానని చెప్పారని రాశి తెలిపారు. ఆతర్వాత సురేఖ గారు పవన్ కళ్యాణ్ రెండో చిత్రం గోకులంలో సీత కోసం ఒక మంచి నటి కావాలని రాశిని ఎంపిక చేశారని తెలిపారు రాశిశుభాకాంక్షలులోని ఆనందమానందమాయే, గుండె నిండా గుడి గంటలు పాటల్లో తన నటన సురేఖ గారికి ఎంతగానో నచ్చిందని తెలిపారు రాశీ. పవన్ కళ్యాణ్ కు అప్పటికే అద్భుతమైన క్రేజ్ ఉండేదని, సినిమా ప్రారంభోత్సవాలకు ప్రజలు లారీల మీద వచ్చేవారని రాశి గుర్తుచేసుకున్నారు. అయితే, గోకులంలో సీత షూటింగ్ చాలా సైలెంట్ గా , తక్కువ మంది యూనిట్ సభ్యులతో జరిగిందని, బోయపాటి శ్రీను వంటి వారు అప్పుడు అసోసియేట్స్ గా పని చేశారని అన్నారు రాశి గుర్తు చేసుకున్నారు. ఇక పవన్ కళ్యాణ్ షూటింగ్ సమయంలో చాలా రిజర్వ్ డ్ గా, కేవలం గుడ్ మార్నింగ్, బాయ్ అని మాత్రమే పలకరించేవారని తెలిపారు. చాలా సంవత్సరాల తరువాత, రాశి తన కుమార్తె మొదటి పుట్టినరోజుకు ఆహ్వానించడానికి పవన్ ను కలిశానని.. దాదాపు 15-20 నిమిషాల పాటు గోకులంలో సీత, పాటలు, తన నాట్యం, తన కుటుంబం గురించి పవన్ కళ్యాణ్ తో మాట్లాడారని, మాట్లాడిన తర్వాత పవన్ కళ్యాణ్ స్వయంగా వచ్చి తనను కారు వరకు పంపించారని రాశి గుర్తుచేసుకున్నారు రాశి.

# ఇదేం ట్విస్ట్.. అప్పుడే ఓటీటీలో కార్తీ కొత్త సినిమా.. తెలుగులోనూ స్ట్రీమింగ్.. అధికారిక ప్రకటన




కోలీవుడ్ స్టార్ కార్తీ హీరోగా నటించిన తాజా చిత్రం ‘వా వాత్తియార్?’. సంక్రాంతికి విడుదలైన ఈ మూవీ ఓ మోస్తరుగా ఆడింది. అయితే ఈ సినిమాను ‘అన్నగారు వస్తారు’ పేరుతో తెలుగులోకి రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ థియేటర్స్? దొరకకపోవడంతో టాలీవుడ్?లో విడుదల కాలేదు. తమిళ స్టార్ కార్తీ హీరోగా వచ్చిన లేటెస్ట్ సినిమా ‘వా.. వాతియార్’. దర్శకుడు నలన్? కుమారస్వామి తెరకెక్కించిన ఈ సినిమాలో ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్ గా నటించింది. పలు సార్లు వాయిదా పడిన ఈ సినిమా ఎట్టకేలకు సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీజర్, ట్రైలర్ లు ఆసక్తికరంగా ఉండడంతో ఈ సినిమాపై అంచనాలు మంచిగానే ఉన్నాయి. అయితే విడుదల తరువాత మాత్రం అంతగా రెస్పాన్స్ రాలేదు. స్టోరీ, స్క్రీన్ ప్లే చాలా నీరసంగా ఉన్నాయని విమర్శలు వచ్చాయి. ఇదిలా ఉంటే ఇదే సినిమాను ‘అన్నగారు వస్తారు’ అనే టైటిల్ తో తెలుగులో కూడా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ సంక్రాంతి సమయంలో థియేటర్స్ దొరక్క పోవడంతో తెలుగు డబ్బింగ్ వెర్షన్ విడుదల కాలేదు. అయితే ఇప్పుడు ఈ సినిమాను డైరెక్టుగా ఓటీటీలోకి తీసుకొస్తున్నారు. ఒరిజినల్ వెర్షన్ తో పాటు తెలుగు, కన్నడం, హిందీ, మలయాళం భాషల్లో కార్తీ సినిమాను స్ట్రీమింగ్ కు రానుంది. ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ‘అన్నగారు వస్తారు’ ఓటీటీ హక్కులను ప్రముఖ సంస్థ అమెజాన్ ప్రైమ్ దక్కించుకుంది. ఈ మేరకు జనవరి 28 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయనున్నట్లు ఓటీటీ సంస్థ అధికారికంగా ప్రకటించింది. స్టూడియో గ్రీన్? బ్యానర్?పై కేఈ జ్ఞానవేల్? రాజా నిర్మించిన ఈ సినిమాలో సత్యరాజ్, రాజ్?కిరణ్, నిళల్?గళ్ రవి, ఆనందరాజ్, శిల్పా మంజునాథ్, కరుణాకరన్, జి.ఎం. సుందర్, మధుర్ మిట్టల్ వడివుక్కరసి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. మరి థియేటర్స్ లో నెగెటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమాకు ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి.




# అందాలతో కవ్విస్తున్న అవికా గోర్.. ఫోటోలకు ఫిదా అవ్వాల్సిందే





చిన్నారి పెళ్లికూతురు అనగానే అవికా గోర్ గుర్తుకోచేస్తుంది. అంతలా ఆ సీరియల్ ద్వారా పాపులర్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. సీరియల్ లో చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న అవికా ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. చిన్నారి పెళ్లికూతురు అనగానే అవికా గోర్ గుర్తుకోచేస్తుంది. అంతలా ఆ సీరియల్ ద్వారా పాపులర్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. సీరియల్ లో చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న అవికా ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. తెలుగులో రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో ప్రేక్షకులను హీరోయిన్ గా పలకరించింది. ఈ ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తొలి సినిమాతోనే హీరోయిన్ గా మంచి విజయాలను అందుకుంది. తెలుగులో రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో ప్రేక్షకులను హీరోయిన్ గా పలకరించింది. ఈ ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తొలి సినిమాతోనే హీరోయిన్ గా మంచి విజయాలను అందుకుంది. ఆతర్వాత తెలుగులో వరుసగా అవకాశాలు అందుకుంది. రాజ్ తరుణ్ తో సినిమా చూపిస్తా మామ అనే సినిమాతో మరో హిట్ అందుకుంది. ఆతర్వాత రాజుగారి గది 3, ఎక్కడికి పోతావు చిన్నవాడా లాంటి సినిమాలతో మంచి విజయాలను అందుకుంది. ఆతర్వాత తెలుగులో వరుసగా అవకాశాలు అందుకుంది. రాజ్ తరుణ్ తో సినిమా చూపిస్తా మామ అనే సినిమాతో మరో హిట్ అందుకుంది. ఆతర్వాత రాజుగారి గది 3, ఎక్కడికి పోతావు చిన్నవాడా లాంటి సినిమాలతో మంచి విజయాలను అందుకుంది. కానీ ఈ చిన్నది హీరోయిన్ గా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. దాంతో బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ కూడా పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత ఈ చిన్నదని మెల్లగా అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. ఈ క్రమంలోనే పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని మొదలుపెట్టింది. కానీ ఈ చిన్నది హీరోయిన్ గా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. దాంతో బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ కూడా పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత ఈ చిన్నదని మెల్లగా అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. ఈ క్రమంలోనే పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని మొదలుపెట్టింది. ఇక ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ క్రేజీ ఫోటోలను షేర్ చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలకు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ క్రేజీ ఫోటోలను షేర్ చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలకు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710